బాలరంజని
పిల్లల సచిత్ర మాస పత్రిక
వినోదానికి కథలు, సీరియల్లు విజ్ఞానానికి వివిధ శీర్షికలు, ప్రతి పేజీలో రంగుల బొమ్మలు పిల్లలను, పెద్దలనురంజింప జేసే బాలరంజని తప్పక చదవండి.

ఆంధ్ర పత్రిక

వ్యవస్థాపకులు : దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

ANDHRA PATRIKA | Simultaneously Published From HYDERABAD & VIJAYAWADA | Regd. H/HD 231

సంపుటం: 77 సంచిక: 192 | ఉదయం * | హైదరాబాదు శనివారం 13-10-90 | పుటలు: 8 వెల: 1-30 పైసలు (విమానంద్వారా హైదరాబాదు నగరానికి పది పైసలు అదనం)

రుచిలో నెం.1
క్రౌన్
వక్కపొడి
దక్షిణ భారతదేశపు నెం.1 వక్కపొడి

కట్టడాల రక్షణకు కట్టుబడి వుంటాం!

న్యూఢిల్లీ, అక్టోబర్ 12: అలహాబాద్ హైకోర్టు తాత్కాలిక ఉత్తర్వుల మేరకు అయోధ్య వివాదాస్పద స్థలిలో కట్టడాల పరిరక్షణకు కట్టుబడి ఉండాలన్న ప్రభుత్వ నిర్ణయానికి నేషనల్ ఫ్రంట్ ప్రిసీడియం మద్దతు తెలిపింది. శుక్రవారం నాటి నేషనల్ ఫ్రంట్ ప్రిసీడియం సమావేశానికి అస్వస్థులుగా ఉన్నప్పటికీ వైర్మన్ శ్రీ ఎన్.టి.రామారావుకూడా హాజరయ్యారు.

ఈ సమస్యకు పరిష్కారం కనుగొనేటప్పుడు అయోధ్య ప్రజల నమ్మకాలకు, అభిప్రాయాలకుకూడా విలువనివ్వాలని సమావేశం అభిప్రాయపడింది. రామజన్మభూమి విషయంలో తిరిగి తలెత్తిన వివాదం కారణంగా నెలకొన్న మతపరమైన ఉద్రిక్తతలవల్ల సమావేశం ఆందోళన వ్యక్తం చేసింది.

ఇరువర్గాలకు చెందిన నాయకులకు ప్రజలపై ప్రభావం చూపించవలదని సమావేశం విజ్ఞప్తి చేసింది. దాని వల్ల పరిస్థితి మరింత ఉద్రిక్తంకాకుండా ఉంటుందని పేర్కొంది. ఈ అంశంపై ఇటీవల జాతీయ సమగ్రతామండలి అనుసరించిన వైఖరిని సమావేశం ప్రశంసించింది. ఈ సమస్యకు అందరికీ ఆమోదయోగ్యమైన పరిష్కారం కనుగొనడానికి అన్నివిధాలైన కృషి జరపాలని సమావేశం పేర్కొంది.

ఈ సమావేశానికి ప్రధాని శ్రీ వి.పి. సింగ్, ముఖ్యమంత్రులు బిజూపట్నాయక్, హుకుంసింగ్, కరుణానిధి, పి.కె. మహంతా, చిమన్‌భాయ్‌పటేల్, డాక్టర్ బర్పోస్తా, డి. రామచంద్రన్, ఆర్.కె.రణ్‌బీర్‌సింగ్ హాజరయ్యారు. 100 నిముషాలకుపైగా జరిగిన ఈ సమావేశానికి హోంశాఖ సహాయమంత్రి శ్రీ సుబోధ్ కాంత్‌సహాయ్ ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరయ్యారు.

ఫ్రంట్ తీర్మానం

ఇమామ్‌తో ప్రధాని చర్చలు

అయోధ్యలో రామాలయనిర్మాణ ప్రారంభ తన రథయాత్రలో రాజస్థాన్‌లో ఉన్నప్పుడు ఆయనతో టెలిఫోన్‌లో సంభాషించారు. అయితే ఆ సంభాషణల వివరాలు తెలియరాలేదు. బాబరీ మసీదు రక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని ప్రధాని హామీ ఇచ్చినట్లు పీపుల్ యు.ఎన్.ఐ.కి చెప్పారు. జాతీయ సమగ్రతామండలి నిర్ణయాలను ప్రభుత్వం గౌరవిస్తుందని ఆయన అన్నారు. శాంతిభద్రతలు కాపాడడానికీ, వివాదాస్పదస్థలిని రక్షించడానికి ఉత్తరప్రదేశ్ ప్రభుత్వానికి అవసరమైన సహాయం అందిస్తామని కూడా ప్రధాని హామీ ఇచ్చినట్లు ఆయన వివరించారు.

భవిష్యత్ కార్యక్రమాన్ని చర్చించడానికి వివిధ వర్గాల ముస్లింనాయకులు అక్టోబర్ 14న సమావేశమవుతారని పీటీఐ వివరించారు. ఈ వివాదాన్ని ప్రజాప్రతినిధులతో కూడిన సంఘానికి నివేదించాలన్న ప్రతిపాదనను కూడా ఈ సమావేశం చర్చిస్తుంది. ఈ వివాదాన్ని వారంలోగా పరిష్కరించనున్నట్లు పీటీఐ చెప్పారు. ఈ సమావేశానికి 100 మందికిపైగా ప్రతినిధులను ఆహ్వానించారు. ఇక్కడ తీసుకొనే నిర్ణయమే తుది నిర్ణయమవుతుందనీ, అది షియా కమ్యూనిటీకి, ముస్లిం పర్సనల్ లా బోర్డుకు, మజ్లిస్‌ముషారత్‌కు ఆమోదయోగ్యమైనదేనని ఆయన చెప్పారు.



పాతనగరంలో గత రెండు రోజులుగా నెలకొన్న ఉద్రిక్తవాతావరణం దృష్ట్యా చార్మినార్ వద్ద ఏర్పాటుచేసిన పోలీస్ బందోబస్తు.

అన్నిస్థాయిల్లో 15 శాతం పెట్రోలు కోత

న్యూఢిల్లీ, అక్టోబర్ 20: కిరోసిన్ తప్ప అన్ని పెట్రోలియం ఉత్పత్తుల సరఫరాపై కేంద్రం శుక్రవారం అన్నిరంగాలలో 15 శాతం కోత విధించింది. గల్ఫ్ సంక్షోభం కారణంగా విదేశీనిల్వల పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఈ చర్య తీసుకొంది.

అదేవిధంగా బంగారం దిగుమతిని ఆపివేసి బంగారు ఆభరణాల ఎగుమతిదారులకు స్మగ్లర్లనుండి స్వాధీనం చేసుకొన్న బంగారం అమ్మాలని నిర్ణయించింది. ఆర్థిక మంత్రి శ్రీ మధు దండావతే కేంద్రం తీసుకున్న చర్యలను ప్రకటించారు. ఈ చర్యలలో డీజిల్‌కు కూడా వర్తిస్తాయని, అయితే రక్షణ రంగాన్ని దీన్నుండి మినహాయించినట్లు పత్రికా ప్రతినిధుల సమావేశంలో ఆయన వివరించారు.

దీనికి సంబంధించి స్పష్టమైన వివరాలు, ఆదేశాలు త్వరలో జారీ అవుతాయని ఆయన చెప్పారు.

ఎన్టీఆర్‌కు అస్వస్థత

న్యూఢిల్లీ, అక్టోబర్ 12: నేషనల్ ఫ్రంట్ వైర్మన్, ఆంధ్రప్రదేశ్ మాజీముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు అస్వస్థులయ్యారు. ఆయనను శుక్రవారం రామ్‌మనోహర్‌లోహియా ఆస్పత్రిలో చేర్చారు. ఆయనకు తీవ్రంగా జ్వరం వచ్చినట్లు తెలుస్తోంది. గత 5 రోజులుగా ఆయన జ్వరంతో బాధపడుతున్నట్లు ఎన్టీఆర్ సన్నిహితవర్గాలు చెప్పాయి. అయినప్పటికీ నేషనల్ ఫ్రంట్ ప్రిసీడియం సమావేశంలో పాల్గొనడానికి శ్రీ రామారావు గురువారం రాత్రి హైదరాబాద్‌నుండి ఇక్కడకు వచ్చారు. రాజధానికి వచ్చి శ్రమ తీసుకోవద్దని శ్రీ ఉపేంద్ర సలహా ఇచ్చినప్పటికీ చర్చల సమయంలో అందుబాటులో ఉండడానికి ఆయన ఇక్కడకు వచ్చారు.

గురువారం రాత్రి అనేకసార్లు ఆయన వాంతులు చేసుకొన్నారని, జ్వరతీవ్రత పెచ్చిందని వారు వివరించారు.

ఘర్షణల్లో ఇద్దరిమృతి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 12: పాతనగరంలోని వివిధ ప్రాంతాల్లో ఇరువర్గాల మధ్య శుక్రవారం జరిగిన ఘర్షణల్లో ఇద్దరు వ్యక్తులు చనిపోగా పదకొండు మంది కత్తిపోట్లకు గురైనట్టు పోలీసులు తెలిపారు. ఆందోళనకారులు రాళ్లు రువ్వడంతో పోలీసులు గాలిలో కాల్పులు జరిపారు. ఈ సంఘటనలో పోలీసు సబ్-ఇన్‌స్పెక్టర్‌కు తీవ్ర గాయం తగిలింది. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు పోలీసు ఉన్నతాధికారులు కృషి చేస్తున్నారు.

చంద్రానగర్, రైన్‌బజార్, యాకుత్‌పురా, బడాబజార్ తదితర ప్రాంతాల్లో జరిగిన ఘర్షణల్లో 11 మంది కత్తిపోట్లకు గురైనట్టు పోలీసులు తెలిపారు. ఆందోళనకారులను చెల్లగొట్టేందుకు కాల్పులు జరపాల్సి వచ్చిందని పోలీసులు తెలిపారు.

అల్లరిమూకలను చెదరగొట్టేందుకు పోలీసులు కాల్పులు జరిపారు. పరిస్థితి ఉద్రిక్తంగా వుంది. శుక్రవారం ఉదయం నుంచే ఒక వర్గానికి చెందిన వ్యక్తులు మరో వర్గానికి చెందిన దుకాణాలపై, ఇళ్లపై దాడిచేసి రాళ్లు రువ్వారని దాంతో ఘర్షణ మొదలైనట్టు పోలీసులు తెలిపారు.

తీవ్రంగా గాయపడిన వ్యక్తులను చికిత్సకోసం పోలీసులు ఆసుపత్రికి తరలించారు. అల్లరి మూకలు విశృంఖలంగా దాడులకు పాల్పడగా పోలీసులు కాల్పులు జరిపినట్టు తెలిసింది. సమాచారం అందిన వెంటనే నగర పోలీసు కమీషనర్‌తోసహా ఇతర ఉన్నత అధికారులు సంఘటనస్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు.

పేరుమోసిన ఘరానా రౌడీ సర్దార్‌ను పోలీసులు కాల్చి చంపడంతో సర్దార్ అనుచరులు మొదట బోయినపల్లి ప్రాంతంలో దాడులు చేశారు.

లారీబోల్తా: 8మంది మృతి

సంగారెడ్డి, అక్టోబర్ 12(నవవార్త): మెదక్ జిల్లా సదాశివపేట వద్ద శుక్రవారం సంభవించిన లారీప్రమాదంలో 8 మంది మరణించారు. 21 మంది గాయపడ్డారు. సదాశివపేటకు రెండు కిలోమీటర్ల దూరంలో ఈ దుర్ఘటన జరిగింది. మోమిలిపేట నుండి వస్తున్న ఇసుక లారి బోల్తాపడి దానిమీద ప్రయాణిస్తున్న వారు ప్రమాదానికి గురయ్యారు. గాయపడినవారిలో 19 మందిని సదాశివపేట ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్చారు. ఇద్దరిని హైదరాబాద్‌లోని గాంధీ ఆసుపత్రికి తరలించారు.

సి.ఎల్.పి.నుంచి పాటిల్ గెంటివేత

బెంగుళూరు, అక్టోబర్ 12: కర్నాటక మాజీముఖ్యమంత్రి శ్రీ వీరేంద్రపాటిల్‌ను కర్నాటక కాంగ్రెస్ లెజిస్లేచర్‌పార్టీ నాయకత్వం నుండి తొలగించారు.

బెంగుళూరు పాలెస్‌లో శుక్రవారం నాడు జరిగిన సి.ఎల్.పి. సమావేశంలో ఈ మేరకు ఒక తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు.

భోజనాత్పూర్వం జరిగిన సమావేశంలో ప్రసంగించిన పలువురు శాసనసభ్యులు పార్టీ నాయకుని ఎంపిక విషయం శ్రీ రాజీవ్ నిర్ణయానికి వదలివేయాలని అభిప్రాయపడ్డారు. అయితే నాయకుని ఎంపిక విషయంలో అధిష్ఠానవర్గం ప్రమేయం వుండబోదని, శాసనసభా పక్షమే నిర్ణయం తీసుకోవాలని సమావేశంలో పాల్గొన్న పార్టీ పరిశీలకులు స్పష్టం చేశారు. అయినప్పటికీ నిర్ణయాన్ని శ్రీ రాజీవ్‌కే వదలివేయాలని పలువురు ఎమ్మెల్యేలు పట్టుబట్టడంతో ఈ విషయమై అధిష్ఠానవర్గాన్ని సంప్రదించగలమని పరిశీలకులు హామీ ఇచ్చారు.

మాజీముఖ్యమంత్రి శ్రీ గుండూరావ్ తోసహా పలువురు పార్లమెంట్ సభ్యులు తుది నిర్ణయం శ్రీ రాజీవ్‌కే వదలివేయాలని అభిప్రాయపడుతున్నారు. శాసనసభ్యులు ఢిల్లీ వెళ్లి క్రొత్తనాయకుని ఎన్నుకొనే అవకాశం శ్రీ గాంధీకే ఇవ్వాలని శ్రీ గుండూరావ్ మాచెంచినట్లు తెలుస్తోంది. మార్గరెట్ అల్వాకూడా ఇదే రకమైన అభిప్రాయం వెల్లడించినట్లు తెలియవచ్చింది. చివరిక్షణంలో టికిక తేవద్దని ఆమె శాసనసభ్యులకు విజ్ఞప్తి చేశారు.

శుక్రవారం ఉదయం జరిగిన ఈ సమావేశానికి శ్రీ పాటిల్ అనుకూల శాసనసభ్యులుకూడా కొందరు హాజరయ్యారు. అంతకుముందు కొత్తనాయకుని ఎన్నిక కోసం జరిపిన ప్రయత్నాలు పూర్తిగా విఫలమయ్యాయి. సి.ఎల్.పి. నాయకునిగా శ్రీయుతులు బంగారప్ప, హెచ్.కె.రంగనాథ్, కె.హెచ్.పాటిల్‌లలో ఎవరో ఒకరు ఎన్నుకోబడవచ్చని వినవస్తోంది.

'పాటిల్ లేఖ

సి.ఎల్.పి. నాయకునిగా ఉన్న తాను శుక్రవారంనాటి కాంగ్రెస్ లెజిస్లేచర్‌పార్టీ సమావేశాన్ని ఏర్పాటు చేయలేదని కర్ణాటక మాజీముఖ్యమంత్రి శ్రీ వీరేంద్రపాటిల్ స్పష్టం చేశారు. ఈ విషయం గవర్నర్ శ్రీ భానుప్రతాప్‌సింగ్‌కు ఆయన తెలియజేశారు. ఈమేరకు గవర్నర్‌కు ప్రత్యేక దూతద్వారా లేఖ పంపారు.

లోక్‌సభకు మాన్ రాజీనామా

న్యూఢిల్లీ, అక్టోబర్ 12: అకాలీదళ్(మాన్) అధ్యక్షుడు శ్రీ సిమ్రన్‌జిత్‌సింగ్ మాన్ శుక్రవారం తన లోక్‌సభ సభ్యత్వానికి రాజీనామా చేశారు. పంజాబ్‌లో రాష్ట్రపతిపాలనను పొడిగించినందుకు నిరసనగా ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. "ఈ నిరవధిక రాష్ట్రపతి పాలన రాష్ట్రంలో శాంతిభద్రతలను పునరుద్ధరించే ఉద్దేశ్యంతో ప్రవేశపెట్టింది కాదు. పంజాబ్ ప్రజల రాష్ట్రాంగ, ప్రజాస్వామిక, రాజకీయ, పౌర, ఆర్థికహక్కులను కాలరాచేందుకే ఉద్దేశింపబడినద"ని శ్రీ మాన్ లోక్‌సభ స్పీకర్ శ్రీ రబీరేకు సమర్పించిన రాజీనామాలేఖలో పేర్కొన్నారు.

గత 41 మాసాలుగా పంజాబ్ రాష్ట్రపతిపాలనక్రింద ఉందని ఆయన అన్నారు. ఈ పాలనా కాలం పోలీసు, సైనిక, పౌరఅధికారుల అవినీతి, అక్రమ చర్యలకు అలవాలంగా నిలిచినకాలంగా గుర్తుండిపోతుందని ఆయన అన్నారు.

కొంతమంది సీనియర్ పార్టీ నాయకులతో శ్రీ మాన్ శుక్రవారం పార్లమెంట్‌కు వచ్చి తన రాజీనామాపత్రాన్ని సభాపతికి సమర్పించారు.

పార్లమెంటు ప్రధానద్వారంవద్ద కాపలాదారులు మూడు అడుగుల కృపాణాన్ని ధరించి వచ్చిన శ్రీ మాన్‌ను లోపలికి వెళ్లడానికి అనుమతించలేదు. శుక్రవారం ఉదయం 10-30 గంటలకు తాను ఉపసభాపతి శ్రీ శివరాజ్ పాటిల్ అనుమతి తీసుకున్నందున తనను లోపలికి వెళ్లనివ్వవలసిందని శ్రీ మాన్ కోరారు.

అయితే కృపాణాన్ని ధరించి వస్తే మాత్రం పార్లమెంటులోకి అనుమతించలేమని వారు స్పష్టం చేశారు. ఆ దశలో శ్రీ మాన్ తన రాజీనామాపత్రాన్ని తీసుకోవందుకు శ్రీ పాటిల్‌ను ద్వారంవద్దకు రావలసిందిగా ఆయనకు ఒక సందేశం పంపమని విజ్ఞప్తి చేశారు. కొంతసేపయిన తరువాత శ్రీ పాటిల్ ద్వారంవద్దకు రావడంలేదన్న సమాచారం అందడంతో శ్రీ మాన్ తన రాజీనామాపత్రాన్ని తీసుకునేందుకు రావలసిందిగా లోక్‌సభ ప్రధానకార్యదర్శిని కోరారు. అనంతరం ఒక అర్ధగంటసేపు శ్రీ మాన్ పార్లమెంట్ ముందర మెట్ల మీద కూర్చున్నారు. అప్పుడు లోక్‌సభ సెక్రటేరియట్ అధికారి ఒకరు వచ్చారు. శ్రీ మాన్ తన రాజీనామాపత్రాన్ని ఆయనకు అందించారు.

సభ నియమాలను వక్రీకరిస్తూ 25వ అధికరణ క్రింద రాజ్యాంగహక్కును రద్దు చేశారని, అలాగే పంజాబ్‌లో సైన్యా

(మిగతా 7వపేజీలో)

దేవీ,సింగ్‌ల మధ్యరాజీబేరం

న్యూఢిల్లీ, అక్టోబర్ 12: జనతాదల్‌లో అంతరంగిక సంక్షోభాన్ని అసమ్మతిని అంతం చేసే ప్రయత్నాలు చురుకుగా సాగుతున్నాయి. దానిలో భాగంగా ప్రధాని శ్రీ వి.పి.సింగ్‌కు, మాజీఉపప్రధాని శ్రీ దేవీలాల్‌కు మధ్య సయోధ్య కుదర్చడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. గతరాత్రి శ్రీ దేవీలాల్‌కు ప్రధాని చేసిన విందుకూడా ఈ ప్రయత్నాలలో ఒక ముందడుగు అని పలువురు భావిస్తున్నారు. ఈ విందుకు శ్రీ దేవీలాల్‌తోపాటు జనతాదల్ నేత శ్రీ బొమ్మైకూడా హాజరయ్యారు.

శ్రీ దేవీలాల్‌కూడా ప్రధాని శ్రీ వి.పి.సింగ్ వైఖరిలో మార్పు వచ్చిందని అంగీకరించడం అన్నిటికీ మించిన విశేషం. 'ప్రధాని వైఖరిలో మార్పు కనబడుతోంది. మండల్ కమిషన్ సిఫార్సుల అమలు, రామజన్మభూమి మొదలైన విషయాలతోసహా అనేక అంశాలపై నేను చెప్పిన విషయాలను ఆయన విన్నారు' అని శ్రీ దేవీలాల్ శుక్రవారం ఉదయం చెప్పారు. లోక్‌సభకు ఇచ్చిన రాజీనామా ఉపసంహరణ అంశం కాని, జనతాదల్‌లో అసమ్మతికాని రెండు గంటలకుపైగా జరిగిన ఈ విందులో చోటు చేసుకోలేదు. అసమ్మతి కార్యకలాపాలు ఇటీవలి కాలంలో బహిరంగమయ్యాయని ఆయన అంగీకరించారు. జనతాదల్ సీనియర్ నాయకులు దీని గురించి ఆందోళన చెందుతున్నారంటూ త్వరలో ఈ సమస్య పరిష్కరించడానికి అందరూ సమావేశమవుతారని ఆయన అన్నారు.

లక్నో నుండి శ్రీ చంద్రశేఖర్ వచ్చిన వెంటనే ఆయననుకూడా ఈ ప్రయత్నాలలో భాగస్వామిని చేయడం జరుగుతుందని శ్రీ దేవీలాల్ వెల్లడించారు. శ్రీ చంద్రశేఖర్‌కూడా ఒకటి రెండు రోజులలో ప్రధాని శ్రీ వి.పి.సింగ్‌తో సమావేశం కానున్నట్లుతెలుస్తోంది.

పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబసు, సి.పి.ఎమ్. పోలిట్ బ్యూరో సభ్యుడు శ్రీ హరికిషన్‌సింగ్ సుర్జీత్‌తో సహా పలువురు వామపక్షనాయకులు శ్రీ చంద్రశేఖర్‌ను ఒప్పించే ప్రయత్నాలలో ఉన్నారు. ప్రధానితో విబేధాలు తొలగించుకోవలసిందిగా వారు ఆయనకు నచ్చచెబుతున్నారు. ప్రభుత్వ సుస్థిరతకు ఇది దోహదపడగలదని వారు అంటున్నారు.

రథయాత్ర ఆపితే ఫ్రంట్ 'పడవమునక'

న్యూఢిల్లీ, అక్టోబర్ 12: బి.జె.పి.నేత శ్రీ ఎల్.కె.అద్వానీని అరెస్టుచేసి అయోధ్య రథయాత్రను నిలిపివేస్తే నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వానికి బి.జె.పి. తన మద్దతునువసంపరిందు కోవచ్చని రాజధానిలో ఊహాగానాలు గట్టిగా వినవస్తున్నాయి. రామజన్మభూమి విషయంలో ఎంతవరకైనా వెళ్లడానికి తాము సిద్ధంగా ఉన్నామని బి.జె.పి. ప్రధాన కార్యదర్శి శ్రీ జె.పి. మాథుర్ చెప్పారు. ఈ వదంతుల గురించి పత్రికాప్రతినిధులు శుక్రవారం నాటి సమావేశంలో ప్రస్తావించగా ఆయన ఈ విధంగా చెప్పారు.

నేషనల్ ఫ్రంట్ చేసే ప్రతి 'కుకర్మ'తోనూ బి.జె.పి.కి సంబంధం లేదని ఆయన స్పష్టం చేశారు. రామాలయం గొడవ రాజకీయమైనదికాదని, జాతీయతకు సంబంధించిన ప్రశ్న అనీ ఆయన చెప్పారు. ఇది జాతీయ ఐక్యతను, సమగ్రతను పటిష్టం చేస్తుందని ఆయన అన్నారు. ఈ విషయంలో ఏ పనిచేయడానికైనా తాము వెనుకాడమని ఆయన చెప్పారు.

అసమ్మతిసదస్సుపై నివేదిక

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 12: ఈ నెల 10వ తేదీన రాష్ట్ర కాంగ్రెస్(ఐ) శాసనసభ పార్టీలో అసమ్మతివాదులు పార్లమెంట్ సభ్యుడు డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి నివాసంలో, అధిష్ఠానవర్గం ఆదేశాన్ని ఖాతరుచేయకుండా జరిపిన సమావేశం గురించి అధిష్ఠానవర్గానికి సమగ్రనివేదిక పంపినట్లు ప్రదేశ్ కాంగ్రెస్(ఐ) అధ్యక్షుడు శ్రీ హనుమంతరావు శుక్రవారం సాయంత్రం ఇక్కడ తెలిపారు.

తమకు అందిన సమాచారం, పత్రికల్లో వార్తలు ఆధారంగా నివేదిక పంపామని ఆయన అన్నారు. అయితే సమావేశంలో వారు ఏమీ మాట్లాడలేదంటున్నారుకదా అని ప్రశ్నించగా పత్రికల్లో ప్రచురించిన అన్నివివరాలు తమ నివేదికలో పేర్కొన్నట్లు శ్రీ హనుమంతరావు తెల్పారు. డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి నివాసంలో జరిగిన సమావేశానికి హాజరైన వారిపై చర్య తీసుకుంటారా అని ప్రశ్నించగా అధిష్ఠానవర్గం ఏ చర్య సూచిస్తే ఆ చర్య తీసుకోగలమని శ్రీ హనుమంతరావు జవాబిచ్చారు.

ప్రదేశ్ కాంగ్రెస్(ఐ) అధ్యక్షుడు శ్రీ హనుమంతరావు శుక్రవారం ఉదయం సికింద్రాబాద్ గణపతి దేవాలయంలో అర్చనలు జరిపిన అనంతరం సనత్‌నగర్ శాసనసభ నియోజకవర్గంలో సద్భావనాయాత్ర జరిపారు. సద్భావనాయాత్రలో మాజీశాసనసభ్యుడు శ్రీ నాగం కృష్ణారావు, స్థానిక కార్పొరేటర్ పాల్గొన్నారు. మధ్యాహ్నం శ్రీ హనుమంతరావు వుట్లిబౌలినుండి గౌలిగూడా గురుద్వారా వరకు సద్భావనాయాత్ర నిర్వహించారు. గురుద్వారాలో జరిగిన సమావేశంలో పాల్గొన్నారు.

పనిచేయని ప్రభుత్వం, అవినీతికి నిలయం!

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 12: తొమ్మిదినెలల క్రితం అధికారంలోకి వచ్చిన డాక్టర్ చెన్నారెడ్డి ప్రభుత్వం పనిచేయని ప్రభుత్వమని, అవినీతికి ఆలవాలంగా మారిందని, తెలుగుదేశంపార్టీ సభ్యుడు శ్రీ పి. అశోక్‌గజపతిరాజు శుక్రవారంనాడు శాసనసభలో విమర్శించారు. సి.పి.ఐ, మజ్లిస్ తప్ప మిగతాప్రతిపక్షాల తరఫున ప్రభుత్వంపై ప్రవేశపెట్టిన అవిశ్వాసతీర్మానంపై చర్చను ప్రారంభిస్తూ ప్రస్తుత ప్రభుత్వంపై ప్రతిపక్షసభ్యులేకాదు అధికారపార్టీసభ్యులు కూడా అవిశ్వాసతీర్మానాలు చేస్తున్నారని ఆయన అన్నారు. కంచర్లలేరు, ప్రాజెక్టు కుంభకోణం, బతుకమ్మకుంట భూములు,సింగూరుప్రాజెక్టు నష్టపరిహారం, మొలాలిస్ అక్రమ కేటాయింపు వాటి ఆరోపణల గురించి ప్రస్తావించారు. అవినీతిపరులైన 30మంది అధికారులను తిరిగి నియమించారని పాడి పరిశ్రమాభివృద్ధి సంస్థలో డాక్టర్ సంజీవరెడ్డి, విజయవాడ రిజిస్ట్రార్ శ్రీ ప్రభాకరరావు, ఎక్సైజ్ శాఖలో శ్రీ మీనయ్య, శ్రీ చంద్రశేఖర్‌రెడ్డి, పోలీసు రవాణా శాఖలో శ్రీ సూర్యప్రకాశరావుల నియామకం గురించి ఆయన ఉదాహరించారు. ఈ నియామకాల విషయంలో కూడా ముఖ్యమంత్రి ద్వంద్వప్రమాణాలు అనుసరిస్తున్నారని అన్నారు. శ్రీ మీనయ్య నిధూమకం విషయంలో శ్రీ ముద్రగడ పద్మనాభంపై విరుచుకుపడిన ఆయనే డాక్టర్ సంజీవరెడ్డిని స్వయానా నియమించారని చెప్పారు. ఇది చాలక సమర్థులైన అధికారులు డాక్టర్ సుబ్బారావు (సమ్స్), శ్రీ పరమహంస, శ్రీ అర్జున్‌రావులను ముఖ్యమంత్రి బదిలీచేశారని పశుసంవర్ధకశాఖ కార్యదర్శి శ్రీ మోహన్‌కందా, పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ శ్రీ వెంకారెడ్డిలను బహిరంగంగా నిందించారని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర సచివాలయంలో వేలకొద్ది ఫైళ్లు పెండింగ్‌లో ఉన్నాయని అక్కడ బ్రోకర్ల రాజ్యం కొనసాగుతున్నదని దుయ్యబట్టారు. ఒకవైపు కాంగ్రెస్ ఎన్నికలప్రణాళికలో పేరుకు గృహనిర్మాణ కార్యక్రమాన్ని కొనసాగిస్తామని చెప్పి మరొకవైపు 75వేల గృహాల నిర్మాణాన్ని రద్దుచేశారని చెప్పారు. 2 రూపాయల కిలోబియ్యం పథకంపై కూడా రోజుకో మాట చెబుతున్నారని అన్నారు. వ్యవసాయబావులకు విద్యుత్ కనెక్షన్ల సంఖ్యను బాగా తగ్గించారని యని కొత్త ప్రభుత్వం రాగానేబడాయుగడ్డలో ముగ్గురు గిరిజనయువతుల మానభంగం జరిగిందని విమర్శించారు. బొబ్బిలిలో హరిజన, వెనుకబడిన తరగతులకు చెందిన బాలికలను వార్డెన్ మానభంగం చేస్తే అతనిని రక్షించేందుకు పాలకపక్షంవారే ప్రయత్నిస్తున్నారని చెప్పారు.

దెబ్బతియడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని అందుకే ఎ.సి.బి. పట్టుకున్న అధికారితో దర్యాప్తు చేయిస్తున్నదని దుయ్యబట్టారు. సి.పి.ఎం. నాయకుడు శ్రీ జోడేపూడి వెంకటేశ్వరరావు మాట్లాడుతు బియ్యం పథకాన్ని, మండలాలలను రద్దుచేస్తానని, పటేల్ పట్వారీల వ్యవస్థను పునరుద్ధరిస్తామని కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళికలలో చెప్పలేదని అయినప్పటికీ ఆ పనులుచేసేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. బియ్యం పథకాన్ని నీరుకారుస్తున్నారని ఇళ్లస్థలాల కేటాయింపులో వైఫల్యం చెందారని అన్నారు. ఆర్థికమంత్రి శ్రీ కె.రోశయ్య జోక్యం చేసుకుంటూ లోగడ అధికారంలో వున్నవాళ్లు స్థలాల పంపిణీపై నిషేధం పెడితే తాము ఎత్తివేశామని వారిని అనకుండా తమను అనడం ఏమి న్యాయమని ప్రశ్నించారు. నిషేధం ఎత్తివేసిన మాట నిజమేకాని ఒక్కస్థలంగ కూడా ఇవ్వలేదు. మీరు అరచేతిలో స్వర్గం చూపిస్తారు అని శ్రీ వెంకటేశ్వరరావు అన్నారు. శాంతిభద్రతల పరిస్థితి క్షీణించడంపై శాసనసభలో చర్చ జరిగిన మూడవరోజే హైదరాబాద్‌కు 17 కిలోమీటర్ల దూరంలో రైలుపెట్టెలో ప్రయాణీకులను సజీవదహనంచేశారని అన్నారు. కాంగ్రెస్‌వారు పట్వారీని చేతుల్లోకి తీసుకొని ప్రతిపక్షాల కార్యకర్తలను చంపేందుకు కిరాయి హంతకులను వినియోగిస్తున్నారని ఆయన ఆరోపించారు. పారిశ్రామికరంగంలో కూడ అశాంతి వుందని 90 పెద్ద పరిశ్రమలు, 13వేల చిన్నపరిశ్రమలు మూతపడి వేలాది కార్మికులు నిరుద్యోగులయ్యారని ఆయన తెలిపారు.

ప్రజల ప్రతిశ్వాసలో అవిశ్వాసం:బి.జె.పి.

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టి ప్రభుత్వం వల్ల ప్రజల ప్రతిశ్వాసలోని అవిశ్వాసం వ్యక్తం అవుతున్నదని 5 ఏళ్ళపాటు ప్రజలు కాంగ్రెస్‌పార్టీకి అధికారం ఇస్తే ప్రజల హక్కును ప్రభుత్వం హరించివేసిందని బి.జె.పి నాయకుడు శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు శుక్రవారం శాసనసభలో ఆరోపించారు.

రాష్ట్ర ప్రభుత్వంపై తెలుగుదేశం, బి.జె.పి, సి.పి.ఎం, ఎం.సి.పి.ఐ పార్టీలు ఇచ్చిన అవిశ్వాస తీర్మానం నోటీసుపై చర్చలో శ్రీ విద్యాసాగరరావు మాట్లాడుతూ పైవిధంగా అన్నారు.

"అవిశ్వాస తీర్మానం నెగ్గుతుందనీ ముఖ్యమంత్రి తొలగిపోతే మేము అధికారంలోకి వస్తామనే నమ్మకం మాకు లేదు ఒకవేళ తెలుగుదేశం పార్టికి ఆ నమ్మకం ఉంటే ఉండవచ్చు అని ఆయన అంటూ ఒకవేళ ఎన్నికలు జరిగితే కాంగ్రెస్‌పార్టీ ఓడిపోతుంది, కాంగ్రెస్‌లోని అసమ్మతివాదులు మాతో కలిసి వోటింగ్‌లో పాల్గొనండి అని అన్నారు.

"గత పది నెలల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో మాకు ఏమి చేసేందని ప్రజలు అడుగుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో అశ్రితపక్ష పాతం, బంధుప్రీతి, అవినీతి, ప్రభుత్వం నక్సలైట్లతో కుమ్మక్కు తప్ప ప్రభుత్వం ఏమి పాడిందింది" అని ఆయన ప్రశ్నించారు.

లైతాంగం, వ్యవసాయం, పారిశ్రా

(మిగతా 7వపేజీలో)

అవిశ్వాసతీర్మానంపై అసెంబ్లీలో ప్రతిపక్షం

ఆయన అన్నారు.

శాంతిభద్రతల పరిస్థితి నానాటికీ క్షీణిస్తున్నదని 50మంది రాజకీయహత్యలకు గురికాగా అందులో దాదాపు 36హత్యలతో కాంగ్రెస్‌వారికి ఇంచుమించుగా సంబంధమున్నదని తెలిపారు. మహిళలపై అత్యాచారాలు పెరిగిపోతున్నాయని అన్నారు.

ఒక్కక్షణం

"మతోన్మాదాన్ని రెచ్చగొడుతున్నారు!"

వినుకొండ, అక్టోబరు 12: (నవవార్త) : అఖిల భారత యువజన సమాఖ్య విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో జానువాకల్లాప్రాంగణంలో శ్రీ బాబీ అధ్యక్షతన రిజర్వేషన్‌లు, రామజన్మభూమి, బాబ్రీమసీదు సమస్యలపై బహిరంగ సభ ఏర్పాటుచేశారు. సభలో యువజన నాయకులు, శ్రీ సాంబశివరావు ప్రసంగిస్తూ, బి. జె. పి. మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ దేశంలో అశాంతి నెలకొల్పుటకు ఆపార్టీ అనుచరులుగా ఉన్న విశ్వహిందూ పరిషత్ ఎ. బి. వి. పి., భజరంగదళ్, ఆర్. యస్. యస్. ల ద్వారా కృషి జరుగుతున్నదని ఇది దేశసమైక్యతకు, సమగ్రతకు భంగకరమని అన్నారు.

రామజన్మ భూమి విషయం గురించి శ్రీ ముప్పాళ్ల నాగేశ్వరరావు ప్రసంగిస్తూ రాముని మీద భక్తికన్నా రాజకీయం మీదనే మిన్నగా బి. జె. పి. కి దాని అమలుల సంస్థలకు భక్తికలిగిందని. అందుకే, రామజన్మభూమి సమస్యను వివాదాస్పదంగా మార్చి ముందిగా మాట్లాడటం విచారకరమని రాజకీయ స్వార్థం కన్న జాతిశ్రేయస్సు మిన్నలని వారు గుర్తించాలని విజ్ఞప్తి చేసారు.

బి.జె.పి. వారి దుందుడుకు విధానాన్ని తాము తీవ్రంగా నిరసిస్తున్నామని మా అధికారం పోయినా వారిని సహించేదిలేదని వీర మాటలు నమ్మి ఎన్టీయూ అక్టోబరు 30 కార్యక్రమంలో పాల్గొనవద్దని చెప్పిన సంగతిని గుర్తుచేశారు. లౌకిక, రాజ్యవ్యవస్థ కలకాలం కొనసాగాలని అందుకు ప్రజాస్వామ్య శక్తులన్నీ ఏకంకావాలని అందుకు సి.పి. ఐ. ముందుండి పనిచేయడం బిగించి ఎంతటి త్యాగానికైనా వెనుదీయనని వారు తెలియజేసారు.

రిజర్వేషన్లు విషయం ప్రస్తావిస్తూ తాము పూర్తిగా వాటిని బలపరుస్తున్నామని, కొన్ని రాజకీయశక్తులు, వారి రాజకీయ స్వార్థం కొరకు వ్యతిరేకిస్తున్నారన్ని వారు అన్నారు.

సభలో మాజీ శాసనసభ్యులు శ్రీ గంగినేని వెంకటేశ్వరరావు పట్టణ సర్పంచ్ శ్రీ పఠాన్ ఖాసింఖాన్ ప్రభృతులు ప్రసంగించారు.

ఆర్.టి.సి.ఉద్యోగుల నిరసన

స్థానిక ఆర్.టి.సి ఎంప్లాయీస్ యూనియన్‌వారు "నిరసన దినం"గా పట్టణ పురవీధుల గుండా ఊరేగింపు జరిపారు. అనంతరం వారు డిపో మేనేజరుకు ఇచ్చిన మెమోరాండంలో ఆయిల్ సంక్షోభం దృష్ట్యా సర్వీసులను రద్దుచేయడం కార్మికులను రిట్రెంచ్‌చేస్తాననే విధానాన్ని విడనాడాలని మేనేజిమెంట్‌ను కోరారు. ఆ మెమోరాండం కాపీని స్థానిక ఎం. ఆర్. ఒ. కు కూడా ఇచ్చారు.

ఈ కార్యక్రమానికి బ్రాంచి అర్గనైజింగ్ కార్యదర్శి శ్రీ యస్. సత్యనారాయణ నాయకత్వం వహించారు.

నైట్ సర్వీసులను పూర్తిగా రద్దుచేసి నష్టాలలో బస్ డిపోలను నిరాకరించడానికి వీలు కలుగుతుందని ప్రయాణీకులు అభిప్రాయపడుతున్నారు.

విద్యార్థుల రాస్తారోకో

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ అక్టోబరు 12: రిజర్వేషన్లను అనుకూలించేవారు, ప్రతికూలించేవారు గురువారం తమ ఆందోళన కొనసాగించారు.

రిజర్వేషన్లను సమర్థిస్తున్న విద్యార్థులు ఎన్.ఆర్.ఆర్. కళాశాలవద్ద రాస్తారోకో నిర్వహించారు. చాలాసేపు ట్రాఫిక్ స్తంభించిపోయింది.

రిజర్వేషన్లను వ్యతిరేకించే విద్యార్థులు పి.డబ్ల్యు.డి. మైదానంవద్దకు చేరుకొని కొద్దిసేపు రాస్తారోకో నిర్వహించారు. ఆ తరువాత పూరేగింపు జరిపి తిరిగి సబ్‌కలెక్టరు కార్యాలయంవద్దకు చేరుకొని మళ్ళీ రాస్తారోకో చేశారు.

ఈ రాస్తారోకోలతో ట్రాఫిక్‌ను వేరే మార్గంపై మళ్ళించాల్సివచ్చింది. బాగారెడ్డి పేలల్లో ట్రాఫిక్ నిలిచిపోవడంతో ప్రజానీకం అసౌకర్యానికి గురయ్యారు.

ఎన్.ఆర్.ఆర్. కళాశాలవద్ద రిజర్వేషన్లను సమర్థిస్తున్న విద్యార్థుల దీక్షా శిబిరాన్ని బుధవారం రాత్రి ఎవరో తగులబెట్టారు. రిజర్వేషన్‌ను వ్యతిరేకించే విద్యార్థులు తగులబెట్టివుంటారని ఆరోపించబడింది. రిజర్వేషన్‌లకు మద్దతుగా విద్యార్థులు అక్కడే నిరాహారదీక్షలను కొనసాగిస్తామని తెలియజేశారు.

మన్ననలొందిన 'మరీచిక'

విజయవాడ, అక్టోబరు 12: కవి తలల్లడానికి అగ్గిపుల్ల, నబ్బుబిళ్ళ, కుక్కపిల్ల ఏదైనా ఫరవాలేదు అన్నాడు ఒక ప్రఖ్యాత కవి. అలాగే ఏదైన దేశపరిపాలనా వ్యవస్థ, న్యాయ రక్షణ శాఖ పనితీరు, చట్టసభలలో ప్రజాప్రతినిధుల ప్రవర్తనా తీరులను కళ్లకి కట్టినట్లు చూపటానికి సూత్రధారుడు - వంతల్ని, సింగడు-సింగి పాత్రలను ఊతగా తీసికొని విజృంభించి శ్రీ టి. శివాజీ రచన చేయగా అందుకు దర్శకత్వం శ్రీ జి. ఇ. ఉదయభాను నెరపారు.

దక్షిణ ప్రాంతీయ నాటక సప్తాహం సందర్భంగా మూడోరోజు ప్రదర్శనగా ఈ నెల 10 న స్థానిక కళాక్షేత్రం హాలులో "మరీచిక" నాటకం ప్రదర్శన క్రిక్కిరిసిన ప్రేక్షకుల మధ్య జరిగింది. ఈ మధ్యకాలంలో ఇది అపూర్వం.

ఈ నాటకాన్ని "నవోదయ అర్బన్ అకాడమీ", హైదరాబాదు వారు సమర్పించారు.

"కటకటదేశం" అనే ఊహాజనిత దేశంలో జరిగిన కథే ఈ నాటక ఇతివృత్తం. సింగి కనపడకపోతే సింగడు పోలీసు, మంత్రాలయ శాఖలకి మొరపెట్టుకొన్నా ఫలితం లేకపోవడం, నాయకులు ఉత్సవాలు చేసికోవటం, నాటకంలో "ఇంద్రసభ" సీనులతో సాగగా, సూత్రధారుడు "అమ్మామాయమ్మ", "పోలీసు బాబులు", "కోర్టు ఎలానడుస్తున్నది", "నీ సింగి తగలై పోయెనో", "కరిమింగిన ఎలగపండురో" పాడిన ఫాటలు నాటకానికి రక్తినిచ్చాయి.

కథా గమనం చురుకుగా, సజావుగా సాగి పూర్తిగా అర్థం అవటానికి భాష(తెలుగు) బాగా ఉపయోగపడింది.

ప్రతి డైలాగ్‌ని బాగా అర్థం చేసికొని ఆనందించగలిగారు ప్రేక్షకులు. అయితే కొద్దిమంది తప్ప మిగతా వారు బాగా నటించలేక పోవటానికి బహుశా "రిహార్సల్స్" లోపం అయ్యుండవచ్చు.

ఇందులో సుమారు 30 మంది పాల్గొనగా సర్వశ్రీ నాగేందర్, శివరాజ్, వి. పి. శ్రీశైలమూర్తి, కామేశ్వరరావు, మల్లాది గోపాలకృష్ణల నటన కరించారు. జర్నలిస్టుగా శ్రీ విశ్వమోహన్, సంపాదకుడుగా శ్రీ కళాకృష్ణల డైలాగులు ఆకట్టుకున్నాయి. రూలర్‌గా శ్రీ డి. యన్. యన్. మూర్తి, సింగడుగా శ్రీ భజరప్పల నటన బాగుంది.

శ్రీ జి. యన్. రాజు ముఖ్య అతిథిగా విచ్చేసి దర్శకునికి మెమొంటో నందజేశారు. మేయర్ డా. శంకర్ స్వాగతం పలికారు.

చివరలో ప్రొ. కారంత్ వ్యాపార సరళిలో సినిమాలో ప్రభుత్వ అజమాయిషీలో టి. వి. లు ఉంటే ఒక్క నాటక, వ్యవస్థ ద్వారానే సందేశాత్మక నాటకాలుబ్రదివిస్తాయని, అవి బాగా ప్రజల హృదయాలను హత్తుకుంటాయని, రాజకీయ నైతన్యం కలిగిన విజయవాడ నగర ప్రేక్షకులకి ఈనాటకాన్ని సమర్పించటం చాలా సంతోషదాయకమని అన్నారు.

కౌండిన్యస

పాలెస్తీనియన్‌ల ఊచకోతకు అరబ్ ప్రతీకారజ్వాల

నికోసియా, అక్టోబరు 12: కువాయిట్‌పై ఇరాక్ దురాక్రమణ విషయంలో తీవ్రంగా విభేదాలు కలిగివున్న అరబ్ రాజ్యాలన్నీ జెరూసలేంలో 19 మంది పాలెస్తీనియన్‌లను ఇజ్రాయెల్ వారు వధించడం విషయంలో ఆ సంఘటనను తీవ్రంగా ఖండించటంలో సమైక్యంగా అయినాయి. ఇజ్రాయెల్ పై పగతీర్చుకుంటామనీ, అమెరికాపై పగ సాధిస్తామనీ తీవ్రవాదులు ప్రతిజ్ఞ చేస్తున్నారు.

ఈ ఊచకోత ఉగ్రవాద కార్యకలాపాలను ప్రేరేపించవచ్చనీ, దాని వలన సింధుశాఖ వ్యవహారంలో అమెరికా నాయకత్వంలో [illegible] జాతి సాయుధదళాలకూ, ఇరాక్‌కు [illegible] యుద్ధం దగ్గరపడే ప్రమాదం రావచ్చనీ, జోర్డాన్‌లోని పశ్చిమాసియా నిపుణులు ఆందోళన వెలిబుచ్చుతున్నారు.

సింధుశాఖ సంఘర్షణలో ప్రమేయం కల్పించుకొనకుండా ఇజ్రాయెల్ అతి జాగ్రత్త వహిస్తూ దూరంగా వుండాలని ప్రయత్నం చేస్తున్నది.

జెరూసలేంలోని పై మారణకాండ ఇజ్రాయెల్‌ను అగాధంలోకి, అధఃపాతాళంలోకి నెట్టి వేసినట్లే అవుతోందని ఇరాక్ అధ్యక్షుడు శ్రీ సద్దాం హుస్సేన్ పేర్కొన్నారు.

అమెరికా, ఇజ్రాయెల్‌తో తన వ్యూహాత్మక సంబంధాలను తగ్గించుకొంటేనే తప్ప ఈ మారణకాండకు ప్రతీకారం చేసే తీరుతాం అని, పాలస్తీనియన్ నాయకుడు అబుల్ అబ్బాస్‌గా పేరొందిన మహమ్మద్ అబ్బాస్ హెచ్చరించారు.

పాలెస్తీనియన్‌లపై ఇజ్రాయెలీ కాల్పులను ఆపించటానికి ఐ. రా. సమితి చర్య తీసుకోవాలని ఇరాన్, ఇరాక్ రెండూ కూడా గట్టిగా కోరాయి. జోర్డాన్‌లో "రాడికల్ ముస్లిం బ్రదర్‌హుడ్" సంస్థ ఇజ్రాయెలీ దురాక్రమణకు వ్యతిరేకంగా "జిహాద్" (పవిత్ర యుద్ధం) జరపాలని పిలుపు నిచ్చింది.

సోమవారంనాడు అల్లర్లకు దిగిన పాలెస్తీనియన్‌లపై కాల్పులు జరిపిన ఇజ్రాయెలీ భద్రతాదళాలు "మరింత నిగ్రహం"తో వ్యవహరించవలసిందని, అమెరికా అధ్యక్షుడు జార్జి బుష్ వాషింగ్‌టన్‌లో నిన్న పేర్కొన్నారు.

లెబనాన్‌లో వందలాది పాలెస్తీనియన్‌లు, బేరూట్‌లోని శరణార్థుల శిబిరాల పరిసరాలలో టైర్‌లను దగ్ధం చేశారు. దుకాణాలు మూసివేశారు. "ఊచకోతను ఆపించాలి" అంటూ నిరసన ప్రదర్శనలు, నినాదాలు చేసుకొంటూ ఊరేగింపులు సాగించారు.

"పాలెస్తీనియన్ రక్తం అంత తేలికగా లేదు" అమెరికా ఏం చేయబోతున్నదో, స్పందన ఏలా వుంటుందో చేసి చూస్తాం, కాని ఇజ్రాయెల్‌నైన, అమెరికానైన మా ప్రతీకారం తీవ్రంగా వుండి తీరుతుంది అని శ్రీ అబ్బాస్ హెచ్చరించారు.

సరిహద్దుల్లో గాంధీజయంతి

అటారి సరిహద్దు, అక్టోబర్ 12: భారత జాతిపిత మహాత్మాగాంధి జయంతి రోజున సాయంత్రం ఆరుగంటలకు భారత- పాకిస్తాన్ సరిహద్దుల్లోని అటారి గ్రామంలో జరిగిన రెండు దేశాల జాతీయపతాకాల అవనతం అటు పాకిస్తానియుల్లో, ఇటు భారతీయుల్లో మరవరాని మధురానుభూతి కల్పించింది.

పరస్పర యుద్ధ ప్రమాదం అంచుల్లో రెండు దేశాలున్నాయని విస్తృత ప్రచారానంతరం అక్టోబరు రెండో తేదిన దేశం నలుమూలల నుండి అటారి సరిహద్దుకు సుమారు 12 వందల మంది భారతీయులు, అటువేపు పాకిస్తానీ పౌరులు, సైనికులు పరస్పర అభివాదం చేసుకోవడం, ఒకరినొకరు చిరునవ్వులు చిందించుకోవడంతో ఆ ప్రాంతమంతా ప్రేమానురాగాలతో నిండిపోయింది. సాయంత్రం ఆరుగంటలకు జరిగే పతాక అవనత వేడుకు వందలాది మంది భారత పౌరుల సమక్షంలో జరగడం ఒక విశేషం. రెండు దేశాల మైత్రీ భావంతో ఒకేసారి పరేడుజరిపే ఇరుదేశాల జాతీయ పతాకాలు ఒకేసారి అవనతం అవుతూ ఉంటే అటారీ సరిహద్దు నినాదాలతో మారుమ్రోగింది.

జాతీయపతాకాల అవనతానంతరం పరస్పరం చేతులు ఊపుకుంటూ, చిరునవ్వులు చిందించుకున్న దృశ్యాలు మరువరానివి. మధురమైనవి.

నత్తనడక నిర్మాణాలు మురుగుతున్న నిధులు

నిర్మల్, అక్టోబర్ 12: లక్ష్మణచాందా మండల కేంద్రంలోని సెకండరీ పాఠశాల అదనపుగదుల నిర్మాణానికి గత జనవరిలో జరిగిన జిల్లా స్టాండింగ్‌కమిటీలో నిధులు మంజూరు అయినా పనులు కార్యరూపం దాల్చడంలేదని లక్ష్మణచాందా గ్రామ అభివృద్ధి కమిటీ ఆరోపించింది. అదనపు గదుల నిర్మాణానికి రెండు లక్షల రూపాయలు జిల్లా పరిషత్ అధ్యక్షులు మంజూరు చేశారని, టెండర్లు కూడా పిలిచారని, అయితే ఇప్పటివరకు సిమెంట్‌ను సరఫరా చేయడంలేదని అగ్రిమెంట్ కూడా చేయడంలేదని గ్రామకమిటీ పేర్కొంది. ఈమేరకు టెండర్ తర్వాత కంట్రాక్టర్ పునాదులు కూడా త్రవ్వగలరని కమిటీ తెలిపింది.

ఇంజనీరింగ్ అధికారులు ఇతర పనులకు చూపే శ్రద్ధ భవన నిర్మాణానికి చూపడంలేదని, అశ్రద్ధ మూలంగా మంజూరు అయిన నిధులు మురిగిపోయే ప్రమాదమున్నదని వారు తెలిపారు. ఇంజనీరింగ్ విభాగంవారు అదనపుగదుల నిర్మాణంపట్ల శ్రద్ధ తీసుకొని పనులు ప్రారంభించాలని గ్రామ అభివృద్ధి కమిటీ అధికారులను కోరింది.

గురివిందరంగుల పాకిస్తాన్

న్యూఢిల్లీ, అక్టోబరు 12: ఆక్రమిత కాశ్మీర్ నుండి పాకిస్తాన్ వైదొలగకపోవడంతో కాశ్మీర్‌లో నిర్వహించవలసిన ప్రజాభిప్రాయసేకరణకు కాలం చెల్లింది.

1948లో ప్లెబిసైట్ నిర్వహణకు ఆక్రమిత కాశ్మీర్‌నుండి పాక్ వైదొలగాలని ఐక్యరాజ్యసమితి ఆంక్షలు విధించింది. 'అన్‌హాపీకాశ్మీర్ అండ్ హెడెన్ స్టోరీ' అన్న పుస్తక రచయిత దీనానాథ్‌రైనా ఈ విధంగా అభిప్రాయపడ్డారు. ఈ పుస్తకం బుధవారం విడుదలైంది.

గత తొమ్మిది నెలలుగా ప్లెబిసైట్ నిర్వహణ విషయంలో భారత వైఖరికు తగ్గిందని పాకిస్తాన్ ప్రచారం చేస్తోంది. సమితికి చేసిన వాగ్దానాన్ని భారత్ మరచిపోయిందనికూడా చెబుతోంది. ఈ వాదన అన్నింటినీ పుస్తకం నిర్వర్యంచేస్తూ ఖండించింది. ప్రజలకు ఎక్కువ కాలం విషయాలు గుర్తుండవన్న నమ్మకం ఆధారంగా పుట్టిస్తున్న పీలివాదులు తప్ప మరేదీకావని పేర్కొంది.

ఈ పుస్తకంలో వివాదానికి మూలకారణాలను సవివరంగా చర్చించారు. దానికి బాధ్యత భారత్‌కు ముందటి నాయకత్వానిదేనని విమర్శించారు. భారత్ అప్పట్లో రెండు తప్పులు చేసిందని శ్రీ దీనానాథ్ పేర్కొన్నారు. ప్రజల అభిప్రాయం మేరకే కాశ్మీర్‌ను దేశంలో కలుపుకోవడం జరిగిందని చెప్పడం మొదటి తప్పు. ఎందుకంటే మిగిలిన ఏ సంస్థానాలను లేదా రాష్ట్రాలను కలుపుకొన్నప్పుడు ఈ విషయం అసలు ప్రస్తావించనే లేదు. ఇక రెండవ తప్పు ఏమంటే 1949లో పాక్ ఆక్రమణను తప్పికొట్టగల స్థితిలో భారత్ దళాలు ఉన్నప్పుడు కాల్పుల విరమణకు అంగీకరించడం పాకిస్తాన్‌ను ఆక్రమితదారునిగా ప్రకటించాలని కాని, అది ఆక్రమించిన ప్రదేశం ఖాళీ చేయాలని కాని పట్టుబట్టకుండానే భారత్ కాల్పుల విరమణకు అంగీకరించిందని పుస్తకరచయిత పేర్కొన్నారు. జమ్ము-కాశ్మీర్ వ్యవహారాలు చూస్తున్న సైన్యం సీనియర్ కమాండర్‌లకుకూడా ఇది ఒక ఆశ్చర్యకర పరిణామమైందని ఆయన వివరించారు.

1947 భారత స్వాతంత్ర్యచట్టం ప్రకారం హిందూస్థాన్‌లో రాష్ట్రాలకు రెండే అవకాశాలు మిగిలాయి. భారత్‌లో చేరడం లేదా పాకిస్తాన్‌లో కలిసిపోవడం. అక్కడ ప్రజల ఇష్టాలకు విషయం వదలివేయడం అన్న అంశమే లేదని శ్రీ దీనానాథ్ పేర్కొన్నారు.

కాశ్మీర్‌ను భారత్‌తో కలుపుతున్న పత్రంపై మహారాజా హరిసింగ్ సంతకం చేశారు. బ్రిటిష్ ప్రభుత్వం ఆమోదించింది. అందువల్ల 3వ అవకాశానికి అక్కడ స్థానమేలేదు. దీని తరువాత ఒక ప్రత్యేక వ్యక్తిగత ఉత్తరాన్ని మహారాజా హరిసింగ్‌కు వ్రాస్తూ లార్డ్ మౌంట్‌బాటన్ ఈ కోరిక కోరారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు పునరుద్ధరించిన అనంతరం కాశ్మీర్‌ను భారత్‌లో కలుపుకోవడంపై ప్రజాభిప్రాయం సేకరించాలని ఆయన కోరారు. ఆక్రమిత ప్రాంతం నుండి ఆక్రమణదారులు తొలగిపోవాలనికూడా ఆయన స్పష్టంగా సూచించారు. పాకిస్తాన్ మౌంట్‌బాటన్ సూచనను తిరస్కరించినందువల్ల 'ప్లెబిసైట్' అన్న పదం ఇక్కడ వ్యర్థమైపోయింది.

భారత, పాకిస్తాన్‌లకోసం నియమించిన ఐక్యరాజ్యసమితి కమిషన్ చేసిన ఒకే ఒక తీర్మానాన్ని భారత్ ఆమోదించింది. 1948 ఆగస్టు 13న తన 40వ సమావేశంలో ఈ తీర్మానం చేశారు. ఆక్రమిత కాశ్మీర్ నుండి పాకిస్తాన్ వైదొలగిపోవాలని ఈ తీర్మానం స్పష్టంగా పేర్కొంది.

1949 జనవరి 5 నాటి తీర్మానంలో పాకిస్తాన్ ఆక్రమిత ప్రాంతాలను ఖాళీ చేసిన తరువాతే ప్లెబిసైట్ నిర్వహించాలని స్పష్టం చేసింది. అయితే ఆక్రమిత ప్రాంతాలు ఖాళీ చేసే వరకు పాకిస్తాన్ కోసం భారత్ వేచి ఉండడ నవసరంలేదు. అంతేకాక 1972 సిమ్లా ఒప్పందం కాశ్మీర్ వివాదంలో ఐక్యరాజ్యసమితి జోక్యం పూర్తిగా రద్దు చేసింది.

నిర్మల్ వాసవీ యువజనసంఘం ఆధ్వర్యంలో గ్రంథాలయం

నిర్మల్, అక్టోబర్ 12: నిర్మల్ పట్టణంలో వాసవి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వాసవి గ్రంథాలయం అక్టోబర్ 7న ప్రారంభమైంది. దీనిని నిర్మల్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పడిగెల సత్యనారాయణ ప్రారంభించారు. వాసవి యువజనసంఘం కృషి ఫలితమే ఈ గ్రంథాలయమని దీని అభివృద్ధికి అందరు పాటుపడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

వాసవి యువజనసంఘ అధ్యక్షులుగా చింతకుంట హరికిషన్, ఉపాధ్యక్షులుగా కె. రమేష్, ఎం. ఓంప్రకాశ్‌గుప్త, కార్యదర్శిగా చిటికసి రవీందర్, సంయుక్త కార్యదర్శిగా అరుగుల శ్రీధర్, ఆర్థిక కార్యదర్శిగా సి.కాశీనాథ్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు.

నిర్మల్ ప్రాంతం ఎల్.ఐ.సి. ఏజంట్ల సంఘం

నిర్మల్, ముధోల్, ఖానాపూర్ ఎల్.ఐ.సి. ఏజంట్లసంఘం ఎన్నికలు వెంగల్ రెడ్డి నిర్మల్ బ్రాంచి మేనేజరు నందకిషోర్, డివిజనల్ ఆఫీసర్ ఎల్. హన్మంత్‌రెడ్డి డివిజనల్ ఆఫీసర్‌గారి సమక్షంలో ఈక్రిందివారు ఎన్నికైనారు.

అధ్యక్షులుగా భూమన్న నిర్మల్, ఉపాధ్యక్షులుగా శ్రీనివాస్‌రెడ్డి (ఖానాపూర్), మూసింఅలి (నిర్మల్), కార్యదర్శిగా నారాయణ (భైంసా), కోశాధికారిగా రాజ్‌సింగ్ (నిర్మల్), కార్యవర్గసభ్యులుగా మరో అయిదుగురు ఎన్నికైనారు. వీరి పదవీకాలం 1991 సెప్టెంబర్ వరకు కొనసాగుతుంది.

ఓవర్‌టేక్ చేస్తున్న బస్సు క్రిందపడి మహిళ మృతి

తాడిపత్రి, అక్టోబర్ 12: తాడిపత్రికి మూడు కి.మీ. దూరంలోని సజ్జలదిన్నె గ్రామం వద్ద జరిగిన బస్సు ప్రమాదంలో జి.లీలావతి(22) అనే మహిళ బస్సు క్రిందపడి మరణించింది.

తాడిపత్రి నుండి బనగానపల్లెకు వెళుతున్న రెండు ఆర్.టి.సి. బస్సులు ఒకదానికి కొకటి పోటీపడుతూ ఓవర్‌టేక్ చేసుకుంటు పోతున్నట్లు, రోడ్డు ప్రక్క నడుస్తూ వస్తున్న లీలావతి, ఆమె భర్త, కూతురు, ఓవర్‌టేక్ చేసి దూసుకు వస్తున్న బస్సునుచూసి రోడ్డుప్రక్క పొదల్లోకి పారిపోయినట్లు, అయితే లీలావతి మాత్రం తప్పించుకోలేక బస్సు క్రింద పడి అక్కడికక్కడే చనిపోయినట్లు ఆమె భర్త తెలిపాడు. ఈ వార్త తెలిసిన వెంటనే డిపో తాడిపత్రి మేనేజర్ శ్రీ శ్రీనివాసన, పోలీసు అధికారులు ప్రమాదస్థలాన్ని సందర్శించారు. పొద్దుల్లేకుండా ఆర్.టి.సి. బస్సులను నడుపుతూ, రోడ్డు ప్రక్కన నడుస్తున్న వారికి ఎప్పుడు ఎలాంటి ప్రమాదాలకు గురిచేస్తారో చెప్పలేని దుస్థితి అని ప్రజలు విమర్శించారు.

అపూర్వమైనకాలండర్

కలకత్తా, అక్టోబరు 12: రాణిగంజ్‌కు చెందిన ఎలక్ట్రానిక్ ఇంజనీర్ అజయ్‌కుమార్ ఖైతాన్ 5000 సంవత్సరాల వరకు ఉపయోగపడే ఒక అపూర్వమయిన కాలండర్‌ను రూపొందించారు.

ప్రపంచంలోకల్లా అతి చిన్నదయిన ఈ కాలండర్ 3 సెంటీమీటర్ల పొడవు, 1.3 సెంటీమీటర్ల వెడల్పు కలిగివుందని అజయ్‌కుమార్ తెలిపారు.

దినఫలం

శనివారం
13-10-1990
గంటల పంచాంగం

శ్రీ ప్రమోదనామ సం. ఆశ్వయుజ మాసం, బ. దశమి: శనివారం.

1990వ సంవత్సరం అక్టోబర్ 13 శనివారం, శని: బ. దశమి : సా. 6-27, ఆశ్రేష: రా. 1-22, వర్జ్యం: సా. 2-07 మొదలు 3-43 వరకు.

1990వ సంవత్సరం అక్టోబర్ 14 ఆదివారం, ఆది: బ. ఏకాదశి : సా. 6-12, మఘ: రా. 1-53, వర్జ్యం: సా. 1-38 మొదలు 3-16 వరకు.

మేషం : పాత్రికేయులకు, పుస్తక విక్రేతలకు, అనుకూల దినం. ఉత్తమ దిన ఫలం గలదు. సభా గౌరవం, ఆరోగ్యమందు పెంపు.

వృషభం : చేసిన ప్రయత్నమే మరల చేయవలసి రావటం బాధాకరమవుతుంది. వృత్తియందు పెంపు, సభా మర్యాద, చిత్తరంగానుకూలత.

మిథునం : రాజకీయ వాదులకు యిబ్బంది రావచ్చు. శ్రమించినా కూడ మేలు పొందలేకపోతారు. ఉద్యోగ యత్నాలు సానుకూలమవుతాయి, గ్రహించండి.

కర్కాటకం : ధనలోపం లేదు, వ్యాపారంలో యిబ్బంది లేదు, కార్యసాధనలో లోపం లేదు. పత్రికా రంగాన [illegible] యత్నకార్యసిద్ధి, మిత్ర సమాగమేలు జరుగనున్నదని గ్రహించగలుగుతారు. గ్రహించండి.

కన్య : దినమంతా లాభదాయకమయినా, వరులనేతిలో చిక్కిన డబ్బు వసూలుగాక, యిబ్బందులకు లోనవుతారు. ఆరోగ్య లోపం కొందరకు కనిపించవచ్చు.

తుల : వృత్తియందు వికాసం. యత్న కార్యసిద్ధి, రచనారంగాన శ్రమించువారికి మేలు. దూర ప్రయాణం కొందరకు నుకరంగా నెరవేరుతుంది.

వృశ్చికం : ముఖ్యులను కలసికోగలరు. ఒకవేళ కొందరకు రాజకీయ వాదులతో కలియికయున్నది. వ్యాపారం సానుకూలం కావటం గమనింపవచ్చు. కళా సాహితి రంగానుకూలురకు లాభదాయకం.

ధనుస్సు : కళారంగాన ప్రసిద్ధి యున్నది. ఆరోగ్యంలో లోపం ఏర్పడుట గమనింపదగిన అంశం. పత్రికాధిపతులకు, రచయితలకు మేలు.

మకరం : కానివారి వర్గమున్నది. లేనిపోని వ్యవహారాలలో జోక్యం కలిగించుకొని, కొందరు యిబ్బందికి లోనుకాగలరు. వస్తు సేకరణకు ఆస్కారం.

కుంభం : రాజకీయరంగానుకూలత, సభా గౌరవం, నూతన మిత్ర సమాగమం, వస్తు సేకరణకు ఆస్కారం, శుభ సంభాషణలు, గ్రహించాలి.

మీనం : ఏది ముందో, ఏది వెనుకో తెలిసి మెలగటం గమనీయం. వస్తు సేకరణకు ఆస్కారం. ధనలోపం లేదు, ఆరోగ్య లోపం లేదు. శుభ ప్రస్తావనలుంటాయి, గ్రహింపగలరు.

-విద్వాన్ కోటనత్యరంగయ్యశాస్త్రి

ఆదిలాబాద్ ప్రాజెక్టులలో పుష్కలంగా నీరు

నిర్మల్, అక్టోబర్ 12: స్వర్ణప్రాజెక్టులో అనుకున్నదానికంటే అధికంగా నీరు నిండిందని నీటిపారుదలశాఖ చీఫ్ ఇంజనీయర్ జి.కృష్ణాజి తెలిపారు. స్వర్ణప్రాజెక్టు ద్వారా 9వేల ఎకరాలకు నీరందించాలనే లక్ష్యం కాగా 10వేల ఎకరాల పంట పొలాలకు నీరందించడం జరుగుతున్నదని చెప్పారు. ఆదిలాబాద్ జిల్లాలోని స్వర్ణ-సాత్నాల ప్రాజెక్టులు రైతాంగానికి తోడ్పడుతున్నట్లు సందర్శించి వచ్చిన అనంతరం ఆయన విలేకర్లకు తెలిపారు. స్వర్ణప్రాజెక్టు మరమ్మత్తు పనులవల్ల కాలువల పరిస్థితి మెరుగుపడిందని తెలిపారు. అలాగే సాత్నాల ప్రాజెక్టు ఆయకట్టుదారులు రెండోపంట సేద్యం చేసే విధానాన్ని అనుసరించాలని ఆయన కోరారు.

ఆదిలాబాద్‌లోని స్వర్ణప్రాజెక్టు,సాత్నాల ప్రాజెక్టులకు కావలసిన నిధులు ఉన్నట్లు ఎక్కడ అవసరం ఉన్నా మరమ్మత్తులు వెంటనే చేయడం జరుగగలదని సి.ఇ. వివరించారు. కాగా 1988లో జిల్లాలో వరదవల్ల అనేకచోట్ల కట్టలు తెగిన చెరువుల మరమ్మత్తులు పూర్తికాగా కంట్రాక్టర్లకు ప్రభుత్వం నుంచి ఇవ్వాల్సిన సొమ్ము సరిగ్గా ఇవ్వలేదని, వారికి ఎప్పుడు ఇస్తారని ప్రశ్నించగా ఇందుకు సంబంధించిన ఇంజనీయర్‌తో మాట్లాడగలనని అన్నారు.నిర్మల్ ఎస్.ఇ. నుబ్బయ్యశెట్టి మాట్లాడుతూ కంట్రాక్టర్లకు ఇవ్వాల్సిన బకాయిలకోసం ప్రభుత్వానికి నివేదికలు పంపానని తెలిపారు.

వైరస్ నివారణకు సకలచర్యలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 12: తూర్పు, పశ్చిమ, నెల్లూరు జిల్లాలలో పరిపంటకు సోకిన టుంగ్రో వైరస్ నివారణకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నదని, ఎకరానికి పిన్నారు, సన్నకారు రైతులకు 100 రూపాయల చొప్పున సబ్సిడీ ఇవ్వడం జరిగిందని వ్యవసాయశాఖమంత్రి శ్రీ డి.కె.సమరసింహారెడ్డి గురువారం శాసనసభలో తెలిపారు.

74వ నిబంధన క్రింద శ్రీయుతులు కె.రామచంద్రరాజు, పి.కనకసుందరరావు, సిహెచ్. రామచంద్రరావు, కె.సుబ్బారాయుడు, డి.శివరామరాజు ప్రభృతులు ఇచ్చిన నోటీసుకు మంత్రి సమాధానంగా పై విషయాన్ని తెలిపారు.

వ్యవసాయశాఖ అధికారులతోపాటు రాజేంద్రనగర్‌లోని వ్యవసాయవిశ్వవిద్యాలయానికి చెందిన సైంటిస్టు, వరి పరిశోధన డైరెక్టరేట్‌కు చెందిన శాస్త్రవేత్తల బృందం జూలై 27, 28 తేదీలలో పశ్చిమ గోదావరి జిల్లాలోని ప్రాంతాలను సందర్శించి నస్యరక్షణకోసం చేపట్టవలసిన చర్యలను సూచించారని మంత్రి తెలిపారు.

మొత్తం ఒక లక్షా 10 వేల 300 హెక్టార్లలో ఈ తెగులు సోకిందని వస్తాలు రావడంవల్ల పంటకు నష్టం కల్గడం తగ్గిందని ఈ తెగులుకూడా తగ్గిందని మంత్రి చెప్పారు.

చిన్నవర్షానికే జలమయం

గుంటూరు, అక్టోబరు 12: గుంటూరు పట్టణంలో ఏ వీధి చూసినా ఏమున్నది గర్వకారణం.... గజానికో గతుకు అడుగుకో అతుకుతోబాటు కార్పొరేషన్ కానున్నదని మున్సిపల్ మంత్రి ఇటీవల ప్రకటించినప్పటినుండి పారిశుధ్యం అధ్వాన్నంగా మారినది మురికి కాలువలు పూడిపోయి, డ్రయినేజ్ పనిచేయక పట్టణంలోని రోడ్లన్నీ మురికి కూపంతో తయారైనాయి.

నేటి మధ్యాహ్నం సుమారు రెండు గం

కర్ణాటకకాంగ్రెస్‌రాజకీయాలలోజనతాదళ్ అదృశ్యహస్తం

న్యూఢిల్లీ, అక్టోబరు 12; కర్ణాటకలో తలఎత్తిన రాజకీయ ప్రతిష్టంభన ఎ.ఐ.సి.సి అధ్యక్షుడు రాజీవ్ గాంధీ నిరంకుశ, అనాలోచిత చర్యవల్ల తలఎత్తిందనే అభిప్రాయాన్ని సృష్టించడంలోనూ, శ్రీ వీరేంద్రపాటిల్‌కు సానుభూతి సంపాయించిపెట్టడంలోనూ ఎలక్ట్రానిక్ ప్రచారసాధనాలు ప్రముఖ పాత్ర వహించాయని కాంగ్రెస్ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

అనారోగ్యంకారణంగా శ్రీ పాటిల్ రాజీనామా చేయనున్నామని, కాంగ్రెస్ శాసనసభా పక్షం కొత్త నాయకున్ని ఎన్నుకుంటుందని పాటిల్‌ను కలుసుకున్న తరువాత శ్రీ రాజీవ్ గాంధీ ప్రకటించిన కొద్ది గంటల్లోనే తాను రాజీనామా చేయబోవటంలేదని శ్రీ వీరేంద్రపాటిల్ చేసిన ప్రకటనను దూరదర్శన్ దృశ్యరూపంగా ప్రసారం చేసింది. దూరదర్శన్‌లో శ్రీ పాటిల్ ఇచ్చిన ఇంటర్వ్యూ దృశ్యాన్ని చూచినవారికి శ్రీ పాటిల్‌మీద నిజంగా ఎంతో సానుభూతి కలిగింది. అనారోగ్యంగా వున్న ముఖ్యమంత్రితో మాట మాత్రమైనా చెప్పకుండా శ్రీ రాజీవ్ గాంధీ కొత్తనాయకున్ని ఎన్నుకోవటానికి 10 వ తేదీన కాంగ్రెస్ శాసనసభా పక్షం సమావేశం జరుగుతుందని ప్రకటించటం నిజంగా నిరంకుశచర్య అనే అభిప్రాయం టి.వి ప్రేక్షకులలో కలిగింది. అనారోగ్యంతో వున్న వ్యక్తి ముఖ్యమంత్రి పదవికి అర్హుడుకాడని ఎక్కడాలేదని, ఎం.జి.ఆర్ వంటి నాయకులు నెలల తరబడి అనారోగ్యానికి గురయినా ముఖ్యమంత్రిగా కొనసాగారని కర్ణాటక గవర్నర్ వెల్లడించిన అభిప్రాయాలుకూడ ఎలక్ట్రానిక్ ప్రచారసాధనాలలో ప్రముఖ స్థానం లభించడంతో శ్రీ పాటిల్‌మీద మరింత సానుభూతి పెరిగింది.

అయితే ఈ కథనంలో నిజంలేదని శ్రీ రాజీవ్‌గాంధీ రెండవసారి శ్రీ పాటిల్‌ను కలుసుకున్నప్పుడు రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితి క్షీణిస్తున్నదని, అనారోగ్యంతో కదలలేకుండా వున్న ముఖ్యమంత్రి విశ్రాంతితీసుకొని ముఖ్యమంత్రి పదవీబాధ్యతలు మరొకరికి అప్పగిస్తే బాగుంటుందని సూచించారని, అందుకు శ్రీ పాటిల్ అంగీకరించినమీదటు, కొత్త నాయకుని ఎన్నికనుగురించి తాను ప్రకటన చేస్తారని శ్రీ రాజీవ్‌గాంధీ శ్రీ పాటిల్‌కు చెప్పానని, ఆయన అనుమతి తీసుకున్నమీదటనే ప్రకటన చేయటం జరిగిందని కాంగ్రెస్ వర్గాలవారు అంటున్నారు. శ్రీ రాజీవ్‌గాంధీ వెళ్ళిపోయిన తరువాత శ్రీ పాటిల్ ఒక జాతీయ దినపత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో శ్రీ రాజీవ్‌గాంధీ రాజీనామా ప్రస్తావన తీసుకువచ్చినట్లు శ్రీ పాటిల్ చెప్పారని, అయితే ఆ తరువాత ఆయన మనస్సు మార్చుకొని దూరదర్శన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో తన రాజీనామాను గురించి శ్రీ రాజీవ్‌గాంధీ ప్రస్తావించనేలేదని అన్నారని ఈ వర్గాలు వెల్లడించాయి.

పాటిల్ వైఖరి మారటానికి జనతాదల్‌లోని అగ్రనాయకులు కొందరు కారణమనీ, శ్రీ పాటిల్ వారి బుట్టలో పడ్డారనీ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ పి.ఎన్.గాడ్గిల్ అన్నారు.

శ్రీ పాటిల్ తగినత మందిని కూడగట్టుకుంటే తమ పార్టీ ఆయనకు మద్దతు ఇవ్వగలదనీ జనతాదల్ అధ్యక్షుడు శ్రీ బొమ్మై చేసిన ప్రకటన శ్రీ గాడ్గిల్ అన్న మాటలకు బలం చేకూరుస్తున్నది.

ప్రధాని పదవిని కోల్పోయినా శ్రీ రాజీవ్‌గాంధీ తన నిరంకుశ విధానాలను విడనాడలేదనే అభిప్రాయాన్ని ప్రజలకు కలిగించటం, శ్రీ వీరేంద్రపాటిల్‌ను ఆయనకు అండగా నిలిచిన లింగాయత్ ఎం.ఎల్.ఎ.లను కాంగ్రెస్ నుంచి చీలదీసి ఆయన నేతృత్వంలో కర్ణాటకలో కాంగ్రెసేతర ప్రభుత్వాన్ని ఏర్పరచటం జనతాదల్ లక్ష్యంగా కనిపిస్తున్నది.

దక్షిణ భారతం నడిబొడ్డునగల కర్ణాటకను గుప్పిట్లో పెట్టుకోవటం రాజకీయంగా జనతాదల్‌కు ఎంతైనా అవసరమని ఆ పథకంలో భాగమే కర్ణాటక కాంగ్రెస్‌లో తలఎత్తిన రాజకీయ ప్రతిష్టంభన అని అభిజ్ఞవర్గాలు వాదిస్తున్నాయి.

రాష్ట్ర గవర్నర్ ప్రవర్తనకూడా ఈ అభిప్రాయాన్నే బలపరుస్తున్నది. కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నిర్ణయాలను తాను పాటించవలసిన అవసరంలేదని ముఖ్యమంత్రి బలం పదం శాసనసభలోనే తేలాలని ఆయన అన్నారు. శాసనసభాపక్షాన్ని సమావేశపర్చవలసింది ముఖ్యమంత్రి అని సమావేశానికి తగు నోటీసు వుండాలనికూడా ఆయన పత్రికా గోష్ఠిలో ప్రకటించారు.

ముఖ్యమంత్రి బలం శాసనసభలో తేలవలసిన మాట నిజమే. కాని అది అవిశ్వాస తీర్మానాల సందర్భంలోనూ మైనారిటీ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన సందర్భాలలోనూ వర్తిస్తుంది. కాని కర్ణాటకలో కాంగ్రెస్ అత్యధిక మెజారిటీ గల పార్టి. 225 స్థానాలలో 180 స్థానాలు కాంగ్రెస్(ఐ)వి. ఇక్కడ అవిశ్వాసతీర్మానం ప్రశ్నేలేదు. పార్టీలో అధికసంఖ్యాకులు ఎవరిని ఎన్నుకుంటే అతడే నాయకుడు. అతడే ముఖ్యమంత్రి. గవర్నర్ అతడిని ముఖ్యమంత్రి బాధ్యతలు నిర్వహించడానికి ఆహ్వానించకతప్పదు. పార్టీలో ఎవరికి విశ్వాసం వున్నది తేల్చవలసింది పార్టీగాని గవర్నర్‌కాదు. అయినా గవర్నర్ ముఖ్యమంత్రి బలం శాసనసభలో తేలాలి అని అనడాన్ని బట్టి జనతాదళ్ రాజకీయాలలో అయనకూడా ఒక భూమిక వహిస్తున్నారని కాంగ్రెస్‌వర్గాలు అనుమానిస్తున్నాయి.

శాసనసభ సమావేశం జరిగి కాంగ్రెస్ వారిలో అధికసంఖ్యాకులు తమ ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా ఓటు చేసినా కాంగ్రెస్‌లోని కొందరు ఇతర పార్టీలతో కలిసి ముఖ్యమంత్రికి తగు బలం చేకూరిస్తే, శ్రీ పాటిల్ ముఖ్యమంత్రిగా కొనసాగడానికి అవకాశం కల్పించటమే గవర్నర్ లక్ష్యమనీ, రాజకీయ పార్టీలతో కూడిన ప్రజాస్వామ్యంలో ఇది కనీవినీ ఎరుగని పద్ధతి అనీ కాంగ్రెస్ వర్గాలు అంటున్నారు. ముఖ్యమంత్రి కావాలంటే కాంగ్రెస్‌కు రాజీనామా చేసిన తనను అనుసరించే ఎమ్మెల్యేలతో కొత్త పార్టీ పెట్టుకోవచ్చనీ, మరో పార్టీలో చేరవచ్చనీ మెజారిటీని నిరూపించుకుంటే గవర్నర్ ఆయననే ఆహ్వానించవచ్చనీ ఈ వర్గాలు అంటున్నాయి.

అయితే కర్ణాటక పరిణామాలు జనతాదల్ ఆశించిన పద్ధతిలో సాగలేదు. అందుకు కారణం శ్రీ రాజీవ్‌గాంధీ కల్లోలిత ప్రాంతాలను సందర్శించి తిరిగి వచ్చిన తరువాత పలువురు కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలూ ఆయనను కలుసుకున్నారు. వారి అభిప్రాయాలు తెలుసుకున్నమీదటనే ఆయన శ్రీ వీరేంద్రపాటిల్‌ను కలుసుకుని ఆయనను రాజీనామా చేయమని కోరటం జరిగింది.

ఈనేపథ్యంలో కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టి సమావేశాన్ని తాను గుర్తించనని గవర్నర్ స్పష్టంగా ప్రకటించినమీదట కూడా 142 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు గవర్నర్ గృహానికి వెళ్ళినప్పుడు ఆయన వారిలో ప్రతిఒక్కరిని కలుసుకోకతప్పలేదు. గవర్నర్ గృహానికి వెళ్ళినవారుకాక తమను బలపరిచేవారు మరికొందరు వున్నారని, తమ బలం 155 వరకు వుంటుందని అసంతృప్తి వర్గం నాయకులు వెల్లడించారు. 180 మంది కాంగ్రెస్ సభ్యులలో 155 మంది కాంగ్రెస్ అధ్యక్షుని నిర్ణయానికి అనుకూలంగా వుంటే పార్టిలో స్వంతబలం 25కు మించిలేదని స్పష్టమవుతున్నది. గవర్నర్‌ను కలుసుకుని వారంతా శ్రీ పాటిల్ మనుష్యులే అనుకున్నా ఆయన బలం 48కి మించదు. శ్రీ పాటిల్ కాంగ్రెసేతర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలిగితే తాము ఆయనను బలపర్చగలమని రాష్ట్ర జనతాదళ్ అధ్యక్షులు శ్రీ జె.హెచ్.పాటిల్ ప్రకటించారు. జనతాదళ్ బలం కేవలం 24 మాత్రమే. ఉభయులూ కలిసినా వారి బలం 68కి ఏ పరిస్థితుల్లోనూ మించదు. 225 మంది గల శాసనసభలో 142 మందిగల కాంగ్రెస్ వారు (రాజీవ్‌గాంధీ నిర్ణయానికి కట్టుబడ్డవారు) ఒకటిగా వుంటే గవర్నర్ ఈరోజు కాకపోయినా రేపైనా వారి నాయకున్ని ఆహ్వానించకతప్పదు.

ఈ పరిస్థితిని గుర్తించిన జనతాదళ్ నాయకులు కొందరు శ్రీ పాటిల్‌పై ఆశపడులుకొని పాలకపక్షంలో ఏర్పడ్డ ప్రతిష్టంభన కారణంగా శాసనసభనే రద్దు చేయమని డిమాండ్ చేయడం ప్రారంభించారు.

నిందితులకోసం వేట

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబరు 12: నల్గొండ జిల్లా దేవ్యాల్ మండలంలోని నేరేడ గ్రామంలో శ్రీ టి.సన్యాసిరావు తదితరులపై జరిగిన దాడిలో నిందితులను పట్టుకోవడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని, ఈ కేసును పోలీసులు దర్యాప్తు చేస్తున్నారని ఎక్సైజ్ శాఖామంత్రి శ్రీ డి.శ్రీనివాస్ గురువారంనాడు శాసనసభలో తెలిపారు.

74వ నిబంధన క్రింద శ్రీయుతులు ఎన్.రాఘవరెడ్డి, ఎం.ఓంకార్, బి.వెంకటేశ్వరరావు, పి.రాచయ్య, డి.రాజగోపాల్ ప్రభృతులు ఇచ్చిన నోటీసుకు మంత్రి సమాధానంగా తెలిపారు.

నేరేడ గ్రామంలో వివిధ రాజకీయపార్టీలకు చెందిన మూడు వర్గాల మధ్య మురా తగాదాలు ఉన్నాయని, 20-8-90న జిల్లా ప్రజాపరిషత్ హైస్కూలు కొత్త బ్లాకు ప్రారంభోత్సవ సమయంలో రెండు పార్టీల మధ్య ద్వేషాలు చెలరేగి, ఆ ఇరువర్గాల మధ్య ఘర్షణ జరిగిందని, ఇరువర్గాలవారు పోలీసుస్టేషన్‌లో ఈ విషయాన్ని రిపోర్టు చేసారని మంత్రి తెలిపారు.

ఈ ఇరువర్గాలమీద క్రిమినల్ ప్రొసీజర్ కోడ్‌లోని 107వ సెక్షను క్రింద సెక్యూరిటీ ప్రొసీడింగ్స్ ప్రారంభించడం జరిగిందని, అవాంఛనీయ సంఘటనలు దీనిమళ్ళీ జరగకుండా గ్రామంలో సాయుధ పికెటింగులను ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రస్తుతం పరిస్థితి అదుపులో ఉన్నదని మంత్రి తెలిపారు.

వైవిధ్యమైన వెరైటీ కోరుకునే పాఠకులకు
మహాద్భుతమైన
సూపర్ వెరైటీ సీరియల్!
*
సెన్సేషనల్ యంగ్ రైటర్
శాతవాహన
ఆంధ్రసచిత్ర వారపత్రిక
అందిస్తోన్న అద్భుతకానుక
నేత్రధనుస్సు
ఆమె ఆడది. పైగా అంధురాలు.
అయినా తన పసిబిడ్డను చంపి తన భర్తను అపహరించుకుపోయిన పరమ కిరాతకులను ఆమె చట్టానికి పట్టి ఇచ్చింది!
తన నేత్రాలనే ధనుస్సులుగా తన నుదుట కుంకుమ రేఖనే ఆయుధంగా మార్చి ఆమె సంగ్రామం సాగించింది.
ఓ అంధురాలు ఇదంతా ఎలా చేయగలిగింది ???
యువతరాన్నీ, మహిళాలోకాన్నీ ఉర్రూతలూగించే విధంగా నవ యువ రచయిత శాతవాహన రచించిన సాహస సీరియల్!
నేత్రధనుస్సు
ఆంధ్రసచిత్ర వారపత్రిక లో
అతి త్వరలో ప్రారంభం

'బాలరంజని' బాలల మనోరంజని

త్వరపడండి!
ధర పెరిగేందుకు ముందే
ఖైతాన్ ఫ్యాన్ కొనండి!

ఉచితం!
ఒక ఫ్లాన్జ్ ప్రతి ఫ్రిడ్జ్ పేర్ ఫ్యాన్‌తో
ఖైతాన్
ఈ పేరే చాలు

*అనిల్ ఎలక్ట్రికల్స్,ఎ.ఎల్.ఎన్.రోడ్,ఫోన్:47010 *శ్రీ తిరుమల ఎలక్ట్రికల్స్,చిక్కడపల్లి. *తిరుమల మ్యూజిక్ సెంటర్,మలక్‌పేట,ఫోన్:551879. *పేస్ ఎలక్ట్రికల్ స్టోర్స్,బేగంబజార్,నిజామాబాద్-503001.ఫోన్:20825. *న్యూ తిరుమల మ్యూజిక్ సెంటర్,సంతోష్‌నగర్. *విజయ్ ఎలక్ట్రికల్స్,ఆర్.పి.రోడ్, సికింద్రాబాద్-3. ఫోన్:821028

UPSC

Advt. No. 19

Applications on prescribed form are invited by the 1st November, 1990 (8th November, 1990 for applicants from abroad and to those posting applications from Andaman & Nicobar Islands, Lakshadweep, States/Union Territories in the North Eastern region, Ladakh division of J&K State, Sikkim, Pangi sub division of Chamba, Lahaul & Spiti districts of Himachal Pradesh). Pay Scale (Approx Total Emoluments excluding HRA & CCA) & Upper age limits immediately follow the name of the post.

AGRICULTURE MINISTRY

1. One Jr Dir (Farm Information), Dte of Extension, Deptt of Agrl & Coop. *(Resvd for ST).* Rs. 3000-5000 (T.E. Rs. 4140). 50 yrs. EQ: (i) Master's deg in Agri or eqv. (ii) 7 yrs exp in a supervisory capacity in editing, planning and prod of agril information, journals, bulletins and leaflets and visual aids pertaining to agril extension.

2. One Superintendent, Random Sample Laying Test Unit, Deptt of Agrl & Coop. *(Resvd for ST).* Rs. 3000-4500 (T.E. Rs. 4140). 45 yrs. EQ: (i) Deg in Veterinary Sc/Animal Sc or eqv. (ii) Master's deg in Poultry Genetics & Breeding or Poultry Husbandry with Poultry Breeding/Genetics as one of the subjects or eqv. (iii) 5 yrs exp in management of a fairly large sized poultry farm or res in any topic of poultry dev.

3. One Regional Home Economist, Dte of Extension, Deptt of Agrl & Coop. *(Resvd for SC).* Rs. 2200-4000 (T.E. Rs. 3036). 40 yrs. EQ: (i) Master's deg in Home Sc or eqv. (ii) 3 yrs exp in Women's Programme in the field of Agri/Rural Dev.

4. One Sr Technical Asstt (Soil Conservation), Deptt of Agrl & Coop. *(Resvd for SC).* Rs. 1640-2900 (T.E. Rs. 2263). 35 yrs. EQ: (i) Master's deg in Agri/Soil Sc/ Botany/Forestry/ Chemistry or deg in Agril Engg or eqv. (ii) 2 yrs exp in the field of soil conservation, dev, res or project preparation.

FINANCE MINISTRY

5. Six Dy Dirs (Cost), Deptt of Expenditure. *(1 post each resvd for SC & ST).* Rs. 3000-4500 (T.E. Rs. 4140). 40 yrs. EQ: (i) A qual recog for enrolment in the Register of Members of the Instt of Cost & Works Accountants of India or Instt of Chartered Accountants of India or eqv. (ii) 4 yrs exp in Cost Accounting Work.

6. Eleven Asstt Dirs (Cost), Deptt of Expenditure. *(6 & 5 posts resvd for SC & ST respectively).* Rs. 2200-4000 (T.E. Rs. 3036). 40 yrs. EQ: A qual recog for enrolment in the Register of Members of the Instt of Cost & Works Accountants of India or the Instt of Chartered Accountants of India or eqv.

FOOD PROCESSING INDUSTRIES MINISTRY

7. One Sr Scientific Asstt, Fishery Survey of India. *(Resvd for SC).* Rs. 1640-2900 (T.E. Rs. 2263). 35 yrs. EQ: Master's deg in Zoology or Marine Biology or Fisheries Sc or Oceanography or Chemistry or eqv or Post Grad dip in Fisheries Sc of the Central Instt of Fisheries Education, Bombay or eqv.

HOME MINISTRY

8. Four Dy Asstt Dirs, National Fire Service College. *(1 post resvd for SC).* Rs. 2000-3200 (T.E. Rs. 2760). 40 yrs. EQ: (i) Matric of a recog Board/Univ or eqv. (ii) Graduate of the Instn of Fire Engrs (India) or eqv. (iii) 10 yrs exp in a full time Fire Brigade/Service of which atleast 4 yrs shd be in the rank not below Station Offcr.

9. One Sr Scientific Asstt (Documents), Central Forensic Science Lab, C.B.I. *(Resvd for ST).* Rs. 1640-2900 (T.E. Rs. 2263). 35 yrs. EQ: M.Sc. deg in Chemistry or Physics or eqv with one yr exp in a Lab in identification of handwriting/typewriter prints/obliteration and analysis of inks. OR B.Sc. deg in Chemistry or Physics or eqv with 5 yrs exp in a Lab in identification of handwriting/typewriting prints/obliteration and analysis of inks.

HEALTH & F.W. MINISTRY

10. One Prof of Anatomy, Deptt of Health. Rs. 4500-5700 plus NPA (T.E. Rs. 6976). 50 yrs. EQ: (i) A recog medical qual. (ii) Post Grad deg quals in the speciality. (iii) 12 yrs standing in the profession out of which atleast 4 yrs exp shd be in the speciality of Anatomy as an Associate Prof in a Medical College/Teaching Instn after the requisite post grad quals. (iv) Extensive pract & admin exp. NOTE: Teaching exp in any other post like the post of GDMO/MO shall not be considered for eligibility purpose for rectt for teaching posts.

11. One Eye Specialist, Deptt of Health. *(Resvd for ST).* Rs. 3000-5000 plus NPA (T.E. Rs. 5180). 50 yrs. EQ: (i) A recog medical qual. (ii) Post Grad quals in the speciality. (iii) 3/5 yrs exp in the concerned speciality in the case of Post Grad deg/dip holders respectively.

12. One Anaesthetist, Deptt of Health. Rs. 3000-5000 plus NPA (T.E. Rs. 5180). 45 yrs. EQ: (i) A recog medical qual. (ii) Post Grad quals in the speciality. (iii) 3/5 yrs exp in the concerned speciality in case of Post Graduate deg/dip holders respectively.

13. Two Public Health Specialists, Deptt of Health. Rs. 3000-5000 plus NPA (T.E. Rs. 5180). 45 yrs. EQ: (i) A recog medical qual. (ii) Post Grad deg quals in Public Health viz MD (Social & Preventive Medicine), MD (Community Medicine), Dr. PH or any other eqv deg recog by Medical Council of India, DPH, DIH, MPH, DTM, DTM & H. (iii) 3/5 yrs exp in the field of Public Health in the case of Post Grad deg/dip holders respectively.

14. One Medical Specialist, Deptt of Health. *(Resvd for ST).* Rs. 3000-5000 plus NPA (T.E. Rs. 5180). 50 yrs. EQ: (i) A recog medical qual. (ii) Post Grad qual in the speciality i.e. MD (General), MD (General Medicine), MD (Med. & Therapeutics), MRCP, Speciality Board of Internal Medicine (USA) or eqv. (iii) 3 yrs exp in the speciality of Medicine.

15. Two Obst. & Gynaecologists, Deptt of Health. Rs. 3000-5000 plus NPA (T.E. Rs. 5180). 45 yrs. EQ: (i) A recog medical qual. (ii) Post Grad quals in the speciality. (iii) 3/5 yrs exp in the concerned speciality in the case of post grad deg/dip holders respectively.

16. One Investigator (Statistics), Dte General of Health Services, Deptt of Health. *(Resvd for SC).* Rs. 1640-2900 (T.E. Rs. 2263). 35 yrs. EQ: (i) Atleast 2nd Cl Master's deg in Statistics or Operations Res or in Maths (Statistics) or eqv. (ii) 2 yrs exp in collection, compilation, analysis and interpretation of statistical data. NOTE: Private practice of any kind whatsoever is prohibited.

HUMAN RESOURCE DEV MINISTRY

17. One Reader cum Res Offcr, Central Instt of Indian Languages, Deptt of Education. *(Resvd for ST).* Rs. 3700-5700 (T.E. Rs. 5030). 50 yrs. EQ: (i) A Doctorate deg in Linguistics/Comparative Philology or eqv. (ii) 5 yrs exp of teaching/res. (iii) Proficiency in any Indian Language as a subject at the Sec School level in the case of Master of Arts in Linguistics or Comparative Philology or as a subject at the deg level in the case of Master of Arts in subjects other than Linguistics or Comparative Philology. NOTE I: If the Indian Language is not taught in schools, the candidate must have it as mother tongue. NOTE II: Transfer from the post of Reader-cum-Research Offcr in the Central Instt of Indian Languages to the post of Principal in the Regional Language Centres and vice-versa is permissible.

18. One Dy Keeper (Anthropology), National Museum, Deptt of Culture. Rs. 2200-4000 (T.E. Rs. 3036). 35 yrs. EQ: (i) Master's deg in Anthropology with evidence of specialisation in Physical Anthropology or Cultural Anthropology in its turn or eqv. (ii) Dip in Museology of a recog Instn and 3 yrs exp in a Museum of standing or a comparable Instn. OR 5 yrs exp in a Museum of standing or a comparable Instn. (iii) Res exp with evidence of published res work. (iv) Field exp and practical trg in techniques of graphic presentation.

19. One Lecturer-cum-Jr Res Offcr, Central Instt of Indian Languages, Deptt of Education. *(Resvd for ST).* Rs. 2200-4000 (T.E. Rs. 3036). 40 yrs. EQ: (i) Doctorate deg in Linguistics/Comparative Philology or eqv. (ii) 2 yrs exp of teaching/res. (iii) Proficiency in any Indian Language as a subject at the Sec School level in the case of Master of Arts in Linguistics or Comparative Philology or as a subject at the deg level in the case of Master of Arts in subjects other than Linguistics and Comparative Philology. NOTE I: If the Indian Language is not taught in a school the candidates must have it as mother tongue. NOTE II: Transfer from the post of Lecturer-cum-Jr Res Offcr in Central Instt of Indian Languages to the post of Lecturer in the Regional Languages Centres and vice-versa is permissible.

20. Four Res Asstts (Hindi), Central Hindi Dte, Deptt of Education. *(Resvd for ST).* Rs. 1640-2900 (T.E. Rs. 2263). 35 yrs. EQ: (i) Master's deg in Hindi or Master's deg in Sanskrit with Hindi as an elective subject at the deg stage or eqv and sound knowledge of English. (ii) Exp of terminological, lexicographical and literary journalistic work involving use of Hindi.

INFORMATION & BROADCASTING MINISTRY

21. One Architect in the Civil Construction Wing of All India Radio. *(Resvd for ST).* Rs. 3000-4500 (T.E. Rs. 4140). 40 yrs. EQ: (i) Deg in Architecture or eqv. (ii) 5 yrs exp in the profession. (iii) Registered with the Council of Architecture. NOTE I: Candidates who are applying for the post shd bring alongwith them specimens of work done by them in the form of Plans, Drawings, Sketches, Paintings, Publications etc at the time of interview. NOTE II: Candidates shd indicate their enrolment number with the Council of Architecture.

22. Two Asstt Production Managers (Printed Publicity)/Asstt Dirs (Production), Dte of Advertising and Visual Publicity. Rs. 2000-3500 (T.E. Rs. 2760). 30 yrs. EQ: (i) Dip in Printing Technology from a recog Univ/Instn or eqv or deg or eqv. (ii) 3 yrs exp in supervisory capacity in a Printing and publishing house/Advertising agency/Publicity firm of repute/Govt Orgn engaged in printing and production of books, magazines, posters, folders and other forms of display material.

23. Seven Editors, Films Div. *(1 post each resvd for SC & ST).* Rs. 2000-3200 (T.E. Rs. 2760). 30 yrs. EQ: (A) (i) Hr Sec or eqv from a recog Univ/Board/Instn. (ii) 6 yrs exp in editing of films. NOTE: Certificate of completion of the First year of 2 yrs dip course in film editing from a recog Univ/Instt will be treated as eqv to one year's exp. OR (B) (i) Deg/dip in Film Editing or eqv qual from a recog Univ/Instt and (ii) 2 yrs exp in editing of films (incl apprenticeship period, if any).

INDUSTRY MINISTRY

24. One Small Industry Promotion Offcr (Electronics), S.I.D.O. *(Resvd for SC, failing for ST).* Rs. 1640-2900 (T.E. Rs. 2263). 35 yrs. EQ: (i) Deg in Electronics Engg or eqv. (ii) 2 yrs professional exp.

LABOUR MINISTRY

25. One Asstt Dir of Mines Safety (Occupational Health), Gr I, Dte General of Mines Safety. Rs. 3000-4500 plus NPA (T.E. Rs. 5130). 40 yrs. EQ: (i) A recog medical qual. (ii) 5 yrs exp in the field of Occupational Health preferably in mines or factories. OR A recog Post Grad deg in Social & Preventive Medicine/Industrial Hygiene/ Physiological Medicine/Occupational Health or eqv with 2 yrs exp in the field of Occupational Health preferably in factories or mines.

26. Two Hindi Offcrs, Dte General of Mines Safety. *(1 post resved for SC).* Rs. 2000-3500 (T.E. Rs. 2760). 35 yrs. EQ: (i) Master's deg or eqv in Hindi with English as a subject at deg level. OR Master's deg or eqv in English with Hindi as a subject at the deg level. OR Master's deg or eqv in any subject with Hindi and English as subjects at the deg Level. OR Master's deg or eqv in any subject with Hindi medium & English as a subject at the deg level. OR Master's deg or eqv in any subject with English medium & Hindi as a subject at the deg level. (ii) 5 yrs exp of terminology work in Hindi and/or translation work from English to Hindi or vice-versa preferably of technical and scientific literature. OR 5 yrs exp of teaching, res, writing or journalism in Hindi.

SCIENCE & TECHNOLOGY MINISTRY

27. One Hundred Eighty Professional Asstts (Including Five Professional Asstts (Foreman), India Meteorological Deptt. *(27 and 14 posts resvd for SC & ST respectively).* Rs. 1640-2900 (T.E. Rs. 2197). NOTE: SELECTION WILL BE MADE ON THE BASIS OF A WRITTEN TEST FOLLOWED BY INTERVIEW OF CANDIDATES WHO QUALIFY IN THE WRITTEN TEST. 30 yrs. EQ: (i) FOR 100 POSTS: *(15 & 8 posts resved for SC & ST respectively):* M.Sc. deg in any of the following subjects or eqv. Meteorology, Physics, Applied Physics, Maths, Applied Maths, Statistics, Geophysics (Candidates with Geophysics shd have studied one of the subjects viz Meteorology, Oceanography, Hydrometeorology or Seismology). Candidates having Post Grad deg in Science other than Physics and Applied Physics shd have passed B.Sc. with Physics as one of the subjects. (ii) FOR 75 POSTS: *(11 & 6 posts resved for SC & ST respectively):* M.Sc. deg in Physics with specialisation in Radio-Physics or Electronics or Telecommunication or eqv. OR Deg in Engg (Telecommunication) or eqv. (iii) FOR 5 POSTS OF PROFESSIONAL ASSTTs (FOREMAN): *(1 post resved for SC)* : Deg in Engg (Mechanical) or eqv. OTHER IMPORTANT SERVICE CONDITIONS : (I) The candidates selected for appointment to the post of Professional Asstt will have to execute a bond of Rs. 21,500/- (Rupees Twenty One Thousand and Five Hundred only) which is liable to change with increase of Additional Dearness Allowance. (II) (a) The Screening Test will be held at the following centres:— AGARTALA (45), AHMEDABAD (01), ALLAHABAD (02), BANGALORE (03), BHOPAL (04), BOMBAY (05), CALCUTTA (06), CHANDIGARH (35), COCHIN (24), CUTTACK (07), DELHI (08), DISPUR (GUWAHATI) (09), HYDERABAD (10), JAIPUR (11), JAMMU (34), LUCKNOW (26), MADRAS (12), NAGPUR (13), PANAJI (Goa) (36), PATNA (15), TRIVANDRUM (19), AND PORT BLAIR (37) subject to change depending on the circumstances at the discretion of the U.P.S.C. The date for the test would be announced later. (b) The test will be of an objective type and of TWO Hours duration consisting of: Paper-I: (CODE-01): Consisting of questions set at deg level in Physics, Meteorology and Geology in 3 parts viz A, B & C. Paper-II (CODE-02): Consisting of questions in Physics, Maths and Statistics at deg level in 3 parts viz A, B & C. While Physics will be compulsory for all the candidates, they could have a choice of answering one of the two remaining parts in either of these papers i.e. the candidates would have a choice for either Paper-I, or Paper-II and within either of these papers of either Part B or Part C. (III) Travelling and other out of pocket expenses for appearing for the written test will have to be borne by the candidates themselves. (IV) Candidates are requested to intimate in the Candidates Attendance Sheet their choice of Centre in which they would like to appear for the test, and choice of Paper viz Paper-I, or Paper-II. No subsequent request for change of centre will be entertained. While sending the Attendance Sheet, they shd also submit two identical copies of their recent photographs (size 5 cms × 7 cms approx). For Attendance Sheet candidates are requested to refer to Annexure published in the Employment News dt. 13.10.1990 enclosed with the 'Information for Candidates'. The candidates shd also enclose two self addressed unstamped envelopes approx of size 11.5 cms × 5 cms.

TEXTILES MINISTRY

28. One Dy Dir (Costing), O/o The Textile Commissioner. Rs. 3000-4500 (T.E. Rs. 4140). 40 yrs. EQ : (i) Associate of the Instt of Chartered Accountants of India or IC & WA of India or eqv. (ii) About 5 yrs exp of dealing with costing and financial problems of which 3 yrs shd be in a responsible capacity in a Govt or Semi Govt offices or a commercial firm.

29. One Asstt Dir Gr I (Production & Dev), O/o The Textile Commissioner. Rs. 2200-4000 (T.E. Rs. 3036). 35 yrs. EQ : (i) Deg in Textile Manufacture/Textile Technology/ Textile Engg or eqv. (ii) 3 yrs exp of work connected with Management/ Running of Textile units of which one year shd be in a Spinning & Weaving Deptt. OR 3 yrs exp of work in a Govt Deptt or a Semi Govt Orgn with duties relating to dev of textile industry incl one year practical exp in Spinning and Weaving, Deptt of Textile.

URBAN DEV MINISTRY

30. Two Sr Architects (Jr Admin Grade), Dte General of Works, C.P.W.D. Rs. 3700-5000 (T.E. Rs. 5030). 45 yrs. EQ : (i) Possess Bachelor's deg in Architecture or eqv Professional quals of recog Univ/Instn. (ii) Be registered as Architect under the Architects Act. (iii) Have 10 years exp in the profession. NOTE I : Candidates shd indicate their enrolment number with the Council of Architecture. (II) Candidates who are applying for the above post shd bring alongwith them specimen of work done by them in the form of plans, drawings, sketches, paintings, publications etc at the time of interview.

CENTRAL PUBLIC WORKS DEPTT

31. Seven Asstt Architects, Dte General of Works. *(2 posts each resvd for SC & ST respectively, 1 post resvd for ST, failing for SC).* Rs. 2000-3500 (T.E. Rs. 2760). 30 yrs. EQ : (i) Deg in Architecture or eqv. (ii) Shd be registered with the Council of Architecture. NOTE I : Candidates shd indicate their enrolment number with the Council of Architecture. NOTE II : Candidates who are applying for the post shd bring alongwith them speciments of work done by them in the form of plans, drawings, sketches, paintings, publications etc at the time of interview.

DELHI ADMN

32. One Lecturer in Electrical Engg (Part Time BE Technical Deg Courses), Delhi College of Engg. *(Resvd for SC).* Rs. 2200-4000 (T.E. Rs. 3036). NOTE : The post is for part time deg courses at the Delhi College of Engg, Delhi. 40 yrs. EQ : First Class Master's deg in Electrical Engg with two yrs industrial/res exp in any Instn of Univ standard. Doctorate deg or published work of equal standard desirable.

33. One Lecturer in Electronics Engg, Delhi College of Engg. *(Resvd for SC).* Rs. 2200-4000 (T.E. Rs. 3036). 40 yrs. EQ : First Class Master's deg in Electronics & Communication Engg/Electrical Engg with two yrs industrial/res exp in any Instn of Univ standard. Doctorate deg or published work of equal standard desirable.

34. One Lecturer in Electronics Engg (Part Time BE Technical Deg Courses), Delhi College of Engg. *(Resvd for SC).* Rs. 2200-4000 (T.E. Rs. 3036). NOTE : The post is for part time deg courses at the Delhi College of Engg, Delhi. 40 yrs. EQ : First Class Master's deg in Electronics & Communication Engg/ Electrical Engg with two yrs industrial/res exp in any Instn of Univ standard. Doctorate deg or published work of equal standard desirable.

35. Two Lecturers in Mechanical Engg (Part Time BE Tech Deg Courses), Delhi College of Engg. *(1 post resvd for SC).* Rs. 2200-4000 (T.E. Rs. 3036). NOTE : The posts of Lecturer are for part time deg courses in the Del

విశ్వదర్శనం

రుమేనియా అనాథుల దుస్థితి!

రుమేనియా నియంత నికొలయ్‌సీసెస్కూ జనాభా పెరుగుదల నిరోధానికి అనుసరించిన దుష్టవిధానాల మూలంగా ఎన్నోవేల మంది పిల్లలు కన్నవారికి దూరమయి అనాథలుగా మారిపోయారు. సీసెస్కూ కనని పదవీభ్రష్టుడిని చేసి, కాల్చి చంపివేసిన సంఘటన జరిగిన పదిమాసాల తరువాత కూడా దేశంలోని 78 అనాథ శరణాలయాలలోను, వందలాది ఆసుపత్రులలోను ఎన్ని వేలమంది పిల్లలు దుర్భరజీవితాలు గడుపుతున్నారో ఖచ్చితంగా నిర్ధారించలేకపోతున్నారు. రుమేనియా జనాభా 230 లక్షలు యిందులో 60 వేల మంది పిల్లలు అనాథలుగా వున్నారని ప్రభుత్వ వర్గాలు చెబుతూ వుంటే అనధికార అంచనాల ప్రకారం లక్ష మంది వున్నారని అంటున్నారు.

ఒక శరణాలయంలో వుంటున్న మూడేళ్ళ స్టాన్ బర్బూ అనే బాలుడికి రెండు కాళ్ళు పెనవేసుకుపోయివున్నాయి. రెండు సంవత్సరాల క్రితం అతడి తల్లి, దండ్రులు ఆ పిల్లవాడిని అనాథ శరణాలయంలో వదిలిపేశారు. స్టాన్‌కు శస్త్ర చికిత్స చేసి మామూలు వాడిని చేయడానికి అతడి తల్లి, దండ్రులు అంగీకరించడం లేదు. వాడు బాధపడుతూ వుంటే చూస్తూ వూరుకోవడం మినహా మేము చేయగలిగింది ఏమీ లేదు. చట్టాన్ని మార్చమనండి! అని వారు అంటున్నారు. స్టాన్‌లాంటి అభాగ్యులు ఎంతో మంది వున్నారు.

కమ్యూనిస్టు నియంత సీసెస్కూ తన పాలనలో గర్భనిరోధక సాధనాలను, గర్భస్రావాలను నిషేధించారు. స్త్రీలు నెల తప్పింది లేనిదీ తెలుసుకోవడానికి ఎప్పటికప్పుడు వైద్య పరీక్ష చేయించుకోవడం ఒక నిబంధనగా వుండేది.

ఒక్కో జంట నలుగురు పిల్లలను పుట్టించవచ్చు. కాని సీసెస్కూ హయాంలో దుర్భర ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా ఒక బిడ్డని పెంచడమే మహా కష్టంగా వుండేది. దానితో మిగిలిన పిల్లలను అనాథశరణాలయాలలో వదిలివేసేవారు. ఇలా వదిలివేసిన వేలాది మంది పిల్లలలో నిజానికి అనాథలు మూడు శాతం మందేనట!

పనికిమాలిన "అపాచీ"!

రెడ్ ఇండియన్‌వీరులకు "అపాచీ" లంటారు. వీరి గౌరవార్థం అయి వుంటుంది - టాంకులను వీకటిలో నయితం ప్రేల్చి వేసే తమ యుద్ధ హెలికాప్టర్‌కు అమెరికావారు "అపాచీ" అని పేరు పెట్టారు. అమెరికా ఈ హెలికాప్టర్ దండును గల్ఫ్ ప్రాంతానికి తరలించింది. సౌదీ అరేబియాలో మోహరించిన అమెరికన్ సైనిక దళాలకు ఈ దండు మంచి అండ అనుకున్నారు. అయితే శాంతి కాలంలో ఆకాశంలో రెండున్నర గంటలపాటు తిరిగిన తరువాత ఈ హెలికాప్టర్‌ను మరమ్మత్తులు చేయవలసి వుంటుందని, యుద్ధ కాలంలో యిది అసలు పనికిరాకపోవచ్చునని పరిశీలనలో వెల్లడయింది. వీకటిలోకూడా శత్రుటాంకులను గమనించడానికి వీలయిన అత్యాధునిక పరికరాలు 30 మిల్లిమీటర్ల శతఘ్ని, రాకెట్లు, గైడెడ్ మిసైల్‌లు ఈ హెలికాప్టర్‌లో వుంటాయి. అయితే నిర్వాహణ సమస్యలు అధికంగా వుండడంతో ఏంచేయాలో తోచడంలేదట!

పేరుకు మాత్రమే సైన్యం

జాపనీస్ సైన్యానికి మహత్తరమైన చరిత్ర వుంది! అలాంటిది ఆ సైన్యం యిప్పుడు ద్వితీయ శ్రేణి పౌరునిలా మనుగడ సాగిస్తోంది. శాంతివాదం ఒక విధంగానే కాకుండా, రాజ్యాంగబద్ధం అయిన జపాన్‌లో సైన్యం (ప్రస్తుతం ఆత్మరక్షణ దళాలుగా పిలువబడుతోంది) తన 36వ వార్షికోత్సవాన్ని టోక్యోకు ఉత్తరంగా మారుమూల ప్రాంతమయిన అసొకా వద్ద నిరాడంబరంగా జరుపు కున్నది. ఈ సందర్భంగా అత్యాధునికమయిన మిసైల్ టాంకరులను, యితర ఆయుధ సంపత్తిని ప్రదర్శించారు.

"ఉదాత్తమయిన, అతిముఖ్యమయిన" తన కర్తవ్య నిర్వహణలో సైన్యానికి జాతి అండ దండలు పుష్కలంగా వుంటాయని ఈ వేడుకలో పాల్గొన్న ఆర్థిక మంత్రి ర్యూతారో హాషిమోతో అభయమిచ్చారు.

కాని- జాపనీస్ ప్రజల దృష్టిలో సైనికులు "తెల్ల ఏనుగు" వంటి వారు. వారిని మేపడం కోసమే తాము పన్నులు చెల్లించవలసి వస్తోందని జనం బాహాటంగానే విసుర్లు విసరడం పరిపాటి అయింది. పార్లమెంటులో సైనిక బలగాలకు సంబంధించిన అంశాల ప్రస్తావన ఎప్పుడోగాని జరగదు. అయితే 'గల్ఫ్ సంక్షోభం దృష్ట్యా మన సైన్యం మరింత క్రియాశీలక మయిన పాత్ర నిర్వహించాలని' ప్రభుత్వ నాయకులు బహిరంగ సభలలో మాత్రం చక్కగా చెబుతూ వుంటారు. కాని విధాన నిర్ణయాలు తీసుకోడానికి ప్రభుత్వం జరిపే కీలక సమావేశాలకు ఉన్నత సైనికాధికారులను పౌరబాటున కూడా ఆహ్వానించరు. కొత్తగా కేబినెట్ మంత్రిగా నియమితులయిన వారు చక్రవర్తిని 'దర్శించడం' ఆనవాయితీ! కాని త్రివిధ బలాల ప్రధానాధికారికి ఈ అవకాశం లేనేలేదు.

యుద్ధం ముగిసి 45 సంవత్సరాలయినా సైనిక వ్యవహారంటే ప్రజలు యిప్పటికీ నిరసిస్తూనే వున్నారని రక్షణ అకాడమీ ప్రొఫెసరు ఒకరు చెప్పారు.

సైన్యాన్ని గౌరవప్రదంగా చూడాలంటే రాజకీయ నాయకులు భయపడుతుంటారని మరో నివుణుడు వ్యాఖ్యానించారు. జపాన్ సైన్యంలో 275000 మంది సైనికులు ఉన్నారు. జపాన్‌కు చెందిన భూ, జలమార్గాలను కమ్యూనిస్టుల దురాక్రమణ చర్యల నుంచి కాపాడటమే వారి లక్ష్యం. సైన్యానికి 1220 టాంకులు, 55 డిస్ట్రాయీర్లు, 14 జలాంతర్గాములు, 320 జట్ విమానాలు ఉన్నాయి. ఈ బలాన్ని ఇంతకుమించి పెంచడానికి రాజ్యాంగం అనుమతించడంలేదు. జాపనీస్ సైన్యాల విదేశాలలో వినియోగించడం రాజ్యాంగ రీత్యా నిషేధం. దీనితో అమెరికా భద్రతా ఛాత్రం పథకం క్రింద స్వచ్ఛందదళాన్ని ఒక దానిని ఏర్పాటు చేశారు. అసొకా స్థావరంలో ఉన్న 50 వేల మంది సైనికులు ఈ దళానికి చెందినవారే.

అయితే గల్ఫ్‌లో ఏర్పడిన సంక్షోభం దరిమిలా జాపనీస్ సైన్యం కార్యకలాపాల పరిధిని విస్తరించాలన్న ప్రతిపాదనపై ఇప్పుడు వేడిగా చర్చసాగుతోంది.

విఆర్.

సైన్స్-సైన్స్

శ్వాస ఆడకుండా ఉంటే..

శ్వాస ఎంతముఖ్యమో వేరుగా చెప్పనక్కరలేదు. ప్రధానంగా రక్తం శుద్ధి కావడానికి ఈ శ్వాస చాల అవసరం. ఈ శ్వాసక్రియ గురించి ఎంతైనా చెప్పవచ్చుకాని అది ప్రస్తుతం అంత ముఖ్యమైన విషయంకాదు.

పోతే శ్వాస సరిగా ఆడుతున్నంత వరకే రక్తప్రసరణ సక్రమంగా జరుగుతూ ఉంటుంది. ఈ రక్తప్రసరణ సక్రమంగా జరుగుతున్నంత వరకే విసర్జక వ్యవస్థ సక్రమంగా పనిచేస్తూ ఉంటుంది. శ్వాస సరిగా లేకపోయినా, నిలిచి నిలిచి ఆడినా, అసలు పూర్తిగా ఆడకపోయినా ఫలితం ఎంత భయంకరంగా ఉంటుందో విడమర్చి చెప్పనక్కరలేదు. చూస్తూండగనే క్షణాలలో ప్రాణాలు పోవచ్చు.

నిశితంగా పరిశీలించాలి

కడుపువైకీ కిందకీ కదులుతూ ఉందా లేదా అని ముందస్తుగా చూడాలి. ఇదే విధంగా ఛాతీ భాగం పైకీ కిందికీ కదలాడుతూ ఉందా లేదా అనే విషయంకూడా గమనించాలి. ఈ రెండింటినీ నిశితంగా పరిశీలించిగా ఏ మాత్రం ప్రయోజనకరంగా తోచకపోతే ముక్కుదగ్గర వేలుపెట్టి చూడాలి. నోటిదగ్గర చెవి పెట్టి శ్వాస సంబంధమైన శబ్దం వస్తోందా



లేదా అని గమనించాలి.. అప్పటికీ ఏమీ అర్థంకాకపోతే ప్రమాదంలో చిక్కుకున్న వ్యక్తి ఛాతీమీద చెయివేసి జాగ్రత్తగా చూడాలి. శ్వాస ఉందేమో అన్న అనుమానం వస్తే కృత్రిమశ్వాసను అందించే ప్రయత్నం చేయాలి. ఇందుకు ప్రాథమికంగా తోడ్పడేది - ది కిస్ ఆఫ్ లైఫ్! - ఈ కిస్సేమిటో తెలుసుకుందాము.

ది కిస్ ఆఫ్ లైఫ్

పరిస్థితి చాల ప్రమాదకరంగా ఉన్నప్పుడు అంబులెన్స్ సర్వీసెస్‌కు ఫోనంటనే ఎమర్జెంట్ కాల్ కొట్టాలి. వాళ్లువచ్చేలోగా మనాయాసంగా కొన్ని నిమిషాలు గడిచిపోతాయి. ఈలోగా ప్రమాదం వాతబడ్డ వ్యక్తి కాస్తా హరీమనవచ్చు. ఇక్కడ ప్రతిక్షణమూ విలువైందే కాబట్టి ఎవరూ లేకపోతే ఉన్నవారే ముందూవెనకా చూడకుండా ప్రమాదంలో ఉన్న వ్యక్తిని రక్షించడానికి పూనుకోవాలి. ప్రమాదంలో ఉన్న వ్యక్తిని వెల్లకిలా పడుకోబెట్టాలి. ఆ వ్యక్తి ఎడమ చేయిని అతని ఎడమ పిరుదుకిందికి చేర్చాలి. కుడిచేయిని తలకిందికి చేర్చాలి. అందువల్ల శ్వాసనజావుగా అడుతుంది. దుస్తులు ముఖ్యంగా మెడదగ్గర, ఛాతీదగ్గర, నడుముదగ్గర వదులుచేయాలి. ప్రమాదంలో చిక్కుకున్న వ్యక్తి ముఖాన్ని ముఖ్యంగా నోటిని, ముక్కును బాగా శుభ్రం చేయాలి. వొంగకారుతున్నా, వాంతి చేసుకున్న మెతుకులున్నా అసహ్యించుకోక పరిశుభ్రం చేయాలి. ఇందుకు టిష్యూ పేపర్‌నుకాని, హేండ్ కర్చీఫ్‌ను కాని వాడవచ్చు.

మెడకింద చెయివేసి గడ్డం పట్టుకొని జాగ్రత్తగా పైకితీసి పడుకోబెడుతూ ఉండాలి. ఇలా చేయడంవల్ల ఊపిరి బాగా ఆడుతుంది. అప్పటికీ లాభంలేకపోతే ప్రమాదంపాలైన వ్యక్తి ముక్కుపుటాలను బాగా కదిలించి తప్పనిసరి అనుకుంటే ఆ వ్యక్తి మీదికి బాగా వంగి నోటిమీద చేయి ఉంచి ఆ వ్యక్తి తరపున మనమే శ్వాస అందించాలి. అంటే ఆ వ్యక్తి ఊపిరిని మనం పీల్చి అందిస్తామన్నమాట. దీంతో ఆ వ్యక్తిలో చలనం రావచ్చు. ఇలాగే నెమ్మదిగా, క్రమంగా చేస్తూ ఉండాలి. తగిన సహాయం అందుబాటులోకి వచ్చేవరకు ఈ విధంగా చేయక తప్పదు.

ఒక వ్యక్తికి ప్రాణదానం చేయడం ఎంత గొప్పవిషయమో తెలిసినవారికి "ది కిస్ ఆఫ్ లైఫ్" ప్రాముఖ్యత ఏమిటో చెప్పనక్కరలేదు.

కృత్రిమశ్వాస తరువాత....

కృత్రిమశ్వాస అందాక పరిస్థితివేరు. డాక్టర్లు ఎన్నిరకాల చర్యలు తీసుకోవాలో అన్నిరకాల చర్యలూ తీసుకుంటారు. ఇంతదాక ప్రమాదంలో పడ్డ వ్యక్తిని తీసుకురావడమే కష్టం. అందుకు ఎంత బాధనైనా ఓర్చుకోవాలి. ఒక్కసారి శ్వాస ఆడడం సక్రమమైతే ఇక గొడవే ఉండదు.

- డాక్టర్ బాబు

సినిమా

మద్రాసులో తెలుగుస్టార్స్ కట్టిన టూస్టార్ హోటల్

చలన చిత్రరంగంలో సంచలనాత్మక విజయాలను సాధించి ప్రేక్షకుల అపూర్వ అదరాభిమానాలను అందుకుంటున్న సూపర్‌స్టార్ కృష్ణ, విజయనిర్మల, నరేష్ హోటల్ రంగంలోకికూడా అడుగు పెట్టారు. మద్రాస్‌లో నెం. 21 పెరియార్‌రోడ్‌లో వీరు స్వంతంగా కట్టించిన హోటల్ నవీన్ ఇంటర్నేషనల్ ప్రారంభోత్సవం అత్యంత వైభవంగా జరిగింది.

సూపర్ స్టార్ కృష్ణ జ్యోతి వెలిగించగా, ఇండియన్ బ్యాంక్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎమ్. గోపాలకృష్ణన్ హోటల్‌ను ప్రారంభించారు. ఈ హోటల్‌లోని "రుచి" వెజిటేరియన్, నాన్ వెజిటేరియన్ రెస్టారెంట్‌ను దర్శకరత్న డా. దాసరి నారాయణరావు ప్రారంభించగా, "పై-పైడ్" పర్మిట్ రూమ్ (బార్)ను నవరస నట సార్వభౌమ కె. సత్యనారాయణ, నిర్మల బ్యూటీ పార్లర్‌ను ప్రముఖనటి జయసుధ ప్రారంభించారు.

ఈ హోటల్ నిర్మాణంలో సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలియజేసారు. ప్రారంభోత్సవ సందర్భంలో జరిగిన సభలో ప్రసంగిస్తూ శ్రీమతి విజయనిర్మల.

దర్శకరత్న డా. దాసరి ప్రసంగిస్తూ..."ఏదైనా అనుకుంటే అది సాధించేవరకు విజయనిర్మలగారు నిద్రపోరు....! అన్నారు.

నటుడు సత్యనారాయణ విజయనిర్మల పట్టుదల-కృషిని ప్రశంసిస్తూ ప్రసంగించారు. యువ నటుడు నరేష్ ఆహుతులందరికీ పూలమాలలువేసి సత్కరించి స్వాగత వచనాలు పలికిన ఈ సభను హోటల్ కన్సల్టెంట్ ఎం. ఆర్. సారంగపాణి నిర్వహించారు. పేకేటి శివరామ్ వందన సమర్పణ చేసారు.

- బి. ఎ. రాజు

విశాల భారతం

బిజు వైఫల్యం

"మండల్ కమీషన్ సిఫారసులను అమలు పరుస్తామని ప్రకటించడం ద్వారా శ్రీ వి.పి. సింగ్ కుల ప్రాతిపదికపై సమాజాన్ని విభజించడం ఆర్థిక ప్రాతిపదికపై ఇతర వెనుకబడ్డ వర్గాలకు రిజర్వేషన్‌లు ఉండనివ్వండి" అని ఒరియా దినపత్రిక "సంబాద్" సంపాదకుడు శ్రీ సంపత్ మహాపాత్ర అగ్రకులాల ప్రజల్లో ఉన్న సాధారణ అభిప్రాయాన్ని వెలిబుచ్చారు.

అతి ప్రాచీనమైన విస్తృత అమ్మకాలు గల మరో ఒరియా దినపత్రిక సంపాదకుడు డాక్టర్ రాధానాథ్‌రథ్ మండల్ నివేదికను మొత్తంగా కొట్టివేస్తూ ఉద్యోగాలకు ప్రతిభ తప్ప కులం ప్రాతిపదిక కాకూడదని" అన్నారు.

కటక్, భువనేశ్వర్‌లలో జరిగిన పలు సదస్సులలో పాల్గొన్న న్యాయవాదులు, ప్రొఫెసర్‌లు, జర్నలిస్టులు, రాజకీయ నాయకులు మండల్ నివేదికను విమర్శించారు. ఆశ్చర్యకరమైన విషయం ఏమంటే ఇతర వెనుకబడ్డ కులాలకు ఉద్యోగాలలో రిజర్వేషన్‌లు కల్పించే విషయంపై ఒరిస్సా, ముఖ్యమంత్రి శ్రీ బిజు పట్నాయక్ పథకాన్ని హారందరూ ఆమోదించారు.

వాస్తవానికి రాష్ట్ర మత చరిత్రను దృష్టిలో ఉంచుకొని ఆలోచించిన వారికి ఈ ఉన్నత వర్గాలవారి అభిప్రాయాలు ఆశ్చర్యం కలిగించవు. నాలుగు దశాబ్దాల క్రితమే 12వ శతాబ్దంనాటి జగన్నాథ దేవాలయం పూజారులు హిందువుడు కాని లార్డ్‌మౌంట్‌బాటన్‌కు ఆలయంలోకి స్వాగతం పలికారు. కాని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌ను ఆలయంలో ప్రవేశించడానికి నిరాకరించారు.

క్రింది కులాలపట్ల పూజారులు చూపించే వివక్షాభావం గురించి ప్రస్తుత ఆర్థిక మంత్రి శ్రీ మధుదండావతే పేర్కొన్న ఈ విషయాన్ని మండల్ కమీషన్ ఒక ఉదాహరణగా పేర్కొన్నది. మండల్ సిఫారసులను పాక్షికంగా అమలుపరుస్తామని ప్రధాన మంత్రి ప్రకటించడంతో నేటి నాయకులలో చాలా మంది వారు ఏ రాజకీయపార్టీకి చెందిన వారనే విషయంతో నిమిత్తం లేకుండా అభద్రతలో చిక్కుకున్నారు.

రాష్ట్రం రాజకీయ ఉనికిలోకి వచ్చినప్పటి నుంచీ అగ్రకులాలు అన్ని రంగాలలో ఆధిపత్యం చెలాయిస్తూ వచ్చారు. స్వాతంత్ర్యానంతరం తర్వాత కూడా ముఖ్యమంత్రులుగా మారింది అగ్రకులాలకు చెందిన వారవేది స్పష్టం. కాంగ్రెస్ (ఐ) తాత్కాలిక ప్రభుత్వానికి నాయకత్వం వహించిన గిరిజన నాయకుడు శ్రీ హేమానంద విశ్వాస్‌ను మాత్రమే ఈ విషయంలో మినహాయించవచ్చు. గత నవంబర్ ఎన్నికల్లో పార్టీ ఘోరంగా పరాజయం చెందడంతో శ్రీ జె.పి. పట్నాయక్ పదవీ విరమణ చేసిన తర్వాత ఈ తాత్కాలిక ప్రభుత్వం ఏర్పడింది. మార్చిలో జరిగిన ఎన్నికల్లో ముఖ్యమంత్రి శ్రీ బిజూపట్నాయక్ అందరికీ పాలు, తేనె ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాడు. ఒక ప్రభుత్వ బస్సు డ్రైవర్ బలవంతపు ఆత్మాహుతి జరిగిన తర్వాత ఈ రాష్ట్రంలో మండల్ వ్యతిరేక ఉద్యమం ప్రజ్వరిల్లింది. ఈ ఉద్యమంలో పెద్ద ఎత్తున హింసాకాండ జరిగి తొమ్మిది మంది చనిపోగా పలువురు గాయపడ్డారు.

ఈ హింసాత్మక సంఘటనలు, పోలీసు కాల్పులకు దారితీసిన పరిస్థితుల గురించి దర్యాప్తు జరిపేందుకు ఒక దర్యాప్తు సంఘాన్ని శ్రీ పట్నాయక్ నియమించారు. మండల్ నివేదికలోని లోపాలను సవరించి ఇతర వెనుకబడ్డ కులాలను గుర్తించేందుకు హైకోర్టు న్యాయమూర్తితో మరో కమీషన్ నియమించినట్లు శ్రీ పట్నాయక్ ప్రకటించారు.

గత నెల రోజులుగా నెమ్మదించిన ఈ రాష్ట్ర రిజర్వేషన్ సమస్యను సజీవంగా ఉంచేందుకు కొన్ని స్వార్థపరశక్తులు పన్నే కుట్రలవల్ల అల్లర్లలో చిక్కుకోవచ్చు. అప్పుడు ప్రతి నాగరికతలోనూ దాని శత్రువులు ఉన్నట్లు కనిపిస్తుంది.

ధరల పెరుగుదలకు 'ఫ్రంట్'దే బాధ్యత

తిరువతి, అక్టోబర్ 11: దేశంలో ధరలు అనువిత్యం పెరిగిపోతుండటంపట్ల పశ్చిమబెంగాల్ రవాణాశాఖమంత్రి శ్రీ శ్యాంలాల్ చక్రవర్తి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితికి నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వానిదే పూర్తిబాధ్యత అని ఆయన విమర్శించారు.

రవాణా కార్మికుల సమావేశాన్ని ఆయన యిక్కడ ప్రారంభిస్తూ నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం తన తొలి బడ్జెట్‌ను సమర్పించిన తరువాత నిత్యావసర వస్తువులతో సహా అన్ని సరుకుల ధరలు పెరగడం ప్రారంభించాయని అన్నారు. కాంగ్రెస్(ఐ) ప్రభుత్వం అనుసరించిన లోపభూయిష్టమైన ఆర్థిక విధానాల్నే నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం కొనసాగించడం యిందుకు కారణమని ఆయన అన్నారు. పెట్రోలియం ఉత్పత్తుల ధరలను పెంచడం ధరల పెరుగుదలకు ఒక కారణమని ఆయన అన్నారు.

చిన్నతరహా ఆదాయాలను అప్పగించడంద్వారా పరిస్థితిని మెరుగుపరచవచ్చని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబాసు యిచ్చిన సలహాను సామ్యవాదపార్టీల మద్దతుపొందుతున్న శ్రీ వి. పి. సింగ్ ప్రభుత్వం తోసిపుచ్చడంపట్ల ఆయన విచారం వ్యక్తంచేశారు. ప్రభుత్వం శ్రీ జ్యోతిబాసు సలహాను ఆచరించవలసిందిపోయి చిన్న మొత్తాల ఆదాయాల లక్ష్యాన్ని గత సంవత్సరం కంటె తగ్గించిందని ఆయన అన్నారు.

ప్రజలపై మోపిన అత్యధిక పన్నుల భారాన్ని తగ్గించాలని శ్రీ చక్రవర్తి సూచించారు. నిత్యావసర వస్తువులను ప్రజాపంపిణీ వ్యవస్థద్వారా తక్కువధరలకు సరఫరా చేయాలని ఆయన కోరారు.

రైల్వే సదుపాయం విస్తరించాలి

రైల్వే సదుపాయాలను విస్తరించాలని ఆయన కేంద్రప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ, ప్రైవేటురంగాలలో గల రోడ్డు రవాణావ్యవస్థ ప్రజల అవసరాలకు అనుగుణంగా సరిపోయినంతగా లేదని, ప్రయాణీకుల వత్తిడికి వాహనాల అందుబాటులోగల వ్యత్యాసాన్ని రైల్వే సదుపాయాలను విస్తరించడంద్వారా భర్తీ చేయవచ్చని ఆయన సూచించారు.

పెట్రోలియం ఉత్పత్తుల ధరలను పెంచడంతో రవాణారంగం తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని, దీనితో బస్ ఛార్జీలను పెంచడం రాష్ట్రప్రభుత్వాలకు తప్పడంలేదని ఆయన అన్నారు.

రిజర్వేషన్లపై

కులం పేరిట విభేదాలు కల్పిస్తున్నారు

చరిత్ర నుండి సరైన పాఠాలు నేర్చుకొనలేకపోవడం మన జాతికి ఉన్న ఒక పెద్ద బలహీనత. సుమారు నలుబడి సంవత్సరాల క్రితం, న్యాయం సమానత్వాల పేరిట, స్వార్థంతో పాశ్చాత్యులు మనలను మతములువారీగా, జాతులవారీగా, నియోజకవర్గాలను ప్రత్యేకంగా విర్పరచి విభజిస్తే, నేటి మన పాలకులు ప్రజలను విభజించాలన్న దురుద్దేశం లేకున్నా కులం పేరిట తిరిగి విభేదాలను కల్పిస్తూ, వైషమ్యాలను రెచ్చగొడుతున్నారు.

తరతరాలుగా అణచివేతకు గురయిన జనోద్ధరణకు రిజర్వేషన్ల పేరిట కొన్ని ప్రత్యేక సదుపాయాలు, సౌకర్యాలు కల్పించి, ఆయా వర్గాల ప్రజలను సైతం సాధారణ జనజీవన స్రవంతిలో కలిపేందుకు ప్రయత్నాలు చేయడం ఎంతైనా అవసరం. ఇదే సదుద్దేశంతో, షెడ్యూల్డు కులాల, షెడ్యూల్డు తెగలకు చెందినవారికి విద్య, ఉద్యోగం, వసతి, బదిలీ ప్రమోషన్‌వంటి విషయాల్లోను, చట్ట సభల్లో ప్రత్యేక ప్రాతినిధ్యం కల్పించడం ద్వారాను, ప్రాధాన్యత ఇవ్వబడుతోంది. సమ సమాజ స్థాపన, కుల మత రహిత సమాజ నిర్మాణం వంటి మన లక్ష్యాలకు ఇట్టి ప్రాధాన్యతలను వారికి కల్పించడం పూర్తిగా సమర్థనీయం కూడా! అయితే, వెనుకబడిన తరగతులను గుర్తించడానికి తగిన ప్రాతిపదికలేవి?! ఈ సువిశాల భారతదేశంలో ఒక ప్రాంతంలో లేదా ఒక రాష్ట్రంలో వెనుకబడినదిగా గుర్తించబడిన, కులం, వేరొక రాష్ట్రంలో కూడా తప్పనిసరిగా వెనుకబడి వుండవలసిన అవసరం లేదు!

నిజానికి, వెనుకబడితనం, పేదరికం అన్నవి శాశ్వత ప్రాతిపదికలు కానవసరం లేదే! ఈనాడు పేదరికంలో క్రుంగిపోతున్నవాడు, రేపటికి ఐశ్వర్యవంతుడు కాలేకపోయినా, కనీసం సామాన్య జీవనాన్ని సాఫీగా గడపగల స్థితికి రాకూడదనేముంది? ప్రభుత్వం చెబుతున్న స్వంత లెక్కల ప్రకారం, గత పది సంవత్సరాలలో పేదరికరేఖను దేశ జనాభాలో 1/3వ వంతునుండి, 1/4వ వంతుకు మళ్లించి, పేదరికాన్ని సుమారు 8శాతం పైగాపారద్రోలారు గదా! అయినా, ఎప్పుడో పది సంవత్సరాల క్రితం సమర్పింపబడిన నివేదిక ప్రాతిపదికగా, పేదవర్గాలను గుర్తించడానికి ప్రయత్నించడం హాస్యాస్పదంగా లేదూ?!

పేదరికాన్ని పారద్రోలడానికి, వెనుకబడిన కులాలను గుర్తించడానికి రేఖలు, కమిషన్లు ఏర్పరచడం, అర్హతలు లేకున్నా తరాల తరబడి ఒకే కుటుంబానికి విపరీతంగా రాయితీలను కల్పిస్తూ పోవడం ఉద్ధరణ పేరుతో, ప్రతిభను సైతం త్రోసిపేసి, దేశ కీలక రంగాలలో సైతం అర్హతలు లేనివారిని నియమించడం ఇవన్నీ అసలైన పేదలను కలకాలం పేదలుగానే మిగులుస్తున్నాయి.

పి.ఎల్.డి.వి. పద్మాకర్,
మచిలీపట్టణము

లోపాలు సవరించాలి

స్వతంత్రం వచ్చినప్పటి నుండి 42 ఏండ్లపాటు రిజర్వేషన్ల పేర్మిట లక్షల కోట్ల రూపాయలు యస్. సి, యస్. టి, బి. సిల అభివృద్ధికి వినియోగించి ఎంత అభివృద్ధి సాధించారు? అల్ప అభివృద్ధి మాత్రమే వచ్చింది. ఇంకా 27 శాతం రిజర్వేషన్‌లు ఈ మండల కమీషన్ ద్వారా కల్పించి ఏమి ఉద్ధరిద్దామని? ఇంతకు ముందు పథకాలు ఎందుకు సక్రమంగా జరుగలేదు? కనీసం ఆలోపాలను దిద్దుదాం అని కూడా ఇప్పటి పాలకులకు అన్పించలేదా!

తక్కువ స్థితిలోనివారు ఇంకా అట్టడుగు వర్గానికి చెందుతున్నారు. ఆ లోపాలను దిద్దుదామని ఆలోచనలు ఎందుకు చేయరు?

నేటి విద్యా వ్యవస్థలో రిజర్వేషన్‌ల వల్ల ఎంతోమంది మేధావులను దేశం కోల్పోతుందని చెప్పవచ్చు. ఉదాహరణకు ఎంట్రెన్స్ టెస్ట్‌లో ర్యాంక్ 2000 పైగా వచ్చిన వెనుకబడిన వర్గానికి చెందిన విద్యార్థికి మెడికల్ సీటు లభిస్తుంటే 600 ర్యాంక్ పొందిన ఓ. సి. విద్యార్థులు సీట్లు పొందలేక పోతున్నారు. మండల కమీషన్ ద్వారా దేశపురోగతి దెబ్బతింటుందని చెప్పవచ్చు.

ప్రజలు మండల కమీషన్‌ను ఎందుకు వ్యతిరేకిస్తున్నారు? ఆ కారణాలను ఎందుకు ఆలోచించరు? ఎంత కాలం ఈ రిజర్వేషన్లు? రిజర్వేషన్ల వల్ల ఒక కుటుంబం పైకివస్తే ఆ కుటుంబాన్ని మినహాయించి మరొక కుటుంబానికి సదుపాయాలు చేయవచ్చుగదా!

మండల్ కమీషన్ ఎందుకు వేయవలసి వచ్చిందో ఆ రుగ్మతను సరియైన పద్ధతిలో సవరణచేసి కమీషన్‌లోని లోపాలను సవరణ చేసినచో అమలుకు ఎవ్వరూ అభ్యంతర పెట్టరుగా!

పాలపర్తి వీరఆంజనేయులు,
నర్సరావు పేట.

ప్రతిభను గుర్తించాలి

రాజకీయప్రయోజనాలకోసంఈనాడు వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్లు కల్పించడానికి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం, జాతిని మరోసారి చీల్చింది. రిజర్వేషన్స్ సమాజంలో అసమానతలు తొలగించడానికి ఏర్పరిచారు. 40 సం.ల క్రితం దీనికి ప్రాతిపదిక కులం. కాని ఈ మధ్యకాలంలో పరిస్థితులు మారాయి. నేడు సమాజంలో ఉన్నది ఆర్థిక అసమానతలే. ప్రభుత్వానికి నిజంగా భారతదేశంలో అసమాతలు తొలగించే చిత్తశుద్ధి ఉంటే ఆర్థిక ప్రాతిపదికపై రిజర్వేషన్లు అమలు జరపాలి. లేదా రిజర్వేషన్ల విధానాన్ని రద్దుచేసి అందరికీ ప్రతిభ ఆధారంగానే గుర్తింపు ఇవ్వాలి అంతేకాక ప్రతిభ ఎవరి సొత్తూకాదు, ప్రతిభావంతులు అన్ని కులాల్లోనూ ఉన్నారు అని వాదిస్తున్నారు కదా! మరి రిజర్వేషన్స్ ఎందుకండీ కావాలంటారు!

సి పౌచ్. ఆంజనేయులు,
రామచంద్రపురం.

చర్చా వేదిక

రిజర్వేషన్లు వెంటనే రద్దు చేయాలి

మనకు స్వాతంత్ర్యము వచ్చి 45 సంవత్సరాలు అవుతున్నప్పటికి రిజర్వేషన్ల శాతము తగ్గించాల్సింది పోయి మండల్ కమీషన్ పేరుతో పెంచి ఓ. సి.లకు ఎక్కడ లేని కష్టాలను తెచ్చి పెట్టింది. ఓ. సి. విద్యార్థులు 80%తో పాసు అయినప్పటికి ఉద్యోగాలకు కానీ పై చదువులకు వెళ్లాలన్నా కష్టంగా వుంది. అదే బి. సి. విద్యార్థులు కేవలం పాసు మార్కులతో పాసు అయిన వారికి రిజర్వేషన్ పేరుతో వారికి selection listలో వారి పేర్లు వుండటము ఆశ్చర్య పోవలసిన అవసరము లేదు. అగ్రకులాలు అంటారు. పేరుకు మాత్రమే ఓ. సి.లు అంటారు. కాని బి. సి.ల కన్నా ఎంత అధ్వాన్న స్థితిలో వున్నారో కొందరికి తెలుసు. బి. సి.లు ఒకే కుటుంబములో రిజర్వేషన్ పేరుతో ఉద్యోగాలలోను, కాలేజీల్లోను సీట్లు సంపాదించిన కూడా మరల వాళ్లు ఎంత పెద్ద ఆఫీసర్లు అయినా ఇంకా వాళ్ళు వెనుకబడిన వాళ్ళుగానే ప్రభుత్వము దృష్టిలో చలామణి అవుతున్నారు. మన దేశములో వెనుకబడిన కులాల వారి శాతము అధికంగా వున్నారు. అన్నారు కదా వారిలో చదువుకునిన వారి శాతము ఎంత వున్నదో ఒక్కసారి ఆలోచించారా! విద్యార్థులలో ఓ. సి.లు, బి.సి.లు అని ఎక్కడలేని విభేదాలను సృష్టిస్తున్నారు. ఈ సమస్యను వెంటనే సామరస్య దృష్టితో ఆలోచించి ప్రభుత్వము తక్షణమే ఈ మండల్ కమీషన్‌ను రద్దుచేయాలి. లేకపోతే ఇది ఇలాగే ఎంతమంది ప్రాణాలను బలి తీసుకొంటుందో. ఓ. సి.లు, బి. సి.లు అనే భేదము లేకుండా విద్యార్థులు సంపాదించిన మార్కులనుబట్టి ఉద్యోగాలలోను, చదువుల విషయములోను స్థానము కల్పించాలి.

సి. ఎన్. ఆర్. రావు,
అనంతపూర్.

##

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయుకునికి పరాయణము పరమ ధర్మపథములెల్లన్

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్
సంపాదకులు : 1939-1972

అప్రజాస్వామిక చర్య

కర్నాటక పరిణామాలలో కాంగ్రెస్ అధ్యక్షుడు రాజీవ్ గాంధీ చేసిన తప్పిదం కొద్ది అయితే, దానిని ఆసరా చేసుకొని గవర్నర్, కేంద్ర పాలకులు జరిపించిన పాతకం కొండంత. గవర్నర్ భానుప్రతాప్‌సింగ్, జనతాదళ్ అగ్రనేతలు ఎన్ని కారణాలు వల్లించినప్పటికీ కర్నాటకలో రాష్ట్రపతిపాలన విధింపు ఎంతమాత్రమూ సమర్థనీయమైనది కాదు. శాసనసభను రద్దు చేయకుండా కోమాలో ఉంచడం ఒక్కటే గుడ్డిలో మెల్లవంటి చర్య. గవర్నర్ అకృత్యానికి విరుగుడు కూడా ఇందులోనుంచే ఉట్టిపడవలసి ఉంది.

గద్దెమీది నుంచి వీరేంద్రపాటిల్ తప్పుకుంటారని రాజీవ్‌గాంధీ తొందరపడి ప్రకటించడంతో బెడిసికొట్టిన వ్యవహారాన్ని చక్కదిద్దుకొనే అవకాశాన్ని కాంగ్రెస్‌పార్టీకి కల్పించి ఉండవలసింది. లెజిస్లేచర్‌పార్టీ సమావేశమై పాటిల్ పట్ల విశ్వాసాన్ని పునరుద్ధరించడమో లేక కొత్త నాయకుడిని ఎన్నుకోవడమో చేయడానికి వీలు కల్పించి ఉండవలసింది. అప్పటికి కూడా కాంగ్రెస్ కీచులాటలు సద్దుమణుగకపోతే శాసనసభను సమావేశపరిచి బలాబలనిర్ధారణ జరిపించి ఉండవలసింది. ప్రజాస్వామ్య విహితమైన ఈ క్రమానికి విలు కల్పించకుండా గవర్నర్ ఒరలోనుంచి కత్తిని దూసి ప్రజా ప్రభుత్వం కుత్తుకనుత్తరించడం ఎంత మాత్రం క్షంతవ్యం కాని మహాపరాధం.

కేంద్రంలోని నేషనల్ ఫ్రంట్ పాలకులు పదిమాసాల క్రితం అధికారం చేపట్టగానే పలికిన విలువల రాజకీయాల నైతిక ప్రగల్భాలు ప్రజలింకా మరచిపోలేదు. కాంగ్రెస్ హయాంలో గవర్నర్లు కేంద్రపాలకులకు బానిసలుగా వారి రాజకీయ ఏజెంట్లుగా వ్యవహరించి రాష్ట్రాలలో ప్రజా ప్రభుత్వాలను హతమార్చి ప్రజాస్వామ్య హంతకులుగా ప్రసిద్ధికెక్కారని జనతాదళ్ తదితర ఫ్రంట్ భాగస్వామ్యపక్షాలు ఆనాడు మిద్దె ఎక్కి గొంతు చించుకొని గీ వేట్టాయే మరి ఆ ధర్మపన్నాలన్నీ ఇప్పుడే మయ్యాయి అని ఎవరైనా అడిగితే వారి వద్ద సంతృప్తికరమైన సమాధానం లేదు.

నిజమే రాష్ట్రంలో మత కల్లోలకాండ కనీవినీ ఎరుగని మారణహోమాన్ని సృష్టించింది. వీరేంద్రపాటిల్ అస్వస్థత దానికి తోడయింది. అంతమాత్రాన రాజ్యాంగవిహిత పాలనకు అవకాశం లేకుండా పోయిందనే అభిప్రాయానికి గవర్నర్ రావడంలో రాజకీయమే గోచరిస్తున్నది కాని ప్రజాస్వామ్య విధి విధానం రుజువు కావడం లేదు.

మొత్తం 181 మంది కాంగ్రెస్ శాసనసభ్యులలో మూడింట రెండు వంతుల మందికి పైగా వీరేంద్రపాటిల్ పట్ల విశ్వాస రాహిత్యాన్ని ప్రదర్శిస్తూ రాజ్‌భవన్‌కు తరలి రాగా వారి అభిప్రాయానికి విలువ ఇవ్వకుండా రాష్ట్రపతి పాలనను విధించిన గవర్నర్ చర్యలో రాజకీయ దుర్గంధమే ఇమిడి ఉందిగాని ప్రజాస్వామ్య పరిమళం ఏకొద్దిగానైనా నాసాగ్రానికి తగలడం లేదు. రాష్ట్రపతిపాలన స్వల్పకాలమే కొనసాగుతుందని, గవర్నర్ ఇచ్చిన హామీ హర్షించదగినదే. కాని కాంగ్రెస్ శాసనసభ్యులు ఏకగ్రీవంగా నాయకుడిని ఎన్నుకుంటే మళ్లీ ప్రభుత్వం ఏర్పాటుకు అవకాశం ఇవ్వగలమని ఆయన షరతు విధించడం, లెజిస్లేచర్‌పార్టీ సమావేశాన్ని ప్రస్తుత సి.ఎల్.పి. నాయకుడు వీరేంద్రపాటిల్ మాత్రమే సమావేశపరచాలని ఆయన సూచించడమూ సబబుగా తోచడం లేదు.

సి.ఎల్.పి.ని సమావేశపరిస్తే తన నాయకత్వం ఊడుతుందనే గ్యారంటీ స్పష్టంగా గోచరిస్తున్నప్పుడు వీరేంద్రపాటిల్ దానిని ఎలా సమావేశపరుస్తారు? గవర్నర్ షరతు ప్రకారం అట్టి సి.ఎల్.పి. సమావేశం జరిగే అవకాశమెక్కడిది? సుస్తీ మంచం మీదనుంచైనా మందిని కూడగట్టుకొనేందుకు తగిన అవకాశాన్ని వీరేంద్రపాటిల్‌కు కల్పించాలన్నదే గవర్నర్ ఉద్దేశ్యంగా కనుపిస్తున్నది. పరోక్షంగా ఇది కర్నాటకలో జనతాదళ్ ప్రభుత్వ స్థాపనకు అవకాశం కల్పించే యత్నంగా భావించినా తప్పు కాదు.

ప్రజాస్వామ్యానికి జరిగిన మహాపచారాన్ని ఇప్పటికైనా గ్రహించి, సాధ్యమైనంత త్వరలో శాసనభను సమావేశపరిచి బలాబల నిర్ధారణకు అవకాశం కల్పించడం తద్వారా కర్నాటకలో తిరిగి ప్రజా ప్రభుత్వాన్ని నెలకొల్పడం గవర్నర్ తక్షణ కర్తవ్యం. దీనిని ఆయన గుర్తించేటట్టు చేయటం కేంద్ర పాలకుల విధి. పరమావధి.

కువైట్, సౌదీల రేబియాల స్వాతంత్ర్యసంరక్షణము

ఇరాక్ దురాక్రమణ స్వభావం గల దేశం, ఇరాన్‌తో ఎనిమిదేండ్లు యుద్ధం చేసి దానిని కబళింపజూసిందిగాని మ్రింగుడుపడలేదు. ఇరాన్ భూభాగాన్ని కొంత ఆక్రమించింది. కువైట్‌ను మ్రింగింది. సౌదీ అరేబియాను తన దేశంలో భాగంగా చేసికొనే నుద్దేశ్యం ఇరాక్‌కు వ్నదిగాని అమెరికా అవిషయాన్ని పసిగట్టి తన సైనిక దళములను, యుద్ధ విమానములను సౌది అరేబియాలో మోహరింపజేసినది. ఇరాక్ అధ్యక్షుడు సద్దం హుస్సేన్ కల చెదరిపోయినది. 50 సంవత్సరముల తర్వాత మరల హిట్లరువోలె సద్దం హుస్సేన్ తన సరిహద్దు దేశములను ఒకదాని తర్వాత నొకదానిని కబళించి మరల ఆటోమన్ సామ్రాజ్యమును స్థాపించి ప్రపంచమునకు ఉపద్రవకరముగా తయారగుటకు సిద్ధపడినాడు.

అమెరికా అధ్యక్షుడు సర్వ సైన్యములను గల్ఫ్‌వైపు మరలించి తమ నౌకాదళముతో ఇరాక్‌ను దిగ్బంధము చేసినాడు. ఇరాక్ టాంకర్లపై అమెరికన్ యుద్ధనౌకలు కాల్పులు గూడ జరుపవలసి వచ్చినది. కాని ఇరాక్ అధ్యక్షునికి భయము పుట్టి ఇరాక్ సేనలచే బదులు చెప్పింపలేదు. అమెరికను సేనల నెదిరించుట మృత్యువు నాహ్వానించినట్లగునని సద్దమ్ హుస్సేన్‌కి తెలియును. అమెరికా తోడి యుద్ధము పశ్చిమాసియానుతుడిచిపెట్టగల భీకరయుద్ధము కాగలదు.

ఆంధ్రపత్రికలో శ్రీ ఆస్టర్ పాలను ఒక రాజకీయ వ్యాసరచయిత మధ్యప్రాచ్య సంక్షోభమును గూర్చి ఇట్లు వ్రాసినాడు.

"అరబ్ రాజ్యాలను అరబ్‌దేశాల ప్రజలు మాత్రమే రక్షించుకోవలసి ఉండగా దురదృష్టవశాత్తు ఇప్పుడు కువైట్‌లో ఏర్పడిన తాజా రాజకీయ పరిస్థితిని అమెరికా తన చెప్పుచేతుల్లోకి తీసికోవాలని ప్రయత్నిస్తుండడాన్ని సభ్య ప్రపంచం ఏ మాత్రం సహించకూడదు.

ఒకదేశం ఆంతరంగిక వ్యవహారంలో మరో దేశం జోక్యం చేసుకోవడమో లేదా ఆదేశంపై దాడి జరపడమో తటస్థిస్తే దానిని తిప్పికొట్టేందుకు ఆదేశ ప్రజలు మాత్రమే సమాయత్తం కావలసి ఉంటుంది. పెట్టుబడులను ఎగుమతి చేసే ప్రతి సామ్రాజ్యవాది దేశం కూడా తమ స్వార్థ రాజకీయ ప్రయోజనాలకోసమే ఇతర దేశాలను రక్షించాలనే నెపంతో తన సైన్యాలను మోహరించి చేస్తుందనేది చారిత్రక సత్యం."

ఈ రచయితకు అమెరికా మీద ద్వేషమున్నట్లున్నది. అమెరికా గల్ఫ్‌లో అవలంబించుచున్న రాజనీతి కుటిలమనియు సామ్రాజ్యవాద దోపిడీకారియనియు విమర్శించుచున్నాడు.

అమెరికా తన సేనలను సౌది అరేబియాకు పంపకపోయినచో సద్దము హుస్సేను ఈ పాటికి సౌది అరేబియాను ఆక్రమించి మరియొక దేశము పైకి చూపు నిలిపెడివాడే.

తామై స్వాతంత్ర్యమును రక్షించుకొనలేని దేశము బలవంతుడు పైనెత్తినచో అంతకంటె బలవంతుని సహాయము కోర్టులు బయటనుండి చూచేవారికి తప్పుగా దోపవచ్చునుగాని దురాక్రమణకు గురియైన దేశ ప్రజల కది ధర్మ సమ్మతముగా కనుపట్టును.

1962 లో చైనా భారతదేశముపైకి దండెత్తి వచ్చి శంశాన్య ప్రాంతము నాక్రమించి అస్సాములవరకు చొచ్చుకొని వచ్చుచుండగా నెహ్రూ పండితుడు భయభ్రాంతుడై తానై చైనాను ఎదిరించు శక్తి లేదని తెలిసికొని భారత్ రక్షణకు చైనాను ఎదిరించుటకు విమానములను పంపుమని అత్యవసర సందేశమును అమెరికా అధ్యక్షుడు జాన్ కెన్నెడీకి పంపినాడు. అప్పుడు కెన్నెడీ అధ్యక్షుడు చైనా అధ్యక్షునకు ఏమని వార్త పంపినాడో భారతీయులు శ్రద్ధాళువులై వినవలెను. "నీవు భారత దేశములో ఇక ఒక అడుగు ముందుకు వేసినచో నీవు భారతదేశముతోడి యుద్ధములో జోక్యము కల్పించుకొనుటకు అమెరికా అధ్యక్షుని చేతులను 'పోర్సు' చేసినవాడవగుదువు."

ఆ వార్త విని చైనా సేనలు వెనుకకు మరలినవి. 15 సంవత్సరముల వయసు కలిగిన భారతదేశ స్వాతంత్ర్యము అమెరికా చాచిన రక్షణ హస్తము వలన రక్షింపబడినది. స్వాతంత్ర్యమును నిలబెట్టుకొన్నది. లేనిచో ఏమయ్యేడిదో!

చైనాతో శత్రుత్వమున కిష్టములే కయో మరి ఏ కారణము చేతనో నాడు రష్యా మౌనము వహించినది.

భారత చైనా యుద్ధములో అమెరికా జోక్యము కలిగించుకొనుట సామ్రాజ్యవాద దేశ స్వార్థ రాజకీయ ప్రయోజనములకని శ్రీ ఆస్టర్ పాల్ తలంచునా?

ఆంధ్రపత్రిక 22-8-90 నాటి సంపాదకీయములో నిట్లు వ్రాసినది. "ఆక్రమిత కువైట్ నుంచి ఇరాక్ వైదొలగవలసినదే. ఇందులో భిన్నాభిప్రాయానికి తావులేదు. అది అలా వైదొలగడానికి సుముఖంగా లేనప్పుడు దానిని బలవంతంగానైనా అక్కడి నుంచి తొలగించవలసి ఉంది. అయితే ఆ పనిని చేయవలసినది ప్రపంచ సమాజమేగాని ఏ ఒక్క దేశమూ కాదు. ఇప్పటికైనా మించిపోయింది లేదు. అమెరికా గల్ఫ్‌లో సైనిక సమీకరణకు, ఇరాక్ దిగ్బంధనానికి వ్యక్తి చెప్పి ఐక్యరాజ్య సమితి ఆదేశాలమేరకు నడచుకోవడానికి సిద్ధపడితే గల్ఫ్ సంక్షోభం సుఖాంతం కావడానికి అవకాశాలు మెరుగు పడతాయి."

కువైట్ నుండి ఇరాక్ పోవలసినదే. కాని అమెరికా కల్పించుకోరాదు. ఐక్యరాజ్య సమితిగాని అరబ్ లీగ్ కాని జోక్యము చేసికొనినచో బాగుంటుందని అమెరికా ద్వేషుల వాదన.

మిగతా రేపటి సంచికలో

-విన్నకోటసుబ్బారాయుడు

మంచిమాట

పాషాణము పాలను విషమయం చేసినట్లు అస్పృశ్యత హిందూ మతాన్ని కలుషితం చేస్తున్నది. ఈ పుణ్యభూమిలో మనం ఎదుర్కొంటున్న కష్టాలకు అదొక కారణము.

-గాంధీ

తొలి మహిళా పైలట్

మనదేశంలో మొట్టమొదటివాణిజ్య మహిళా పైలట్‌గా నమోదయిన వ్యక్తి ప్రేమ్ మాథుర్. ఆమె 1948 జులై 28న లైసెన్స్ పొందారు. 1948 జనవరి 9న ఆమె ఒంటరిగా 25 నిమిషాలపాటు విమానం నడిపారు.

భయంకర అగ్నిప్రమాదం

అతి భయంకరమైన అగ్నిప్రమాదం 1944 ఏప్రిల్ 14న బొంబాయి ఓడరేవులో జరిగింది. ఎవెన్ పోర్ట్ స్టైకైన్ అనే ఓడలో రగిలిన చిన్న నిప్పురవ్వ మూలంగా ఈ ఘోరం సంభవించింది. ఆ ఓడలో 1200 టన్నుల మందుగుండు సామగ్రి, అతి ఎక్కువ శక్తిగల పేలుడు పదార్థాలు ఉన్నాయి. ఆ నిప్పురవ్వ వల్ల ఆ పేలుడు పదార్థాలు అంటుకొని అగ్నిప్రమాదం ప్రారంభమైంది. ఓడరేవు చుట్టూరా గల 100 ఎకరాల విస్తీర్ణం ధ్వంసమైపోయింది. మండుతున్న ఉక్కు ముక్కలు వెల్లా వెడుదురూ విపరీతమైన వేగంతో దూసుకుపోయాయి. ఇలా దూసుకు వచ్చిన ఉక్కు వంద టన్నుల బరువు ఉంటుందని అంచనా. ఈ పేలుడు ఎంత పెద్ద ఎత్తున జరిగిందంటే 1600 కి.మీ. దూరంలోని సిమ్లాలోని భూకంప పరిశీలనా కేంద్రంలో కూడా నమోదయింది. మొత్తం మీద ఈ ప్రమాదంలో 231 మంది నజీవంగా దహనమైపోయారు. 476 మంది గాయపడ్డారు.

భారత రాజకీయరంగంలో కృషితార జయప్రకాశ్

లోక్‌నాయక్ జయప్రకాశ్ నారాయణ్ మహాత్మాగాంధీ మరణానంతరం భారత రాజకీయరంగంలో ధృవతారగా వెలుగొందారు. మహాత్మునిలాగానే ఏ రాజకీయ అధికారంలో లేకపోయినప్పటికీ, తన నైతిక శక్తితో జనశక్తిని సమీకరించి భారత రాజకీయాలకు నూతన దిశను, దశను కల్పించిన రాజనీతిజ్ఞుడు, స్టేట్స్‌మన్. తన త్యాగం, దీక్ష, పట్టుదలవల్ల తరాల అంతరాలను అధిగమించి యువతకు నాయకత్వం వహించిన మహోన్నత వ్యక్తి జయప్రకాశ్ నారాయణ్.

1902 అక్టోబరు 11న బీహార్‌లోని సితాబ్‌దియారా గ్రామంలో ఒక మధ్యతరగతి రైతు కుటుంబంలో జన్మించిన జయప్రకాశ్ నారాయణ్ తన స్వయంకృషితో ఆదర్శ విద్యార్థిగా పేరుగడించాడు. తండ్రి హర్సుదయాల్‌బాబు, తల్లి ఫూల్‌గామి. తన 17వ ఏటనే పాట్నాలో ప్రసిద్ధి న్యాయవాది, ప్రముఖ కాంగ్రెస్ నాయకుడు అయిన బ్రజకిషోర్‌బాబు కుమార్తె ప్రభావతిని వివాహం చేసుకున్నాడు. బ్రజకిషోర్‌బాబు రేజేంద్రప్రసాద్‌కు సన్నిహిత బంధువు.

చిన్నతనంలోనే జాతీయ ఉద్యమంవల్ల ప్రభావితుడైన జయప్రకాశ్ కాలేజీని వదలిపెట్టి జాతీయోద్యమంలోకి దూకి, బ్రిటిష్ విద్యావిధానంలో చదవకూడదని నిర్ణయించుకుని, స్వేచ్ఛా ప్రపంచమానిన అమెరికాకు తన 19వ ఏట వెళ్ళి అక్కడ 7 సంవత్సరాలు వివిధ యూనివర్శిటీలలో వుండి, ఒక ప్రక్క విద్యను ఆర్జించడమేకాక, మరో ప్రక్క సోషలిస్టు భావాలవల్ల, రష్యాబిప్లవంవల్ల చాలా ప్రభావితుడైనాడు. తల్లి అనారోగ్యంవల్ల అమెరికాలో రీసెర్చి చేస్తున్న జయప్రకాశ్ 1929లో స్వదేశం తిరిగివచ్చారు. అమెరికాలో 7 సంవత్సరాలు వుండటంవల్ల అక్కడ ప్రారంభమైన సోషలిస్టు భావాలు, స్వేచ్ఛా పిపాస, ప్రజాస్వామిక విలువలు జయప్రకాశ్ భావిజీవితానికి రూపురేఖలు దిద్దాయి.

స్వదేశం తిరిగిరాగానే జయప్రకాశ్ జీవితం జాతీయోద్యమంతో నెనవేసుకుపోయింది. రాజేంద్రప్రసాద్, సర్దార్‌పటేల్, నెహ్రూ ప్రభావంతో కాంగ్రెస్‌లో అడుగుపెట్టిన జయప్రకాశ్ 1931లో కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అయ్యారు.

మహాత్మాగాంధీవల్ల ఎంతో ప్రభావితుడైనా మరోప్రక్క జయప్రకాశ్ జాతీయోద్యమంలో భాగంగానే సోషలిస్టు భావాలకు రూపకల్పనచేస్తూ, కాంగ్రెస్ సోషలిస్టు పార్టీని 1934లో స్థాపించి, దానికి ప్రధాన కార్యదర్శి అయ్యాడు. 1935లో "సోషలిజం ఎందుకు?" అనే పుస్తకంలో భారతదేశం అభ్యుదయానికి సోషలిజం ప్రాతిపదిక కావాలని స్పష్టం చేశాడు. సోషలిస్టు భావాలు గల ఆచార్య నరేంద్రదేవ, లోహియా ఇంకా మరెందరినో కూడగట్టుకొని, కాంగ్రెస్‌లో అతివాద సోషలిస్టు భావాలు పెంపొందించడానికి నిరంతరం కృషిసల్పారు. గాంధీ, సుభాష్ చంద్రబోస్ మధ్య సయోధ్యకు కృషి చేశారు.

1930లో ప్రారంభమైన ఆయన జైలు జీవితం స్వాతంత్ర్యానికి ముందు, మరెన్నోసార్లు సత్యాగ్రహ ఉద్యమాలలో జైలుకు వెళ్లడంద్వారా కొనసాగింది. దియోలీ జైలులో జె.పి. 33 రోజులు ఉపవాసం చేయడం, ఆయనతో 250 మంది రాజకీయ ఖైదీలు ఈ ఉపవాసంలో పాల్గొనడం దేశంలో పెద్ద సంచలనం కలిగించింది.

దేశమాత దాస్యశృంఖలాలను త్రెంచడానికి జైలు కటకటాలు ఆయనను అడ్డుకోలేకపోయాయి. 1942 దీపావళి రోజున హజారీబాగ్ జైలునుండి, జైలుగోడలు దూకి అదృశ్యమైన జయప్రకాశ్, నేపాల్‌లో రామ్‌మనోహర్ లోహియాతో కలసి భారత విప్లవోద్యమానికి కృషి ప్రారంభించి, కాశ్మీర్ వెళుతుండగా అమృత్‌సర్‌లో తిరిగి అరెస్ట్ చేయబడ్డారు. 1946లో జయప్రకాశ్, లోహియా జైలునుంచి విడుదల అయ్యారు. 1947 లో స్వాతంత్ర్య భానోదయ సమయంలో జయప్రకాశ్‌ను కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నుకోవాలని మహాత్మాగాంధీ సూచించారు. నెహ్రూ అనుకూలంగా వున్నా, పటేల్ కూడా పూర్తిగా ఏకీభవిస్తే తప్ప కాంగ్రెస్ అధ్యక్ష పదవి చేపట్టనని జయప్రకాశ్ అందుకు నిరాకరించారు.

1947లో సోషలిస్టు పార్టీని రూపొందించారు. కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయంగా సోషలిస్టు ఉద్యమాన్ని రూపొందించాలన్న ప్రయత్నం పూర్తిగా సఫలం కాలేదు. ఎన్నికలలో సోషలిస్టులు ఘోర పరాజయం పొందారు. అయినా జయప్రకాశ్, లోహియా తమ కృషిని కొనసాగించారు.

గాంధీ మరణానంతరం జయప్రకాశ్ ధృక్పథంలో మౌలికమైన మార్పు వచ్చింది. సోషలిస్టు భావాలు కల జయప్రకాశ్ గాంధీని మితవాదిగా భావించి స్వాతంత్ర్యానికి ముందు ఎన్నోసార్లు విమర్శించారు. స్వాతంత్ర్యానంతర పరిణామాలు జయప్రకాశ్‌ను మహాత్మా గాంధీ భావాలకు విధానాలకు అతి సన్నిహితుడ్ని చేశాయి. ఈ పరిణామంలో ఆయన భార్య ప్రభావతి ప్రభావం కూడా వుంది.

సోషలిస్టు పార్టీ ప్రజా సోషలిస్టు పార్టీగా అవతరించింది. వినోబాభావే ప్రారంభించిన భూదాన ఉద్యమం, సర్వోదయ కార్యక్రమాలు జయప్రకాశ్ భావనరళికి కొత్త రూపం ఇచ్చాయి. పార్టీ రాజకీయాలు పాక్షిక ముఖ రాజకీయాలుగా, అధికార రాజకీయాలుగా దిగజారడాన్ని ముందుగానే గుర్తించిన జయప్రకాశ్ సర్వోదయ ఉద్యమంలో పూర్తి బాధ్యత వహించి జీవనదానం చేసి, వినోబాకు మరింత సన్నిహితుడై, పార్టీ రహిత ప్రజాస్వామ్యంవైపు మొగ్గారు. సర్వోదయ నాయకునిగా దేశ వ్యాప్తంగా భూసంస్కరణల సాధనకు పూనుకున్నారు.

గ్రామ స్వరాజ్య సాధనకు గ్రామ గ్రామాన పర్యటించడమే కాక, బీహార్‌లో నక్సలైట్ అతివాద ఉద్యమానికి ప్రభావితమైన ముసహరి గ్రామంలో 6నెలలు వుండి గ్రామీణ సమస్యల పరిష్కారానికి పూనుకున్నారు.

మరోప్రక్క ప్రపంచవ్యాప్తంగా సంభవిస్తున్న పరిణామాలను జాగ్రత్తగా గమనిస్తూ చైనా, టిబెట్‌ను కబళించడాన్ని, హంగరీలో ప్రజల తిరుగుబాటును రష్యా బారుణంగా అణచివేయడాన్ని, బంగ్లాదేశ్ ఆవిర్భావానికి ప్రజా ఉద్యమాన్ని జయప్రకాశ్ గట్టిగా సమర్థించారు. అదేవిధంగా నాగాలాండ్‌లో శాంతి సాధనకు, చెంబల్ లోయలో బందిపోటు సమస్యా పరిష్కారానికి, కాశ్మీర్‌లో శాంతిసాధనకు ముందుమాటుతో కృషి సల్పారు. వెనువెంటనే పరిష్కారం జరగకపోయినా ప్రభుత్వానికీ-ఉద్యమకారులకు మధ్య వారధిగా జయప్రకాశ్ జరిపిన కృషిలో చివరకు ఆయన సూచించిన విధంగానే ఈ విషయాలలో పరిష్కార మార్గాలు కనుగొనడం జరిగింది. ఇది ఆయన దూరదృష్టికి నిదర్శనం.

పార్టీ రాజకీయాలు అవినీతి-బంధుప్రీతి, అక్రమ పక్షపాతం, పెరుగుతున్న నిరుద్యోగం పట్ల తీవ్ర ఆందోళనచెందిన జయప్రకాశ్ యువశక్తితో కాంగ్రెస్‌కు ఒక ప్రత్యామ్నాయాన్ని రూపొందించాలని వివిధ పక్షాల మధ్య సంఘీభావం సాగించాలని, భారత రాజకీయాలకు క్రొత్తరూపంలో రూపురేఖలు దిద్దాలని, ఎన్నికల సంస్కరణలను సాధించాలని పూనుకొన్నారు. గుజరాత్‌లో, బీహార్‌లో విద్యార్థుల ఆందోళనలు ఆయన కృషికి మరింత రూపం ఇచ్చాయి.

సాంఘిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో సంపూర్ణ విప్లవం కావాలని యువశక్తిని సమీకరించి దేశ భవిష్యత్తుకు రూపురేఖలు దిద్దాలని జయప్రకాశ్ రాజనీతిజ్ఞునిగా కృషి సల్పారు.

ఇందిరాగాంధి ఎన్నికపై అలహాబాద్ కోర్టు తీర్పు, ప్రజా ఉద్యమం చివరకు 1975 జూన్ 25న ఢిల్లీలో జయప్రకాశ్ అరెస్టుకు, జూన్ 26న దేశవ్యాప్తంగా ఎమర్జన్సీ విధింపుకు, దేశ నాయకుల అరెస్టుకు, దమనకాండకు దారితీసింది. 'వినాశకాలే విపరీత బుద్ధి' అని జయప్రకాశ్ తన అరెస్టు అనంతరం అనడం అనాటి దేశ పరిస్థితికి, ప్రభుత్వ విధానాలకు దర్పణం వంటిది. ఎమర్జన్సీ కాలంలో జయప్రకాశ్ జైలు జీవితం ఆయన ఆరోగ్య పరిస్థితిని పూర్తిగా దిగజార్చింది. దేశంలో సంభవించిన దయనీయ పరిణామాలు, నియంతృత్వ పోకడలు ఆయనకు తీవ్ర క్షోభను కలుగజేశాయి.

జయప్రకాశ్ వ్రాసిన 'ప్రిజన్ డైరీ' జాబితాలో సంభవిస్తున్న విపరీత పరిణామాల పట్ల ఆయన ఆందోళనకు ప్రతిబింబం.

ఎంత అనారోగ్యంగా వున్నా దయాలసినతో, మృత్యువుతో పోరాడుతూ కూడా జయప్రకాశ్ జనతా పార్టీని సక్రమ మార్గంలో పెట్టి నూతన రాజకీయ విలువలను నెలకొల్పడానికి కృషి సల్పారు. అయితే జనతా పార్టీ నాయకులు అధికారం సంక్రమించగానే అహంభావంతో, ప్రజలు తమకిచ్చిన మద్దతును నిలబెట్టుకోలేకపోయారు.

ఈ విధంగా జనతా ప్రయోగం బాలారిష్టానికే గురైనా, జయప్రకాశ్ చేసిన ప్రయత్నం భారత రాజకీయ రంగంలో విప్లవాత్మక మార్పులకు దారితీసి 10 సంవత్సరాల అనంతరం నేషనల్ ఫ్రంట్ అధికారంలోకి రావడానికి నాంది ప్రస్తావన చేసింది.

ఏ అధికారంలో లేకుండా ప్రజా పోరాటాలలో జె.పి.గా చోటు చేసుకున్న జయప్రకాశ్ తన నైతిక శక్తితో, అవకాశవాద రాజకీయాలను ప్రజా రాజకీయాలుగా, ప్రభుత్వాన్ని జనశక్తికి లోబడి వుండేటట్లుగా, యువశక్తిని మేల్కొల్పి నవసమాజ నిర్మాణానికి నడుం కట్టాలని జె.పి. పిలుపునిచ్చారు.

ప్రజల స్వేచ్ఛా, స్వాతంత్ర్యాల పరిరక్షణకై జీవితం అర్పించిన లోక్‌నాయక్ జయప్రకాశ్ నారాయణ్ 1979 అక్టోబర్ 8న మరణించడంతో భారత జాతి చరిత్రలో ఒక అధ్యాయం ముగిసిందని చెప్పవచ్చు.

ప్రతి వ్యక్తి చైతన్యవంతమైన పౌరునిగా వ్యవహరించినప్పుడే ప్రజాస్వామ్యానికి, స్వేచ్ఛకు, మానవ విలువలకు అవకాశం వుంది. ప్రభుత్వాల కంటే, వ్యవస్థల కంటే కోట్లాది ప్రజల ఉనికి గౌరవం గొప్పది. ఇదే జె.పి. జీవిత సందేశం.

-జి. నియంత

కార్యదర్శిగా 'డెస్క్ టాప్'

మానవ మస్తిష్కం ఒక స్థాయిలో ఎదగడం ప్రారంభించి, ఆలోచనా తరంగాలు విచడం ఆరంభించినాయో, ఆనాటినుంచి శాస్త్ర విజ్ఞానం అంచెలంచెలుగా వికసిస్తూ ముందడుగు వేస్తూనే వుంది. ఏ ఒక్క స్థాయిలోనూ మానవుడికి తృప్తి కలగదు. సృష్టిలో ప్రతి ఒక్క జీవాణువు పరిణామం చెందవలసిందే. ఈ శతాబ్దంలో శాస్త్ర విజ్ఞాన ఫలితాలు మానవుని జీవన చరిత్రలో అతి గొప్ప మలుపును సృష్టించినాయి. ఇటీవలి శాస్త్ర పరిశోధనలలో 'డెస్క్ టాప్' అతి ప్రాముఖ్యమైనదిగా చెప్పబడుతుంది.

ఇది ఒక టేబిల్‌మీద ఉంచేంత చిన్న ఆకారం గలది. చిన్న సైజులో వున్నప్పటికీ వివరిత స్థాయిలోనే మానవుడికి ఉపయోగపడుతుంది. ముఖ్యంగా ఆఫీసులలో పర్సనల్ సెక్రటరీ, ప్రైవేట్ సెక్రటరీ అమాంబాపతు వ్యంతమనుషులని పించుకునేవారిని కూడా దూరంగా వుంచి 'డెస్క్ టాప్'తో అన్ని పనులూ సమర్థవంతంగా చేయించుకోవచ్చు. ముందు కాలహరణం జరగదు. జరగవలసిన పని అనుకున్న టైమ్‌లో జరిగితీరవలసిందే. దీని ఎడమవైపు ఒక టెలిఫోను అమర్చి వుంటుంది. ఇది మనకు వచ్చిన కాల్స్‌ను రిసీవ్ చేసుకొని వివరాలను రికార్డు చేసుకుంటుంది; వందల నంఖ్యలో టెలిఫోను నెంబర్లను జ్ఞాపకం వుంచుకొని మనకు సాయపడుతుంది. కాల్ రాగానే, రిమోట్ కంట్రోల్ ద్వారా రిసీవర్ ఎత్తకుండానే మాట్లాడుకోవచ్చు. మన పరోక్షంలో వచ్చిన కాల్స్ అన్నింటి వివరాలు తు.చ తప్పక మనకు అప్పజెప్పుతుంది. మనం ముందుగా ఏవైనా హింట్స్ ఇస్తే, వాటిని అమలుపరుస్తుంది. ఇక, దీని మధ్యభాగంలో కాలిక్యులేటరు, టేపురికార్డరు, వీడియో వుంటాయి. ఇవన్నీ రిమోట్ కంట్రోల్‌తోనే పనిచేసి మనకు సహజంగా సంబంధించే అదుర్దాను, కంగారును పోగొట్టి ప్రశాంతంగా మనలను కార్యనిర్వహణలోకి ముందుకు తీసుకువెడతాయి. ఇక కుడివైపున ఒక పోర్టబుల్ టైప్ మిషన్ వుంటుంది. మనం ఎంత స్పీడ్‌గా డిక్టేట్ చేసినా, అది దానంతట అదే మరింత స్పీడ్‌గా టైపు చేస్తుంది. ఏ ఒక్క చిన్న తప్పు లేకుండా, ఎంతో అందంగా టైపు చేసి ఎన్ని కాపీలు కావాలంటే అన్ని కాపీలను అందిస్తుంది. ఇన్ని సౌకర్యాలు ఉండగలగడమే కాదు. తయారీలో ఎంతో కృషి, అకుంఠిత దీక్ష చూపడంతో విద్యుచ్ఛక్తి చాలా తక్కువ స్థాయిలో అంటే సుమారు అరవై వాట్స్ ఖర్చు అవుతుంది. మనలు చకచకా అవుతాయి.

-శ్రీ హనన్య

గాంధీభవన్‌లోనూ రక్షణలేదు

రాష్ట్ర రాజధాని నగరంలో శాంతి భద్రతల పరిస్థితి నానాటికి క్షీణించి నగర ప్రజలకు ఆందోళన కలిగిస్తున్నది. శాసనసభ్యుల వసతి గృహాలవద్దనే, శాసనసభ్యులపై దౌర్జన్యాలు జరుగటం గతంలో ఎప్పుడూ వినలేదు. నగరానికి చెందిన కాంగ్రెస్ (ఐ) మహిళా శాసనసభ్యురాలు శ్రీమతి మేరీ రవీంద్రనాథ్ గాంధీ భవన్‌లో కాంగ్రెస్ (ఐ) నాయకులే తనను రౌడీలతో కొట్టించారని వాపోతున్నారు. మరి పోలీశాఖను కూడా నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి గారు పరిస్థితి 'చేయి' దాటిపోతున్నా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించటం సమంజసంగాలేదు.

జి. ఆర్కె,
హైదరాబాద్.

గ్రామోదయపథకం వయస్సు పెంచాలి!

గ్రామోదయ పథకం అభ్యర్థుల వయస్సు పరిమితి 18-35 సం.ములు నిర్ణయించారు. కాని దానివలన ఎవరికి ప్రయోజనం లేకుండా పోయింది. 45 సం.లోపు వారికి విద్యార్హత కలిగియున్న వారికి అవకాశము కల్పించవలెను. ఈ వయస్సులో వున్న నిరుద్యోగులుఎంతో మంది వున్నారు. వెంటనే గడువు పొడిగించి, ప్రయోజనం చేకూర్చవలెనని కోరుచున్నాము.

కె. వి. ప్రసాద్‌రావు
కందుకూరు

శానిటరీ ఇన్‌స్పెక్టర్స్ సమస్యలు

కృష్ణాజిల్లాలోశానిటరీ ఇన్‌స్పెక్టర్స్ మరియు మల్టిపర్పస్ హెల్త్ వర్కర్స్ ట్రయినీస్ హెల్త్ అసిస్టెంట్ పోస్టుల భర్తీ కొరకై కనరాని పాట్లకు లోనవుతున్నారు. సుమారుగా 6 నెలల క్రిందట డి. ఎమ్. అండ్ హెచ్. ఓ. వారు తమ పరిధిలోకి హెల్త్ అసిస్టెంట్ ఖాళీ పోస్టులు నియామకం కొరకై ఎంప్లాయిమెం

ఆంధ్రప్రదేశ్ రైతుకూలీసంఘం ఆధ్వర్యంలో ఇటీవల నిర్మల్ పట్టణంలో ఊరేగింపు జరిపిన రైతులు, ప్రదర్శన అనంతరం ఆర్.డి.ఓ.కు వినతిపత్రం సమర్పించారు.

వ్యవసాయకూలీలసంక్షేమం పట్టనిప్రభుత్వాలు

నిర్మల్, అక్టోబర్ 12:

రాష్ట్రంలో ఇందిరా కాంగ్రెస్, కేంద్రంలో నేషనల్ ఫ్రంటు ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 10 నెలలు కావస్తున్నా ప్రజలప్రాథమిక సమస్యలు కనీసం తీవ్రంగా ఎదుర్కొంటున్న సమస్యలలో ఒక్కటి కూడా పరిష్కరించలేదని ఆంధ్రప్రదేశ్ రైతు-కూలీ సంఘం రాష్ట్రప్రధాన కార్యదర్శి వేములవల్లి వెంకట్రామయ్య విమర్శించారు. గతంలో అంతో ఇంతో అమలుజరిగిన సంక్షేమ పథకాలు కూడా వరుసగా రద్దు చేయబడుతూ ప్రజావ్యతిరేక విధానాలు చేపట్టటం జరిగినదని విమర్శించారు.

వ్యవసాయ కార్మికులకు పనిగంటలు, పనిభద్రత, సెలవులు, ప్రావిడెంట్ ఫండ్, వృద్ధాప్య పెన్షన్, గర్భిణీస్త్రీలకు ప్రసూతి సెలవులు మొదలగు హక్కులతో కూడిన సమగ్రకేంద్రచట్టం చేయాలని దీని అమలుకు తగిన యంత్రాంగం ఏర్పరచాలని అనేక సంవత్సరాల నుండి వ్యవసాయ కార్మికసంఘాలు రైతుకూలీ సంఘాలు వామపక్ష పార్టీలు ఆందోళన చేస్తున్నప్పటికి కాని ఇంత వరకు చట్టం చేయకపోవడం పట్ల నిశితంగా విమర్శించారు.

రాష్ట్రంలో భూసంస్కరణలు హాస్యాస్పదంగా తయారయ్యాయని, 1973లో రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించిన భూపరిమితి చట్టం, అమలుచేయబడలేదని, ఈ చట్టానికి అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చి 8 సం. దాటినప్పటికీ యింత వరకు సవరించబడలేదని వేములవల్లి అన్నారు.

బినామీ భూములేకాక వేలాది ఎకరాలు ప్రభుత్వభూములు కూడా నేటికి భూస్వాముల ఆధీనంలో ఉన్నట్లు, ఆదిలాబాద్ జిల్లాలో కడెం నారాయణరెడ్డే దీనికి ఉదాహరణగా తీసుకోండని తెలిపారు.

గిరిజనులు పేదప్రజలు గత 10, 15 సంవత్సరముల నుండి సాగుచేసుకొంటున్న ప్రభుత్వభూములకు కూడా ఇంతవరకు పట్టాలివ్వకపోవడంపట్ల నిరసన వ్యక్తం చేస్తూ పట్టాలిచ్చ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

చెమినార్ డ్రగ్స్

చెమినార్ డ్రగ్స్ లిమిటెడ్:

గత మార్చి 31తో ముగిసిన ఏడాదికి 30 శాతం డివిడెండ్ ప్రకటించింది. వార్షిక టర్నోవర్ 30 శాతం పెరిగింది. పన్నులు పోను లాభం 13 శాతం పెరిగింది. ఈ ఏడాది టర్నోవర్ రు. 27 కోట్లు 65 లక్షలు. నికరలాభం రు. 256 లక్షల 53 వేలు.

ఇబుప్రొఫెన్ ఉత్పత్తి 33 శాతం పెరిగింది. అమెరికన్ మార్కెట్‌కు ఎగుమతులు 30 శాతం పెరిగాయి.

కేరళను 'పేద'రాష్ట్రంగా పరిగణించాలి

న్యూఢిల్లీ, అక్టోబరు 12:

గాడ్గిల్ సూత్రంలో ఎటువంటి సవరణలు తెచ్చినప్పటికీ కేంద్రసహాయం అందించే విషయంలో కేరళను బీద రాష్ట్రంగా పరిగణించాలని కేరళ ముఖ్యమంత్రి శ్రీ ఇ.కె.నయనార్ అన్నారు. దురదృష్టవశాత్తు ప్రణాళికా సంఘం సూచించిన ప్రత్యామ్నాయ పద్ధతులేమీ ఈ విషయంలో ఎటువంటి ఫలితాన్ని చూపించలేదని ఆయన జాతీయాభివృద్ధి మండలి సమావేశంలో మాట్లాడుతూ అన్నారు.

గాడ్గిల్ సూత్రం ప్రకారం ప్రత్యేక ప్రాంతీయ పథకాలకోసం నిధులను కేటాయించాలన్న నిర్ణయంపై శ్రీ నయనార్ హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రాలవారీగా నిరుద్యోగ సమస్యను పరిష్కరించేందుకు కేంద్రం అందించే సహాయంలో 5 శాతం ప్రత్యేకించాలని ఆయన సూచించారు. గల్ఫ్ నుంచి వచ్చిన శరణార్థులను పునరావాస సౌకర్యాలు, జనాభా పెరుగుదల, అవసరమయినంత స్థలం లభించకపోవడం వంటి వాటిని ప్రత్యేక సమస్యల జాబితాలోకి చేర్చాలని ఆయన కోరారు.

కేంద్రపాలితప్రాంతాలకు అదనపు నిధులు

రాష్ట్రాలతో సమానంగా కేంద్రపాలిత ప్రాంతాలకు సహాయం అందించడంవల్ల అవి ఎటువంటి లాభాలు పొందలేక పోతున్నాయని పాండిచ్చేరి ముఖ్యమంత్రి శ్రీ డి. రామచంద్రన్ అన్నారు. పాండిచ్చేరికి పూర్తి రాష్ట్ర హోదా కల్పించకపోయినట్లయితే కన్సైన్‌మెంట్ టాక్స్‌ను ప్రవేశపెట్టాలన్న అంతర్‌రాష్ట్ర మండలి నిర్ణయం పాండిచ్చేరి అమ్మకపు పన్ను రెవెన్యూ నష్టాలకు దారితీస్తుందని ఆయన చెప్పారు. అదనపు కరువుభత్యం, బోనస్ చెల్లింపులు వాటివాటికోసం అదనంగా కేంద్రం మరింత ఆర్థిక మద్దతును ప్రకటించాలని శ్రీ రామచంద్రన్ కోరారు.

జమ్ము-కాశ్మీర్‌కు ప్రత్యేక సహాయం

పోలీసులు, శాంతిభద్రతల పరిస్థితి, పునరావాస సౌకర్యాలు వంటి చర్యలకు విపరీతంగా ఖర్చు చేయవలసి వస్తున్న దృష్ట్యా కేంద్రం రాష్ట్రానికి ప్రత్యేకంగా సహాయం చేయాలని జమ్ము-కాశ్మీర్ గవర్నర్ శ్రీ గిరిష్ సక్సేనా కోరారు. గురువారం జాతీయాభివృద్ధి మండలి సమావేశంలో మాట్లాడుతూ శ్రీ సక్సేనా రాష్ట్రప్రజలకు కేంద్రం నుంచి అవసరమయిన ఆర్థిక రాజకీయ మద్దతు ఎల్లప్పుడూ లభిస్తుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

రాష్ట్రాలకుమరింతసహాయం

రాష్ట్రాలకు కేంద్రం అందించే సహాయం మొత్తం మీద చెప్పుకోదగినంత పెరుగుదల ఉండాలని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబసు డిమాండ్ చేశారు. గురువారం జాతీయఅభివృద్ధి మండలి సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ బసు కేంద్రం అందించే సహాయంలో ఋణశాతం 70 నుంచి 50కి తగ్గించాలని కోరారు. ఏడవ ప్రణాళికాకాలంలో ప్రతి ఏడాది కేంద్రం నుండి రాష్ట్రాలు 30 శాతం సహాయాన్ని మాత్రమే పొందగలిగాయని ఆయన చెప్పారు.

రాష్ట్రాలకు 50 శాతం ఋణాలను, 50 శాతం గ్రాంట్లను కల్పించే విధానాన్ని అవలంభించాలని ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ బిజుపట్నాయక్ విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రాలకు కేంద్రంనహాయం అందించే విషయంలో జనాభాకు ప్రాధాన్యత ఇవ్వకపోవడాన్ని రాష్ట్రప్రభుత్వం అంగీకరిస్తుందని, అయితే సహాయం అందించేందుకు ప్రాంతాలకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వడాన్ని మాత్రం వ్యతిరేకిస్తుందని పంజాబ్ గవర్నర్ శ్రీ వీరేంద్రవర్మ అన్నారు. జాతీయాభివృద్ధి మండలి సమావేశంలో మాట్లాడుతూ శ్రీ వర్మ పనిభూమి పథకానికి, చిన్న కుటుంబానికి మధ్య ముడిపెడుతూ ఒక పథకాన్ని రూపొందించాలని అన్నారు. జనాభా ప్రాధాన్యతను 60 శాతం నుంచి 50 శాతానికి తగ్గిస్తూ గాడ్గిల్ సూత్రాన్ని సవరించాలని ఆయన సూచించారు. ప్రత్యేకించి ఒక ప్రాంతానికి ప్రాధాన్యమిచ్చే విధానం మాత్రం ఉండకూడదన్ని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రత్యేక సమస్యల కోసం కేంద్రం సహాయంలో కేటాయించే మొత్తాన్ని 5 శాతం నుంచి 15 శాతానికి పెంచాలని ఆయన సూచించారు.

రాష్ట్రాలపై ఋణభారాన్ని తగ్గించాలంటే రాష్ట్రాలకు ఇచ్చే గ్రాంట్లను 30 శాతం నుంచి 50 శాతానికి పెంచాలని ఆయన అన్నారు. ప్రస్తుత శాంతిభద్రతల పరిస్థితి దృష్ట్యా పనిభూమి పథకం పంజాబ్‌లోని యువకులపై ఎటువంటి ప్రభావం చూపడంలేదని ఆయన చెప్పారు. రాష్ట్రంలో అదనపు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆయన కోరారు.

పనికి హక్కు పథకాన్ని త్వరలో అమలుపరచాలని తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎం.కరుణానిధి సూచించారు. తద్వారా వరదలు, అధికవర్షపాతం ఉన్నప్పుడు కాలువలలోని నీటిని ఇంటర్-బేసిన్‌లలోకి సరఫరా చేసేందుకు వీలుగా నేషనల్ గ్రిడ్‌ను నెలకొల్పేందుకు అవకాశం కలుగుతుందని ఆయన అన్నారు. ఈ పథకాన్ని అమలుపరచడంవల్ల జాతీయసమగ్రత పెంపొందడమేగాక, వ్యవసాయ ఉత్పత్తి, ఉద్యోగావకాశాలు, పెరుగుతాయనీ, అన్ని రాష్ట్రాలలో మంచి నీటి సమస్యను అధిగమించవచ్చని ఆయన చెప్పారు.

అందరికీ ఉపాధికి బహుముఖవ్యూహం

న్యూఢిల్లీ, అక్టోబరు 12:

పూర్తిస్థాయి ఉపాధికల్పనను ఈ శతాబ్దాంతానికి సాధించే బహుముఖప్రణాళికను ప్రధాని శ్రీ వి.పి.సింగ్ గురువారం ప్రకటించారు. ఇటీవలి గల్ఫ్ సంక్షోభం కారణంగా భారత్ ఎదుర్కొనున్న 'ఆర్థికపోరు'లో త్యాగాలకు సిద్ధం కావలసిందని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు.

జాతీయఅభివృద్ధి మండలి (ఎన్.డి.సి) 42 సమావేశాన్ని ఆయన ప్రారంభించారు. గల్ఫ్ సంక్షోభం కారణంగా ఎదురుకానున్న ఆర్థికసమస్యల తీవ్రత ఊహించజాలనిదని ఆయన అన్నారు. అందువల్ల వాటిని పరిష్కరించుకోడానికి చర్యలు తీసుకొనేటప్పుడు ప్రజల విశ్వాసం పొందాలని వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ప్రధాని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

ఈ విషయాన్ని వీలైనంత చిన్న అంశంగా త్రోసివేయజాలమని ఆయన చెప్పారు. ఒక బ్యారెల్ ముడిచమురుపై పెరిగే ఒక డాలర్ ధర భారత్ దిగుమతి బిల్లులో రు. 400 కోట్ల పెరుగుదలకు కారణమవుతుందని ఆయన వివరించారు. ప్రస్తుత చమురు ధరల ప్రకారం దాని దిగుమతికి భారత్ రు.5000 కోట్లు ఖర్చు పెడుతోందని ఆయన పెల్లడించారు.

ద్రవ్యపరమైన నియంత్రణ అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు. ఆర్థిక పరంగా తీసుకొనే చర్యలు ప్రాధాన్యత రంగాల అభివృద్ధికి ఆటంకం కాకుండా చూడవలసిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. కేంద్రం రాష్ట్రాలకు అందిస్తున్న సాయంపై గాడ్గిల్-ఫార్ములా చెప్పిన అంశాలకు, పనిపాక్కుకు సంబంధించిన ??శఅంశాలను చర్చించడానికి గురువారం ఎన్.డి.సి. సమావేశమైంది.

గల్ఫ్ సంక్షోభం కారణంగా ఉత్పన్నమైన సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రుల సూచనలను ప్రధాని శ్రీ వి.పి.సింగ్ కోరారు. బయటి సంఘటనల కారణంగా ఈ పరిస్థితి ఏర్పడిందని, ప్రభుత్వ విధానాలకు వీటితో ఎటువంటి సంబంధం లేదని ఆయన వివరించారు.

పరిమితమైన వనరులతో ఉపాధి కల్పించవలసిన అవసరాన్ని ప్రధాని శ్రీ వి.పి. సింగ్ నొక్కి వక్కాణించారు. 1990-91 ఆరంభంలో దేశంలో నిరుద్యోగుల సంఖ్య రెండుకోట్ల 80 లక్షలుండగా ఈ దశాబ్దాంతానికి వీరి సంఖ్య మరో 7 కోట్ల 80 లక్షల మంది తోడవుతారని ఆయన వివరించారు. అందువల్ల వచ్చే పది సంవత్సరాల్లో సాలీనా 10.6 మిలియన్ల కొత్త ఉపాధిఅవకాశాలు కల్పించవలసి ఉంటుందని ఆయన చెప్పారు.

పూర్తి స్థాయి ఉపాధికల్పనను సాధించడానికి వ్యవసాయరంగాన్ని పారిశ్రామికంగా మార్చుకోవలసి ఉందని ఆయన వివరించారు. ఇది అభివృద్ధికి తగు మద్దతునియడమేకాక వ్యవసాయేతర కార్యకలాపాలకు విధాయక నిర్ణయాలలో స్థానం కల్పించడానికి దోహదం చేస్తుందని అన్నారు. అంతేకాక చిన్న, విశేంద్రీకృత ఉత్పాదక సంస్థలను నెలకొల్పడానికి ఉపయోగకారి అవుతుందని కూడా ఆయన చెప్పారు.

ఈ బహుముఖ వ్యూహంలో పెద్దతరహా ప్రాజెక్టుల నిర్మాణానికి, సామాజిక వ్యవస్థ పటిష్టతకు-విస్తరణకు, పల్లెప్రాంతాలలో విద్య, ఆరోగ్య సేవల విస్తృతికి అవకాశం ఏర్పడుతుంది. ప్రతిపాదించిన 'పనిపాక్కు' విషయంలో సకారణమైన అంక్షలు ఉండాలని ఆయన సూచించారు. పనిపాక్కుపై వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులను వలహాలు ఇవ్వవలసిందిగా ఆయన కోరారు.

కేంద్రప్రభుత్వ ఉద్యోగాలసంఖ్య పరిమితమే అని చెబుతూ నిపుణులు, విద్యావంతులు అయిన యువకులకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించిన అంశాన్ని ఆయన ఈ సందర్భంగా ప్రస్తావించారు.

బెనజీర్ పోటీకై అమెరికా యత్నం

వాషింగ్టన్, అక్టోబరు 12:

అక్టోబర్ 24న జరిగే జాతీయ ఎన్నికలలో పోటీచేయడానికి శ్రీమతి బెనజీర్ భుట్టోను అనర్హురాలిగా చేసేందుకు జరుగుతున్న ప్రయత్నాలను నిరసించుకోవాలని బుష్ ప్రభుత్వం పాకిస్తాన్‌లోని తాత్కాలిక ప్రభుత్వానికి ఒక సలహా ఇస్తూ వర్తమానం పంపినట్లు తెలుస్తోంది.

మంగళవారం నాడు ఇక్కడ పాకిస్తాన్ విదేశాంగ మంత్రి శ్రీ షహబ్జాదా యాకూబ్ ఖాన్‌తో 45 నిమిషాల పాటు జరిగిన సమావేశంలో విదేశాంగ శాఖ కార్యదర్శి శ్రీ జేమ్స్ బేకర్ పాకిస్తాన్‌లో ప్రజాస్వామ్యం నెలకొల్పాలనే అమెరికా కృతనిశ్చయాన్ని పునరుద్ఘాటించారు. అక్కడ జరిగే ఎన్నికలు స్వేచ్ఛగా, న్యాయంగా పోటీచేసేందుకు ఎవరినైనా అనుకూలించేవిగా ఉండగల వన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తంచేశారు.

ఎన్నికల్లో పోటీకి ఎవరినైనా అనుమతించాలని శ్రీ బేకర్ స్పష్టంచేయడం 37 సంవత్సరాల వయస్సు గల మాజీ ప్రధానిని రాజకీయాల నుంచి బహిష్కరించడం అమెరికాకు ఇష్టం లేదనడానికి స్పష్టమైన ఉదాహరణ అని పరిశీలకులు భావిస్తున్నారు.

శ్రీమతి భుట్టో తన పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ అభ్యర్థుల తరపున ప్రచారం చేయకుండా ఆటంకం కల్పిస్తూ ఆమెను వేధిస్తున్నట్లు వచ్చిన వార్తలపై వ్యాఖ్యానించడానికి విదేశాంగశాఖ ప్రతినిధి మార్గరెట్ టుట్వీలర్ నిరాకరించారు. ఆదేశాలు ప్రజాస్వామ్యం ప్రజ్వలింపజేయడంలో అమెరికా ప్రాముఖ్యత గురించి అవిదేశాంగ మంత్రికి శ్రీ బేకర్ తెలియజేశారని ఆమె తెలిపారు. "మా ఆందోళనలు వ్యక్తం చేశాం" అని మరో ప్రశ్నకు సమాధానంగా శ్రీమతి టుట్వీలర్ అన్నారు.

ఈఏడాదికిగాను ఇస్లామాబాద్‌కు కేటాయించిన 564 మిలియన్ డాలర్ల అమెరికా సహాయాన్ని పాకిస్తాన్‌లో ఎన్నికలు జరిగే వరకు అమెరికా ప్రభుత్వం నిలిపివేస్తుందా అని అడగ్గా ఈవిషయం ఎన్నాళ్లు పరిశీలనలో ఉంటుందో ప్రభుత్వం ఒక తేదీ ఇవ్వవుండదని తాను విశ్వసిస్తున్నట్లు ఆమె తెలిపారు.

పాకిస్తాన్‌లో ఎన్నికలకు అమెరికా ప్రభుత్వం పరిశీలకులను పంపకపోయినప్పటికీ మాజీ అధ్యక్షుడు శ్రీ వాల్టర్ మండలె నాయకత్వంలోని నేషనల్ డెమొక్రాటిక్ ఇన్‌స్టిట్యూట్ ఒక ప్రతినిధి బృందాన్ని పంపాలని ప్రతిపాదించింది. ఇదిలా ఉండగా పాకిస్తాన్‌లో స్వేచ్ఛాయుత న్యాయమైన ఎన్నికలు జరగడానికి ఆదేశానికి అందించాల్సిన సహాయానికి లంకె పెట్టాలని పార్లమెంటులో ఒక బలమైన వర్గం ప్రభుత్వంనుండి హామీ కోరింది.

దేవనగరువాసులకు గృహాలు నిర్మించండి

నంద్యాల, అక్టోబర్ 12:

పక్కా ఇళ్ల నిర్మాణం కొరకు నంద్యాలలోని దేవనగరు, వెంకటాచలం కాలనీలకు చెందిన దాదాపు వెయ్యి మంది చెనుకబడిన తరగతులకుచెందిన వారు ఒక్కొక్కరు రు. 361లు ప్రభుత్వానికి చెల్లించి రెండు సంవత్సరాలు జరిగినా ఇంతవరకు గృహనిర్మాణం చేపట్టలేదని, దేవనగరు కాలనీవాసి చింతవెంకటయ్య పత్రికా ప్రకటనలో తెలిపారు.

ప్రభుత్వం పక్కా ఇళ్ళు నిర్మిస్తుందనే ఆశతో పేదవర్గాల ప్రజలు ఎంతో కష్టపడి ఒక్కొక్క ఇంటికి రు.361లు వంతున డబ్బు చెల్లించడం జరిగిందని కాని ఇంతవరకు ఇండ్లస్థలాల పట్టాలైతే ప్రభుత్వం ఇచ్చిందికాని, గృహనిర్మాణం మాత్రం చేపట్టకపోవడంవలన పూరిపాకలు వేసుకున్నవారు వానకు నానుతూ, ఎండకు ఎండుతూ ఉన్నామని ఈ విషయంలో పార్లమెంటు సభ్యుడు శ్రీ బొజ్జావెంకటరెడ్డి, శాసనసభ్యుడు శ్రీ వి.రామనాథరెడ్డి పురపాలకసంఘాధ్యక్షుడు డాక్టర్ మాన్‌లు ప్రభుత్వంపై ఒత్తిడిచేసి వెంటనే పక్కా గృహాలు నిర్మించాలని వెంకటయ్య కోరారు.

ఆకాశవాణి శనివారం 13-10-90

హైదరాబాద్ 'ఎ'

ఉ.	5.55	వందేమాతరం, మంగళధ్వని, దేశభక్తి గేయం
	6.10	భక్తిరంజని
	6.30	జ్యోతిషం
	7.00	ఈనాటిప్రసారవిశేషాలు
	7.15	ఉదయతరంగిణి
	7.45	ప్రసారతరంగిణి
	8.30	ఎన్.సుమతి-వీణావాద్యం
మ.	2.10	విజయరాఘవరావు-వేణుగానం
రా.	8.00	ఎం.ఎస్.సుబ్బులక్ష్మి గాత్రసంగీతం
	9.30	జాతీయసంగీత కార్యక్రమం
	11.10	వాతావరణసూచన

హైదరాబాద్ 'బి'

ఉ.	6.30	వందేమాతరం మంగళధ్వని
	7.45	ఎం.జానకీభద్రవాళి-కర్నాటకగాత్రసంగీతం
	8.00	యువవాణి(తెలుగు)
	9.15	సుగమ్‌సంగీత్
మ.	1.30	రైల్వేసమాచారం శాస్త్రీయసంగీతం
సా.	6.45	కె.వాటర్‌శర్మ-వయోలిన్
	7.45	జె.వంశీకుమార్-లలితసంగీతం
రా.	8.30	రయీస్‌ఖాన్-సితార్‌వాద్యం
	9.30	రైల్వేసమాచారం, నయీరంగ్-ఉర్దూ కార్యక్రమాలు
	10.30	వాతావరణసూచన

ఆదోనిఎం.ఎల్.ఎ.పై దాడి

ఆదోని, అక్టోబర్ 12:

ప్రభుత్వ ఆస్పత్రి డాక్టర్లను, రెవిన్యూ అధికారులను, పోలీసు అధికారులను బెదరిస్తూ, వారు తమ మాటే వినాలని, ఆస్పత్రులను, రెవిన్యూ, పోలీసు విభాగాలను కాంగ్రెస్ పార్టీ భాగాలుగా స్థానిక ఎం.ఎల్.ఏ. మార్చివేసినట్లు ఆదోని టి.ఎన్.టి.యు.సి. అధ్యక్షులు శ్రీ ఆర్.ఎం.మరేగౌడు ఆరోపించారు. ఎం.ఎల్.ఎ. అధికారదుర్వినియోగానికి పాల్పడుతున్నారని గ్రామకక్షలు కాంగ్రెస్ పార్టీ ప్రచారసాధనంగా ఎం.ఎల్.ఎ. వాడుకొంటున్నట్లు ఆయన ఆరోపించారు. తమ మాటవినని ఎస్.ఐ.లపై జిల్లా ఎస్.పి.కి పిర్యాదు చేస్తూ ఎస్.ఐ.లను బెదిరించడం జరుగుతుందని స్టేషన్‌కు ఎవరువచ్చినా ఎం.ఎల్.ఎ. దగ్గరకు పొండి అని ఎస్.ఐ చెప్తుతున్నాడని కౌతాళంలో పోలీసుస్టేషన్ ఉన్నాలేనట్లే అని శ్రీ మరేగౌడు అన్నారు.

కౌతాళంలో సూగప్ప అనే రైతు పొలంలో జబర్దస్తీగా పంటను కోసుకొనిపోయినా, సూగప్ప అతని కొడుకు ప్రాణాలకు ముప్పు కలిగే అవకాశమున్నా వారికి తగిన రక్షణ లేదని శ్రీ మరేగౌడు అన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రిలో తన మనుష్యులకు చికిత్స చేయలేదని బదిలీ చేయిస్తానని డాక్టర్లను బెదరించినట్లు శ్రీ మరేగౌడు అన్నారు. ఒక వ్యక్తికి ఉద్యోగం ఇప్పిస్తానని రు.5 వేలు శ్రీ మహాయోగి లక్ష్మమ్మ పాండీలో వేయాలని ఎం.ఎల్.ఎ. చెప్పినట్లు లక్ష్మమ్మ దేవాలయానికి ఒక హరిజనుడు స్థలం ఇస్తే అది తన స్వంతమని ఎం.ఎల్.ఎ. అంటున్నారని శ్రీ మరేగౌడు ఆరోపించారు.(కం)

ఆదోనిటి.ఎన్.టి.యు.సి.అధ్యక్షులు మరేగౌడు ఆరోపణలు

వెంచుతున్నారని, గ్రామాల్లో అశాంతి చెలరేగుతోందని ఆయన విలేఖరుల సమావేశంలో అన్నారు.

కౌతాళంలోని బంటకుంట గ్రామ చౌకడిపో వెంకటరెడ్డికి ఇవ్వాలని తాను ఎం.ఎల్.ఎ. ఇంటికి వెళ్లి తెలిపానని కాంగ్రెస్ పార్టీ వారికి ఇవ్వాలని ఆదేశాలున్నట్లు ఆయన చెప్పారని శ్రీ గౌడు అన్నారు.

కౌతాళం పోలీసుస్టేషన్‌లో పిర్యాదు చేయబోతే ముద్దాయి ఎవరిమనిషి అని కనుక్కొని అతను కాంగ్రెస్ పార్టీ మనిషి అయితే ఎం.ఎల్.ఎ.తో పోను చేయించండి పిర్యాదు తీసుకొంటాను అని ఎస్.ఐ. అన్నట్లు శ్రీ మరేగౌడు తెలిపారు. కౌతాళం పోలీసుస్టేషన్ కాంగ్రె

నంద్యాల-ఆత్మకూరురోడ్డు నిర్మాణంచేపట్టండి

నంద్యాల, అక్టోబర్ 12:

నంద్యాల-ఆత్మకూరు రోడ్డు నిర్మాణంకు సంబంధించి 16 లక్షల రూపాయలు మంజూరైందని రోడ్డు నిర్మాణంకు సంబందించి పెండర్లు కూడా పిలిపామని రహదారులు భవనములశాఖ నంద్యాల డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గతంలో ప్రకటించారని కాని రోడ్డు నిర్మాణం యింత వరకు చేపట్టలేదని బండి ఆత్మకూరు మండలప్రజాపరిషత్ అధ్యక్షుడు శ్రీ దేరెడ్డిశివనాగిరెడ్డి తెలిపారు.

రోడ్డు నిర్మాణం చేపట్టలేకపోవడం వలన నంద్యాల నుండి ఆత్మకూరు, శ్రీశైలం వైపు వాహనాలు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొనవలసివస్తున్నదని ఈ విషయంలో వెంటనే తగు చర్యలు గైకొని రోడ్డు నిర్మాణంచే పట్టాలని ఆయన కోరారు.

గత కొన్ని రోజులుగా కురిసిన భారీ వర్షాల వల్ల బండి ఆత్మకూరు మండలంలోని లింగాపురం చెరువుకు గండి పడిందని దీనివలన చెరువులోని నీరంతా వెళ్ళిపోయి దాదాపు 200 ఎకరాలలోని పంట చేతికందకుండా పోయిందని వర్షాలకు గ్రామాలలోని పేద ప్రజానీకంకు చెందిన పూరిగుడిసెలు ఇండ్లు కూలిపోయి నిరాశ్రయులయ్యారని వారిని ఆదుకోవడానికి వెంటనే సహాయ చర్యలు చేపట్టాలని వర్షాలకు తెగిపోయిన కొట్టుకుపోయిన రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని శివనాగిరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు.

మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాద్

సూపరింటెండింగ్ ఇంజనీర్‌వారి కార్యాలయం

హెచ్ఎస్ఇపిసర్కిల్, మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాద్

ట్యాంకుబండ్ రోడ్, హైదరాబాద్-ఏ.పి.

నం.13/SE(HSIP)/MCH/J1&J2/90-91-1150 తేదీ:8-10-10-90

1. ఈ దిగువ తెలిపిన పనులకుగాను అర్హులైన మరియు రిజిస్టర్డ్ కంట్రాక్టరు నుండి సీల్డు టెండర్లు సూపరింటెండింగ్ ఇంజనీర్ (హెచ్ఎస్ఐపి) వారిచే ఎంసిహెచ్ ఆఫీస్ సెంట్రల్ కమర్షియల్ కాంప్లెక్స్ భవనం, ట్యాంక్‌బండ్ రోడ్, హైదరాబాద్ వద్దనున్న వారి కార్యాలయం వద్ద 6-11-90 నాడు మ. 3-00 గం.ల వరకు కోరబడి అదే రోజు మ.3-30 గం.లకు తెరువబడును.
2. టెండరు షెడ్యూలు ఖరీదు తిరిగి యివ్వబడదు. మరియు ఎటువంటి ఇతర విషయానికై సర్దుబాటు చేయబడదు.
3. ఏ కారణం తెలుపకుండా ఏదేని లేదా అన్ని టెండర్లు రద్దుచేయుటకు ఈ క్రింది సంతకందారునికి హక్కు రిజర్వు చేసికొన్నారు.
4. అసాధారణంగా తక్కువగానున్న టెండర్లు విషయంలో తగిన విధంగా పనిపూర్తి చేయించుటకుగాను ఎంసిహెచ్ వారు అదనంగా సెక్యూరిటీని వసూలు చేస్తారు.
5. లేబర్ కో ఆపరేటివ్ సొసైటీ విషయంలో వారు తగిన అధికారిచే సొసైటీ యొక్క ఇటీవలి ఆడిట్ రిపోర్ట్ కాపీ దాఖలుచేయవలెను. ఈ నిబంధన సంతృప్తి పరచని పక్షంలో టెండరు షెడ్యూలు జారీచేయబడదు. మరియు షెడ్యూలు ఖరీదు రద్దు పరచబడును.
6. టెండరు షెడ్యూళ్ళకై దరఖాస్తుదారు దాఖలుచేయు సమయంలో టెండరుదారులు ఒకరిజిస్ట్రేషన్ కాపీని జతచేయవలెను.

టెండరు దరఖాస్తుకై ఆఖరు తేది 25-10-90.

షెడ్యూల్లు లభ్యమగు తేది 29-10-90

ఇతర వివరాలను సూపరింటెండెంట్ ఇంజనీర్ (హెచ్ఎస్ఐడి) ఎంసిహెచ్ వారి కార్యాలయ అధికారి నుండి పొందవచ్చును. టెండరు షెడ్యూలు ఖరీదును ప్రతి ఐటం కెదురుగా తెలుపబడిన విధంగా స్టేట్‌బ్యాంకు ఆఫ్ హైదరాబాద్ సిసికాంప్లెక్స్ భవనం ట్యాంకు బండ్‌లోని షెడ్యూల్లు ఖరీదు క్రింద చలానా యొక్క ట్రిప్లికేటు కాపీని దరఖాస్తుతోపాటు షెడ్యూల్లు సరఫరాకై నిర్ణీత సమయంలో జతచేయవలెను. లేనిపక్షంలో దరఖాస్తుతోపాటు చలానా ట్రిప్లికేటు కాపీ కాకుండా అందుకొనబడితే షెడ్యూల్లు సరఫరా చేయబడును.

క్ర. నం. 1	పనిపేరు 2	ధరావత్తు సొమ్ము రూ. 3	టెండరు డాక్యుమెంట్ల ఖరీదు 4	పూర్తికి కాలం 5	అర్హత 6
1.	Laying B.T.Roads at Moosarambagh slum, Ward-16-11, Circle-I, ODA.	2,600	110	one month	Class IV
2.	Laying B.T.Roads at Chandranagar slum ward-17-3, Circle-I, ODA-I.	11,350	110	"	"
3.	Laying B.T.Roads at Mama Bhaktawar Huts slum ward-17-1, Circle-I, ODA-I.	2,750	110	"	"
4.	Laying B.T.Roads at Riyasathnagar slum ward-18-8, Circle-I, ODA-I.	7,320	110	"	"
5.	Laying B.T.Roads at Rangeli KIdki slum ward-18-7, Circle-I, ODA-I.	5,580	110	"	"
6.	Laying B.T.Roads at Tadbun slum ward-19-2, Circle-II, ODA-II.	8,080	110	"	"
7.	Laying B.T.Roads at Misrigunj slum ward-19-2, Circle-II, ODA-II.	5,500	110	"	"
8.	Laying B.T.Roads at Ramnaspura slum ward-19-2, Circle-II, ODA-II.	12,780	110	"	"
9.	Laying B.T.Roads at Sattar Baghslum ward-19-2, Circle-II, ODA-II.	4,000	110	"	"
10.	Laying B.T.Roads at Indiranagar slum ward-19-2, Circle-II, ODA-II.	7,600	110	"	"
11.	Laying B.T.Roads at Sattar Bondalguda slum, ward-19-2, Circle-II, ODA-II.	10,080	110	"	"
12.	Laying B.T.Roads at Gazi Banda slum ward-19-2, Circle-II, ODA-II.	4,480	110	"	"
13.	Laying B.T.Roads at Quazipura Stores slum ward-19-2, Circle-II, ODA-II.	3,400	110	"	"
14.	Laying B.T.Roads at Nandi Musalaiguda slum ward-19-2, Circle-II, ODA-II.	4,170	110	"	"
15.	Laying B.T.Roads at Dargasha Khamooshi slum ward-19-2, Circle-II, ODA-II.	2,840	110	"	"
	Laying B.T.Roads at Old Ambedkar Nagar slum ward-12-1, Circle-VII, ODA-III.	2,860	110	"	"

(సం.)టి.సుబ్రమణ్యం,
సూపరింటెండింగ్ ఇంజనీర్,
హెచ్ఎస్ఇపిసర్కిల్ ఎంసిహెచ్.

దక్షిణ మధ్య రైల్వే

వేలంపాట ప్రకటన

కాచిగుడా గూడ్స్‌షెడ్ మరియు పార్శిల్ ఆఫీస్ వద్ద పడివున్న తీసుకొనబడని వస్తువులు 20-10-90 (ఇరవై అక్టోబర్ వంతొ

ముఖ్యమంత్రికి 'ఆంధ్రపత్రిక' సిబ్బంది మెమొరాండం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 12:

ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ ప్రధానకార్యదర్శి శ్రీ కె.శ్రీనివాసరెడ్డి నాయకత్వంలో ఒక ప్రతినిధి వర్గం ముఖ్యమంత్రి డాక్టర్ మర్రి చెన్నారెడ్డిని కలిసి ఆంధ్రపత్రిక సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను వివరిస్తూ ఒక వినతిపత్రాన్ని సమర్పించింది. అనంతరం కార్మిక మంత్రి శ్రీ చిత్తరంజన్ దాస్‌కుకూడా ఒక వినతిపత్రాన్ని సమర్పించింది. ప్రతినిధివర్గంలో ఆంధ్రపత్రిక ఎంప్లాయీస్ యూనియన్ (విజయవాడ) ప్రధానకార్యదర్శి శ్రీ కె.హరినాథరావు, ఆంధ్రపత్రిక ఎంప్లాయీస్ యూనియన్(హైదరాబాద్)ప్రధానకార్యదర్శి శ్రీ ఎన్.బ్రహ్మజీరావు ఉన్నారు.

'అవిశ్వాసం'పై అసలు మనిషే అదృశ్యం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 12:

ప్రధానప్రతిపక్షం నాయకుడుగా శాసనసభలో రాష్ట్రప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానానికి నోటీసు ఇచ్చిన శ్రీ ఎస్టీ రామారావు నేడు ఆ తీర్మానంపై చర్చను ప్రారంభించకపోవడం అందరినీ ఆశ్చర్యపరచింది. జాతీయప్రంట్ ప్రసీడియం సమావేశంలో పాల్గొనేందుకు శ్రీ రామారావు ఢిల్లీకి వెళ్ళారు. తెలుగుదేశం పార్టీ తరఫున శ్రీ పి.అశోకగజపతిరాజు తీర్మానంపై చర్చను ప్రారంభించారు.

శ్రీ రామారావుతోపాటు తెలుగుదేశంపార్టీ ఉపనాయకుడు శ్రీ కోటగిరి విద్యాధరరావు, శ్రీ చంద్రబాబు నాయుడుకూడా నేడు సభకు హాజరుకాలేదు. ఈ అవిశ్వాసతీర్మానానికి తెలుగుదేశం పార్టీతోపాటు సి.పి.ఎం., బి.జె.పి, ఎం.సి.పి.ఐ, పార్టీలు నోటీసు ఇచ్చాయి.

పాక్ పడవ స్వాధీనం

బొంబాయి, అక్టోబర్ 12:

గత నెలలో గల్ఫ్ తీరప్రాంతంలో దొంగచాటుగా చేపలు వేటాడుతున్న పాకిస్తాన్ 'సభా' పడవను భారత గస్తీ పడవ 'స్వాధీనం చేసుకున్నది. పాకిస్తానికి చెందిన 14 మందిని కస్టడీలోకి తీసుకున్నట్లు కెప్టెన్ యోగేష్ తెలిపారు.

'సద్భావనయాత్ర' సందర్భంగా నగరంలోని సిక్కు, హిందూ దేవాలయాల్లో ప్రార్థనలు జరుపుతున్న పి.సి.సి. అధ్యక్షుడు శ్రీ వి.హనుమంతరావు.

మధ్యంతర ఎన్నికలకు సన్నాహాంగా

విద్యాసంస్థల్లో రిజర్వేషన్లు?

న్యూఢిల్లీ, అక్టోబర్ 12:

అయోధ్య రామాలయ నిర్మాణ ముహూర్తానికి గడువు కేవలం 18రోజుల్లో పడటంతో కేంద్రంలో ప్రధాన పాలకపక్షమైన జనతాదళ్‌లో ఆందోళన ప్రారంభమైంది. కుడి ఎడమల మద్దతుపై ఆధారపడిన మైనారిటీప్రభుత్వం రిజర్వేషన్‌సమస్యపై దాదాపుగా ఏకాకి అయితే కర్ణాటక రాజకీయ సంక్షోభానికి వచ్చేసరికి పూర్తిగా ఏకాకి అయింది. ఈ పరిస్థితిలో రామాలయ నిర్మాణ ముహూర్తం త్రోసుకువస్తున్నది. 12న తేదీలోగా అద్వానీ రథయాత్రను ప్రభుత్వం నిషేధించకపోతే ముస్లింలే కార్యాచరణకు పూనుకోవలసివుంటుందని జమాముస్జిద్ ఇమాం సయ్యద్ అబ్దుల్లా బుఖారీ చేసిన హెచ్చరికకు ఈరోజుతో గడువు తీరిపోయింది. అద్వానీ రథయాత్రపై ఆంక్ష విధించటానికి ప్రభుత్వం రేపోజువరకూ ఎలాంటిచర్యా తీసుకోలేదు. ప్రభుత్వం బి.జె.పి. మద్దతుపైన ఆధారపడివుండటం ఒక్కటే ఇందుకు కారణం కాకపోవచ్చు. రామాలయ నిర్మాణానికి సంబంధించి ప్రభుత్వం ఎలాంటి సైఖరి అవలంభించినా నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వానికి తమ మద్దతుకొనసాగుతుందని బి.జె.పి.నాయకులు పదేపదే స్పష్టం చేశారు. అందువల్ల అద్వానీ రథయాత్రను నిషేధించినంత మాత్రాన ప్రభుత్వం బి.జె.పి. మద్దతులేక పడిపోతుందని భయపడాల్సిన అవసరంలేదు.

అయితే అద్వానీ రథయాత్ర అందరూ అనుకున్నదానికన్నా, ఆఖరికి బి.జె.పి. ఆశించిన దానికన్నా అనేకరెట్లు విజయం సాధించింది. ఇంతవరకూ ఈ రథం పర్యటించిన అన్ని రాష్ట్రాలలోనూ, పట్టణాలలోనూ, పల్లెల్లోనూ ప్రజలు కుప్పలుతెప్పలుగా వచ్చి అద్వానీకి, కాకపోతే ఆయన రథానికి స్వాగతం చెప్పారు. ఆయన సందేశం వినగోరు.తమ సందేశం వినటానికి అనంతంగా వచ్చిన, వస్తున్న ప్రజలంతా బి.జె.పి. వారనుకుంటే పొరపాటే అవుతుందనీ, ప్రజలు పార్టీలకూ, కులాలకూ అతీతంగా ఈ రథయాత్రను జయప్రదంచేసి శ్రీరామునిఎడల తమకుగల భక్తిప్రపత్తులనూ, అభిమాన గౌరవాలనూ వ్యక్తంచేశారనీ శ్రీ అద్వానీయే అన్నారు. బి.జె.పి.పైన అభిమానం లేనివారు సైతం ఈ సత్యాన్ని అంగీకరించకతప్పదు.

శ్రీరాముని పేరిట హైందవులలో స్వాభిమానాన్ని సంఘటితం చేయటంతో అద్వానీ రథయాత్ర జయప్రదమైందన్న విషయంలో అనుమానానికి తావులేదన్న సంఖ్యలో జనం ఈ రథానికి స్వాగతం పలికారు. ఈ దృష్టితోచూస్తే బి.జె.పి.తాను ఆశించిన దానికన్నా ఘనవిజయం సాధించింది. ఇది బి.జె.పి.కి తన శక్తియుక్తుల్లో, వ్యూహరచనలో ఆత్మవిశ్వాసాన్ని కలిగించింది.ఈ పరిస్థితిలో రథయాత్రపై ఆంక్ష విధిస్తే అది ఎలాంటి అనర్థాలకు, కల్లోలాలకు దారితీస్తుందో అన్న భయం ప్రభుత్వానికి కలుగటం సహజం. ఆ భయమే అద్వానీ రథయాత్రపై ఆంక్ష విధించటానికి అడ్డువస్తున్నదని పరిశీలకులు భావిస్తున్నారు.అద్వానీ రథం అనుకున్నప్రకారం అయోధ్యకుచేరితే అందువల్ల ఎలాంటి కల్లోలం చెలరేగుతుందోననే భయం ఎలాగూ వుండనేవుంది.

ఈ పరిస్థితులలో ప్రధాని శ్రీ వి.పి. సింగ్ జనతాదళ్ మూడవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం రాత్రి ఒక విందుచేసి ఆ అవకాశాన్ని పురస్కరించుకొని శ్రీ దేవీలాల్‌ను ఆహ్వానించారు.శ్రీ దేవీలాల్‌తో పాటు పలువురు జనతాదళ్ సీనియర్‌నాయకులు ఆ విందులో పాల్గొన్నారు. వీరంతా రథయాత్ర విషయంలో ఏమి చెయ్యాలనే విషయాన్ని ప్రధానంగా చర్చించినట్లు తెలుస్తున్నది.

అంతకుముందు గురువారం ఉదయం గుజరాత్ ముఖ్యమంత్రి ఏర్పాటుచేసిన అల్పాహారవిందులో పాల్గొన్న పలువురు జనతాదళ్ నాయకులు రథయాత్రను గురించేకాక బి.జె.పి. మద్దతు ఉపసంహరణ కారణంగా మధ్యంతర ఎన్నికలు జరిపించవలసివస్తే అనుసరించదగు వ్యూహాన్ని గురించి కూడా చర్చించినట్లు తెలుస్తున్నది. ఒ. బి.సి.లకు ఉద్యోగాల్లో ప్రకటించిన రిజర్వేషన్లు అజాగళస్తనాలలా వున్నాయనీ, విద్యాసంస్థల్లో రిజర్వేషన్లు ప్రకటించకుండా, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు ప్రకటించినందువల్ల, ఆ రిజర్వేషన్లు ఒ.బి.సి.లకు ఏ విధంగానూ పనికిరావనీ, పనికిరాని రిజర్వేషన్లవల్ల ఒ.బి.సి. ఓటు జనతాదళ్‌కు అనుకూలంగా సంఘటితం అవుతుందనుకోవటం పొరపాటనీ పలువురు నాయకులు అభిప్రాయపడినట్లు తెలుస్తున్నది. అందువల్ల మధ్యంతర ఎన్నికల్లో గెలవాలంటే అంతకుముందే ఒ.బి.సి.లకు విద్యాసంస్థల్లో రిజర్వేషన్లు ప్రకటించాలని ఈ నాయకులు భావిస్తున్నారు.

విద్యాసంస్థల్లో ఒ.బి.సి.ల రిజర్వేషన్‌కు సంబంధించి కొద్దిరోజుల్లోనే ప్రభుత్వం ఒక ప్రకటన చేయవచ్చునీ, అలాంటి ప్రకటన వెలువడిన వెంటనే జనతాదళ్ మధ్యంతరఎన్నికలకు నిర్ణయించిందని భావించవచ్చునీ ఈ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

రిజర్వేషన్లు కొన్నితరువో ఉద్యోగాలకు మాత్రమే వర్తిస్తాయనీ, విద్యాసంస్థలకు వర్తించదనని ఎలేదనే స్పష్టం చేస్తూ ప్రకటనలు చేసిన ప్రధానమంత్రి ఇప్పుడు విద్యాసంస్థల్లో రిజర్వేషన్లను ఎలా ప్రకటించగలరనే సందేహం లేకపోలేదు. అయితే మధ్యంతర ఎన్నికల్లో జనతాదళ్‌కు ఇదే జీవన్మరణసమస్యను తెచ్చిపెట్టగలదనీ, అందువల్ల ఆయన ఈ ప్రకటన చేయటానికి తటపటాయిస్తారని అనుకోవాల్సిన అవసరం లేదనీ అభిజ్ఞవర్గాలు భావిస్తున్నాయి.

ఉద్యోగాల్లో రిజర్వేషన్లవల్లనే యింతకల్లోలం సాగుతుంటే విద్యాసంస్థల్లో సైతం రిజర్వేషన్లు ప్రకటించినందువల్ల ఇంకెంత కల్లోలం సంభవిస్తుందో అని ఆందోళనచెందాల్సిన అవసరంలేదనీ, రెండురకాల రిజర్వేషన్లకూ ఆందోళన చేసేది ఒకేవర్గం కాబట్టి ఆందోళన ఇప్పుడున్నస్థాయిని అధిగమించే అవకాశంలేదనీ జనతాదళ్ వర్గాలుభావిస్తున్నాయి. సువిశాల భారతదేశంలో రిజర్వేషన్లకు వ్యతిరేకంగా జరుగుతున్న ఆందోళన కేవలం పట్టణప్రాంతాలకు మాత్రమే పరిమితమైందనీ, పల్లెసీమల ఓట్లతో జనతాదళ్ విజయం సాధించవచ్చునీ ఈ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

పోలీసువ్యవస్థ నిర్వీర్యం: ఓంకార్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 12:

రాష్ట్రప్రభుత్వం నక్సలైట్లపట్ల వ్యవహరిస్తున్న విధానాలవల్ల శాంతిభద్రతల పరిస్థితి విషయంలో ఏ ఒక్క పోలీసు అధికారి స్వతంత్రంగా నిర్ణయాలు నిర్వహించడంగాని, సాహసించే పరిస్థితిగాని లేకుండాపోయిందని, ప్రభుత్వ శక్తికి సరితూగే విధంగా నక్సలైట్లు తమ శక్తిని పెంచుకునే అవకాశం ప్రభుత్వం కల్పించిందని ఎం.సి.పి.ఐ. సభ్యుడు శ్రీ ఎం.ఓంకార్ శుక్రవారం శాసనసభలో ఆరోపించారు.

రాష్ట్రప్రభుత్వంపై తెలుగుదేశం, బి.జె.పి. సి.పి.ఎం, ఎం.ఇ.పి.ఐ. పార్టీలు ఇచ్చిన అవిశ్వాస తీర్మానంపై జరిగిన చర్చలో శ్రీ ఓంకార్ మాట్లాడుతూ గతంలో ముగ్గురు నక్సలైట్లు కలసిపోతుండేవారని ఇప్పుడు 20 మంది నక్సలైట్లు బిహారంగంగా ఎ.కె.47 ఆయుధాలతో వెళుతున్నారని అన్నారు.

గత 11 నెలలుగా పేదప్రజల వ్యతిరేక క్రుక్కుధాన్ని రాష్ట్రప్రభుత్వం అవలంబిస్తున్నదని, నంజేమ పథకాలకు కోత విధిస్తున్నారని అభివృద్ధి కార్యక్రమాలు మొత్తం కుంటుపడ్డాయని ఏడు కారణాలపై తాము ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానాన్ని ప్రతిపాదిస్తున్నామని ఆయన అన్నారు.

డాక్టర్ చెన్నారెడ్డి మంత్రివర్గం అనీతి మంత్రివర్గం అని ప్రజలలో పలిచిపోయిందని, ఇది ఎందుకు ఉందో ఆత్మపరిశీలన చేసుకోవాలని శ్రీ ఓంకార్ అన్నారు.

మండలవ్యవస్థను రద్దుచేసి పటేల్‌పట్వారీ వ్యవస్థను ఏవిధంగా పునరుద్ధామా అనే ఆలోచన తప్ప మరొక ఆలోచన లేదని అభివృద్ధి కార్యక్రమాలు,మంచినీరు, గృహనిర్మాణం, ఇరిగేషన్ పథకాలకు ఒక్కపైసా కూడా ఖర్చు చేయలేదని ఆయన అన్నారు.

బడుగువర్గాలకు చెందిన అధికారులను చిన్నచూపు చూపుతున్నదని, పాలనా వ్యవస్థలో నిరాశానిస్పృహలు నెలకొని ఉన్నామని, మంత్రివర్గంలో షెడ్యూలు కులాలు, తెగలకు చెందిన వారికి కాబినేట్ మంత్రి హోదా కూడా లభించలేని పరిస్థితి ఉన్నదని ఆయన అన్నారు.

రిజర్వేషన్లకు వ్యతిరేకంగా అమ్రులను ధ్వంసం చేస్తుంటే ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఆయన ప్రశ్నించారు.

కవిత అనల్పం,మృత్యువుకడుఅల్పం!

ఆక్టేవియోపాజ్

న్యూయార్క్, అక్టోబర్ 12:

కవితారచన విరమించడంకన్నా మృత్యువే తనకు సంతోషదాయకమని నోబెల్ బహుమతి పొందిన మెక్సికన్‌కవి ఆక్టేవియో పాజ్ అన్నారు.

ప్రపంచవ్యాప్తంగా తన పర్యటనకు, రాయబారిత్వానికి దారితీసి, నోబెల్‌బహుమతిని సాధించిన కవిత్వ రచనను తాను విరమించబోనని ఆయన అన్నారు. స్వీడన్ నుండి నోబెల్‌బహుమతి వార్త ఫోన్ ద్వారా అందే సమయంలో తాను మన్‌హాటన్ హోటల్‌లో ప్రశాంతంగా నిద్రపోతున్నానని ఆయన అన్నారు.

"నేను చాలా చాలా ఆశ్చర్యపోయాను. ఆ బహుమతివల్ల చాలా లభిస్తుంది. అంటే అది అజరామరత్వానికి పాస్‌పోర్ట్ అని కాదు నాభావం. దానివల్ల విస్తృతమైన శ్రోతృప్రపంచం లభిస్తుంది ఎంత నిష్ణుడైన కవికైనా శ్రోతలు అత్యవసరం" అని పాజ్ విలేఖరులతో అన్నారు

భారతదేశంలో ఒకప్పుడు రాయబారిగా పనిచేసిన పాజ్. ప్రపంచానికీ, భారతీయులకు కొత్తవాడు కాదు. 1981లో నెహ్రూ లిటరేచర్ బహుమతిని అయన పొందారు. 1982లో ప్రఖ్యాత అమెరికన్ సాహిత్యబహుమతి న్యూస్టాట్ అవార్డును పొందారు.

"ఈ రోజుల్లో కవిత్వం అంత ప్రాముఖ్యం పొందిన కళారూపం కాదు. అయిన అది మానవజీవితంలో అత్యవసరభాగం. కవిత్వం ఒక దేశం, ఒక భాషల యొక్క స్వచ్ఛగీతం. కవిత్వం లేకపోతే ప్రజలు సరిగా మాట్లాడలేరు కూడా" అని ఆయన వివరించారు. "మరణించే వరకూ నేను కవితారచంగ నుండి రిటైర్ కాబోను" అని ఆయన స్పష్టం చేశారు. న్యూయార్క్‌లో మెట్రోపాలిటన్ మ్యూజియం అఫ్ ఆర్ట్స్‌లో ఒక ప్రదర్శనకు వచ్చిన పాజ్ ప్రపంచం నలుమూలల నుండి వచ్చిన విలేఖరుల ప్రశ్నలకు స్పానిష్, ఫ్రెంచ్, ఇంగ్లీషు భాషలలో సమాధానాలు యిచ్చారు.

రాయబారిగా తన 25 ఏళ్ల అనుభవాన్ని ప్రతిఫలిస్తూ కవులు సమాజ విమర్శకులు కావాలని ఆయన అన్నారు. రెండు ప్రపంచ యుద్ధాలూ, హిరోషిమా నాగసాకి బాంబులతో నిండిన ప్రస్తుత శతాబ్దాన్ని అత్యంత క్రూరమైనదానిగా ఆయన అభివర్ణించారు.

1968లో మెక్సికో ఒలింపిక్స్‌లో విద్యార్థి ప్రదర్శకులను అణచివేసిన తన ప్రభుత్వ చర్యకు నిరసనగా ఆయన రాయబారి పదవికి రాజీనామా చేశారు.

"ఇది భయంకరమైన శతాబ్దం. అయినా కొన్ని అద్భుతమైన క్రజ్జాలు లేకపోలేదు. ఎంతోమంది కవులు నిర్బంధ శిబిరాల్లో మరణించారు. ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా స్వేచ్ఛ పునరుద్ధరణం కనిపిస్తోంది. అది చాలా ప్రధాన విషయం. కళ, ప్రపంచంలోని యీ గొప్ప మార్పు నాకు ఆనందాన్ని కలిగిస్తున్నాయి" అని ఆయన అన్నారు.

కవిగా తన అనుభవాన్ని ప్రతిబింబిస్తూ "మనం ఒంటరిగా జన్మించాం. ఇతరులతో కలసి బ్రతకటం మొదటి అంశం. ఈ సహజీవన దాహాన్ని వివరించడానికి నేను ప్రయత్నించాను. భాష అందరికీ చెందిన ఆస్తి. రచయిత సమష్టి ఆస్తి అయిన భాషకు సంరక్షకుడు మాత్రమే" అని ఆయన అన్నారు.

"నేను ప్రాయగలిగినంత మంచిని వ్రాయడమే నా పని" అని పాజ్ అన్నారు.

చీఫ్‌జస్టిస్‌కు నల్లజెండాలు

మద్రాసు, అక్టోబర్ 12:

'మండల్ కమీషన్' రిపోర్టు అమలుకు స్టే ఇచ్చినందున నిరసనగా సుప్రీమ్‌కోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ రంగనాథ్ మిశ్రా 14న కంచిపురం సందర్శిస్తున్న సందర్భంలో. ద్రవిడకజగం పార్టీ నల్లజండాల ప్రదర్శన చేపట్టనున్నట్లు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ కె.వీరమణి ప్రకటించారు.

మాన్ గుడ్‌బై

(1వ పేజీ తరువాయి)

స్వామ్యాన్ని కూలదోసేందుకు బిల్లులు చేశారని శ్రీ మాన్ తన రాజీనామా పత్రంలో ఆరోపించారు.

గురువారం విలేఖరులతో మాట్లాడుతూ శ్రీ మాన్ కొత్తకొత్త పోరాటాలకు సంసిద్ధులు నెలకొంటున్నాయని, వాటిని అణచివేయడానికి ప్రభుత్వం ఇంతవరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆయన విచారం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా వెంటనే చర్యలు తీసుకోకపోతే పరిస్థితి పంజాబ్, కాశ్మీర్‌లలో మాదిరిగా పరిణమించవచ్చుని ఆయన హెచ్చరించారు.

1989 డిసెంబర్‌లో శ్రీ మాన్ పంజాబ్‌లోని తరన్‌తరన్ నియోజకవర్గం నుంచి ఎన్నికయ్యారు. అయితే కృపాణం తోవున్న ఆయనను సభలోకి అనుమతించకపోవడంతో శ్రీ మాన్ పార్లమెంట్ సభ్యుడుగా ప్రమాణస్వీకారం చేయలేదు.

ఆఘాతుకమేంచేయలేదు

హైదరాబాద్, అక్టోబర్ 12:

కాకతీయ ఎక్స్‌ప్రెస్ దుర్ఘటనలో తమ పార్టీకిగానీ, ప్రజాసంఘాలకుగానీ ఎలాంటి సంబంధంలేదని జంట నగరాల సి.పి.ఐ(ఎంఎల్) పీపుల్స్‌వార్ కమిటీ కార్యదర్శి శ్రీ వి.ప్రభాకర్ ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. కాకతీయ ఎక్స్‌ప్రెస్ అనుకోకుండా జరిగిన ప్రమాదంకాదని ఆయన తెలిపారు. దుండగులకు భోగీలోని ప్రయాణీకుల్ని అగ్నికి ఆహుతి చేయాలనే లక్ష్యంవుందనీ, లేకుంటే బోగీ తలుపుల్ని మూసివేయరనీ ఆయన తెలిపారు.

10వ తేదీన తమ పార్టీ బంద్‌కు పిలుపు ఇవ్వగా, రిజర్వేషన్ అనుకూల ఉద్యమాన్నీ, విప్లవోద్యమాన్నీ అప్రతిష్ఠపాలు చేయాలనే తలంపుతో 9వ తేదీన ఈ దుశ్చర్యకు పాల్పడ్డారనీ ఆయన తెలిపారు. అమాయకప్రజల ప్రాణాలు బలిగొనే చరిత్ర తమదికాదనీ, ఆ విషయాన్ని సాధారణ ప్రజానీకం స్పష్టంగానే అర్థం చేసుకున్నారనీ శ్రీ ప్రభాకర్ పేర్కొన్నారు.

వీధులలో ప్రజానీకం ఈ సంఘటనతో నక్సలైట్లకు సంబంధం వుండదని అంటుండగా అసెంబ్లీలో కూర్చున్న రాజకీయనాయకులు రాడికల్స్‌కు ఈ సంఘటనను అంటగడుతూ విప్లవోద్యమంపై విషం కక్కుతున్నట్లు ఆయన విమర్శించారు.

రామజన్మభూమి వివాదాన్ని సృష్టించి దేశవ్యాప్తంగా మారణహోమాన్ని సృష్టించిన బిజెపి ఈ దురాగతానికి పాల్పడివుండదని అనుకోవచ్చునా అని ఆయన ప్రశ్నించారు. హిట్లర్ మానసపుత్రులు బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తలనీ, వీరు 'రిప్‌స్టాట్' ఉదంతాన్ని పునరావృతం చేయడానికి కుట్రపన్నుతున్నారని ఆయన ఆరోపించారు.

కుల, మత బేధాలు రెచ్చగొట్టి అమాయకప్రజల ప్రాణాలతో రాజకీయ జూదం ఆడుతున్న బిజెపి, కాంగ్రెస్, తెలుగుదేశం తదితర రాజకీయపార్టీల నాయకులు పీడిత ప్రజలకోసం అసమాన త్యాగాలతో ముందుకు సాగుతున్న విప్లవోద్యమంపై దాడికి ఈ సంఘటనను ఉపయోగించుకోవడం సూర్యునిపై ఉమ్మివేయడమేనని ఆయన విమర్శించారు.

నగరంలోని ఇందిరాప్రియదర్శిని ఆడిటోరియంలో శుక్రవారంనాడు 'బాలచెలిమి' మాసపత్రికను ఆవిష్కరిస్తున్న 'అంజలి' బేబి షామిలీ. చిత్రంలో శ్రీ హరగోపాల్, శ్రీ వేద్‌కుమార్, శ్రీ పొత్తూరి వెంకటేశ్వరరావులువున్నారు.

గల్ఫ్‌లో మొత్తం ముగ్గురు

దుబాయ్, అక్టోబర్ 12:

ఆగస్టు 2న కువైట్‌ని ఇరాక్ కబళించిన తర్వాత పెర్షియన్ సంఘటనల్లో ముగ్గురు భారతీయులు మృతి చెందారు

భారత శరణార్థుల తరలింపుకు చెందిన ప్రధాన సమన్వయకర్త రతన్ సెహగల్ యుఎస్ఐ ప్రతినిధితో మాట్లాడుతూ, కాల్పులలో ఒకరు, కాల్పుల కారణంగా భయభ్రాంతులకు గురై పరిగెత్తుతూ మరొకరు, ఇరాకీ దళాలు రెస్టారెంట్‌ను ఆక్రమించుకున్న సమయంలో కత్తితో దాడిచేయబోయిన భారతీయ వంట మనిషి వారి కాల్పులకు మరణించినట్లు తెలిపారు.

విద్యార్థిని ఆత్మాహుతి యత్నం

చండీగఢ్, అక్టోబర్ 12:

మండల్‌కమిషన్ వివేదిక అమలును వ్యతిరేకంగా 14 సంవత్సరాల పాఠశాల విద్యార్థిని శుక్రవారం ఒంటిపై కిరోసిన్ పోసుకుని ఆత్మాహుతికి సాల్పడింది. 10వ తరగతి చదువుతున్న అంజు అనే ఈ బాలికను పి.జి.ఐ. ఆసుపత్రిలో చేర్చారు.

ఇదిలావుండగా అమృతసర్‌లో రిజర్వేషన్ అనుకూల, వ్యతిరేక వర్గాలవారు ఘర్షణలకు దిగడంతో శుక్రవారం నగరంలో అనేక ప్రాంతాలలో కర్ఫ్యూ విధించారు.

ధన్‌రాజ్ తల్లితండ్రులకు రాజీవ్ పరామర్శ

కాన్పూర్, అక్టోబర్ 12:

కొద్దినెలల క్రితం అగ్రవర్ణాలవారు సజీవదహనం చేసిన హరిజన యువకుడు ధనరాజ్ తల్లిదండ్రులను కాంగ్రెస్(ఇ) అధ్యక్షుడు శ్రీ రాజీవ్‌గాంధీ పరామర్శించారు. సద్భావనాయాత్ర సందర్భంగా శ్రీ రాజీవ్‌గాంధీ ధనరాజ్ గ్రామం సందర్శించారు. సాల్ట్‌పూర్ అనే ఈ గ్రామం ప్రధాని శ్రీ వి.పి. సింగ్ పార్లమెంటరీ నియోజకవర్గంలో వుంది. అగ్రవర్ణాల పెత్తనాన్ని దిక్కరించిన 'నేరానికి' ధనరాజ్‌ని సజీవదహనం చేశారు. గ్రామప్రజలను ఉద్దేశించి శ్రీ రాజీవ్‌గాంధీ ప్రసంగిస్తూ సమాజంలో బలహీనవర్గాల ప్రజలమీద దాడులు, దౌర్జన్యాలు పెరిగిపోయాయనీ వీటిని ఎదుర్కోవడంలో ప్రజలు సహకరించాలనీ విజ్ఞప్తి చేశారు.

శ్రీ రాజీవ్‌గాంధీ వెంట ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్‌కమిటి అధ్యక్షురాలు రాజేంద్రకుమారి బాజ్‌పేయి, ప్రతిపక్షనాయకుడు శ్రీ ఎన్.డి.తివారి వున్నారు. ధరమ్‌పూర్ గ్రామానికి వెళ్ళే రహదారిలో అనేక గ్రామాల ప్రజలు గంటలు తరబడి శ్రీ రాజీవ్‌గాంధీ రాకకోసం ఎదురుచూశారు.

భారత్ సమైక్యతకు సిక్కు ప్రజలుబద్ధులు!

(ఆంధ్రపత్రిక ప్రత్యేక ప్రతినిధి)

అమృతసర్, అక్టోబర్ 12:

సిక్కులు ఎప్పుడూ భారత అఖండతకే అండగా నిలుస్తూ వచ్చారని, రాజకీయనాయకులు, ప్రభుత్వపరమైన క్రమంగా వారిని దూరం చేసుకొనే పథకాలు అవలంబించడంతో ప్రస్తుతం పంజాబ్ మండుతోందని శ్రీ మంజిత్‌సింగ్ కలకత్తా అన్నారు. శిరోమణి సరుద్వారా ప్రబంధక్‌కమిటీ ప్రధాన కార్యదర్శిగా వ్యవహరిస్తున్న కలకత్తా ఎస్.జి.పి.సి. పోలులో ఆంధ్ర పత్రిక ప్రతినిధితో ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో పలు విషయాలు ప్రస్తావించారు. ఇంటర్వ్యూ ఇలా సాగింది.

ప్రశ్న:భారతదేశ రక్షణ కోసం హిందువుల నుండి ఒక ప్రత్యేక వర్గంగా ఏర్పడిన సిక్కులు ప్రస్తుతం భారత్‌పై పోరుబాటలో నడిచడానికి కారణం ఏమిటి?

జవాబు:సిక్కులు అప్పటికీ ఇప్పటికీ ఎప్పుడూ కూడా భారత అఖండతకోసమే కట్టుబడి ఉన్నారు. స్వాతంత్ర్యం వచ్చేలప్పుడు బ్రిటిష్‌వారు ప్రధానంగా మూడు షర్తులను గుర్తించారు. అవి హిందూ, ముస్లిం, సిక్కువర్గాలు. సిక్కుల తరఫున మాస్టర్ తారాసింగ్ బ్రిటిష్ వారితో మిగిలిన అందరితో కలసి చర్చల్లో పాల్గొన్నారు. మా శిరోమణిదే భారత విభజన జరగాలని దాంతో కాలు వలేసిన గాంధీ, నెహ్రూలు చివరి క్షణంలో మమ్మల్ని మోసగించారు. సిక్కులు పాకిస్తాన్‌లో కలిసినట్లయితే గవర్నర్, ముఖ్యమంత్రి పదవులు ఇస్తామని జిన్నా ఆశ చూపించారు. బ్రిటిష్‌వారు కూడా పాక్‌లో కలవమనే మామీద వత్తిడి తెచ్చారు. అయినప్పటికీ మేం కలవలేదు. తరతరాలుగా ఈ నడ్డతి అవలంబిస్తున్న మాలో కొందరు పాయుధ పోరాటం జరపడానికి సిద్ధపడ్డారంటే కారణం మీరూ ఆలోచించండి!

ప్రశ్న:రక్తసంబంధంగా, మరే విషయంగానైనా హిందూ సిక్కుల మధ్య ఉన్న అంతరం ఏమిటి?

జవాబు:హిందూ సిక్కుల మధ్య రక్తసంబంధం ఈ నాటిది కాదు. గురునానక్ హిందూ రాజకుటుంబం నుంచి వచ్చాడనే విషయం మీరు మరవరానిది.

ప్రశ్న:స్వర్ణదేవాలయంలో ఉగ్రవాదులను ప్రభుత్వ దళాలు ఏరి వేయడంపై మీ అభిప్రాయం?

జవాబు:ఉగ్రవాదులను ఏరివేయడం అన్న పేరుతో స్వర్ణదేవాలయంలోకి ప్రభుత్వం సైనిక దళాలను పంపడం పూర్తిగా రాజ్యాంగ వ్యతిరేకం. ఇది ఏలా ఉందంటే ముక్కుమీద కోపమొచ్చిందని కొడితే దోమ చచ్చిపోవాలి కానీ ముక్కు పుడయినట్లుంది. అది పద్ధతి కాదు కదా! అసలీ ఉగ్రవాద సమస్య ఎక్కడ నుండి వచ్చిందని! కాంగ్రెస్ సృష్టి అంతా. అకాలీదళ్‌కు వ్యతిరేకంగా 'బలం పెంపొందించుకోవడం కోసం, ఓట్ల కోసం భింద్రన్‌వాలేను అప్పట్లో స్వయంగా సంజయ్ గాంధీ 'సంత్' అని పొగిడాడు. పశ్చిమ బెంగాల్‌లో జ్యోతిబసును పాదించడానికి గూర్ఖాలను, అస్సాంలో అస్సాం గణపరిషత్ మీద అధికృత సంపాదించడానికి 'ఉల్ఫా' (యునైటెడ్ లిబరేషన్ ఫ్రంట్ ఆఫ్ అస్సామ్)ను రెచ్చగొట్టింది కాంగ్రెసే కదా! నేను ఇంతో విషయం కూడా స్పష్టంగా చెప్పదలిచాను. సిక్ ఉగ్రవాదులకు 'రా' సహాయం అందిస్తోంది.

ప్రశ్న:పంజాబ్ సమస్య అసలు పరిష్కారమవుతుందంటారా?

జవాబు:పరిష్కారం లేని సమస్య ఉండదు. ఎంత నిజాయితీతో ఎంత చిత్తశుద్ధితో మనం సమస్య పరిష్కరిస్తున్నామన్నదానిమీదే అది ఆధారపడి ఉంటుంది. స్వప్రయోజనాలకోసం ఏదో చేస్తున్నవారే ఎక్కువ కావడంతో ఈ సమస్య పరిష్కారం కావడంలేదు. ప్రభుత్వాలు 'డివైడ్ అండ్ రూల్' (విభజించి పాలించు) అనే పంథా అవలంబించడంవల్లే గందరగోళమంతా.....

ప్రశ్న:ఏ విధంగా.....

జవాబు:ఎవరైనా స్టేట్స్‌మన్ ( ) రాజకీయాలకు అతీతంగా ప్రయత్నిస్తే సమస్య పరిష్కారమవుతుంది. వీటన్నిటికీ మించి ముందు గద్దెపై కూర్చున్న ఎవరైనా 'గత ప్రభుత్వం అవినీతి బ్లాస్టాక్ జరిపి తప్పు చేసింది అని పంజాబ్ ప్రజలకు మనఃపూర్వకంగా, బహిరంగంగా క్షమాపణ చెపితే సమస్య పరిష్కారదిశగా మార్గం సుగమమవుతుంది. సిక్కులు మనస్సుకు తగిలిన గాయాలను మాన్పడం తప్పనిసరి అది చేయకుండా సమస్య పరిష్కారం కోసమంటూ ఎన్ని పథకాలు సిద్ధం చేసినా ప్రయోజనం శూన్యమే.

ప్ర:ప్రస్తుత నేషనల్‌ఫ్రంట్ ప్రభుత్వంపై మీ అభిప్రాయం ఏమిటి?

జ:నేషనల్‌ఫ్రంట్ ప్రభుత్వం మంచిదే. మంచి ఉద్దేశాలతోనే గద్దెనెక్కింది. పంజాబ్ సమస్యను పరిష్కరించాలని నేషనల్‌ఫ్రంట్ ప్

మంగళవారం రవీంద్రభారతిలో బాలభారతి విజయనగర్‌కాలనీ వారి సిల్వర్‌జూబ్లీ ఫంక్షన్‌లో నృత్య నాటికలో ప్రసంశసనందుకుంటున్న పూజారి పాత్రదారి చి.వేదవతి.

భారత రైల్వేలకు 60కోట్లడాలర్ల అప్పు

నాషింగ్టన్, అక్టోబరు 12: భారత రైల్వేమంత్రి శ్రీ జార్జి ఫెర్నాండెజ్, రైల్వేలోర్లు అధికారులు విన్న భక్కడ ప్రపంచ బ్యాంక్ అధికార్లను కలుసుకుని భారత్‌లో వివిధ రైల్వే అభివృద్ధి పథకాల కోసం 60కోట్ల డాలర్ల ఋణం అందజేయాలని కోరారు.

ప్రపంచ - బ్యాంక్ అధికారులు ఇందుకు సుముఖత వ్యక్తం చేశారని శ్రీ ఫెర్నాండెజ్ విలేఖరులకు చెప్పారు.

ఈ విధంగా ఋణంకోసం ప్రపంచ బ్యాంక్‌ను కోరడానికి ఒక టేబిల్ మంత్రి వచ్చిన అసాధారణ చర్యను గురించి ఒక విలేఖరి- ఆయన దృష్టికి తీసుకు వస్తూ భారత విధానంలో ఏమైనా మార్పు జరిగిందా అని అడిగారు. తాను ప్రత్యేకమైన 'కార్యక్రమాలను గురించి చర్చించలేదని, రైల్వే వ్యవస్థ అభివృద్ధిపై చర్చలు జరిపానని శ్రీ ఫెర్నాండెజ్ బదులు చెప్పారు.

మూడునెలల కాలంలో రెండవ సారి ఇక్కడకు వచ్చిన శ్రీ ఫెర్నాండెజ్ కొత్త రైల్వే లైన్ల నిర్మాణం, పెట్టుబడి రవాణా వ్యవస్థ మెరుగుదలవంటి బృహత్తర' కార్యక్రమాలను భారత రైల్వే చేపట్టిందని, దానికి కావలసిన పరికరాల కొనుగోలుకు తమకు విదేశీమారక ద్రవ్యం అవసరమని అన్నారు.

సిగ్నల్ పరికరాలు, సారంగాల త్రవ్వకానికి కావలసిన యంత్రాల కొనుగోలుకు ఈ విదేశీమారక ద్రవ్యాన్ని వినియోగిస్తామని ఆయన చెప్పారు. భారత రైల్వేలు నిర్మించ తలపెట్టిన క్షీణకాంక్షిత రైలు మార్గంపై 70సారంగాలు వుంటాయని శ్రీ ఫెర్నాండెజ్ తెలిపారు.

శ్రీ ఫెర్నాండెజ్ పలువురు అమెరికన్ పార్లమెంటు సభ్యులని కలుసుకొని భారత మానవ హక్కుల పరిస్థితిని గురించి వివరించారు.

ప్రపంచబ్యాంక్ సుముఖత

శ్రీడీన్‌బద్రూనాటికల ఆహ్వాన పోటీలు

హైదరాబాద్, అక్టోబర్ 12: శ్రీ నవ్యకళానికేతన్, హైద్రాబాద్ వారి 13వ వార్షికోత్సవ సందర్భంగా డిసెంబర్ 7, 8, 9, తేదీలలో ప్రఖ్యాత రచయిత శ్రీ డీన్‌బద్రూ రచించిన నాటికలలో ఆరు నాటికలను ఎంచుకొని రాష్ట్రవ్యాప్తంగా ఆహ్వానపోటీలు నిర్వహించుటకు నిర్ణయం తీసుకొనబడినదని శ్రీ నవ్యకళానికేతన్ నిర్వాహక కార్యదర్శి శ్రీ పి.ఎస్.బోస్ తెలియజేశారు. ఆహ్వానించబడి, ప్రదర్శించిన ప్రతి నాటిక సమాజమునకు పారితోషికముతో పాటుగా ఉత్తమప్రదర్శన, ద్వితీయ ప్రదర్శన, ఉత్తమ దర్శకుడు, నటుడు, నటి, బహుమతులు కూడ ఇవ్వదలచినట్లు శ్రీ బోస్ తెలియజేశారు. కార్యక్రమం చివరిరోజున నాటికల రచయిత శ్రీ డీన్ బద్రూకి సన్మానముకూడా చేయదలచినట్లు ఆయన తెలియజేశారు.

పాక్ క్రికెట్‌లో ఇమ్రాన్‌కు ఎదురుగాలి

మియాందాద్ వ్యూహం ఫలించేనా!

పాకిస్తాన్- న్యూజిలాండ్‌ల మధ్య ఇంతవరకు 29 క్రికెట్ టెస్ట్ మ్యాచ్‌లు జరగగా పాకిస్తాన్ జట్టు పది మ్యాచ్‌లలో విజయం సాధించింది. మూడు మ్యాచ్‌లలో న్యూజిలాండ్ నెగ్గింది. పదహారు మ్యాచ్‌లు డ్రాగా ముగిసాయి.

1990 సిరీస్‌కి మియాందాద్ పాకిస్తాన్ కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నారు. మియాందాద్‌కు పాక్ కెప్టెన్ పదవి కొత్తది ఏమీ కాదు. గతంలో మియాందాద్ పాక్ కొన్ని సిరీస్‌లలో, కొన్ని కీలక సమయాలలో కెప్టెన్సీ బాధ్యతలు నిర్వహించారు. న్యూజిలాండ్‌లో 1984-85లో జరిగిన సిరీస్. పాకిస్తాన్ జట్టు మియాందాద్ కెప్టెన్సీలో ఆడి సిరీస్ కోల్పోయింది. అప్పటి అవమానానికి ప్రతీకారం తీర్చుకొనే అవకాశం మియాందాద్‌కు లభించింది.

మియాందాద్

కాంట్రవర్సీ

పాకిస్తాన్ మాజీ కెప్టెన్, డిక్టేటర్‌గా పిలవబడే ఇమ్రాన్‌ఖాన్ పాకిస్తాన్‌లో వర్యటించే న్యూజిలాండ్ జట్టుని చోటా జట్టుగా వర్ణించాడు. న్యూజిలాండ్ స్టార్ క్రికెటర్లు పాకిస్తాన్ వర్యటనలో పాల్గొనబోవకపోవటం లేదని ప్రకటించారు. న్యూజిలాండ్‌తో జరిగే సిరీస్‌లో తాను పాల్గొనబోవటం లేదని ఇమ్రాన్ ప్రకటించడంతో పాకిస్తాన్ క్రికెట్ కంట్రోల్ బోర్డు తర్జన భర్జనలు చేసి ఇమ్రాన్ కెప్టెన్‌గా ఉండేందుకు అంగీకరించేయటానికి ప్రయత్నం చేసింది, అయితే ఇమ్రాన్ తన పట్టుని విడవలేదు.

ఈ నేపథ్యంలో పాకిస్తాన్ క్రికెట్‌బోర్డు ప్రపంచంలో అగ్రశ్రేణి బ్యాట్స్‌మెన్స్‌లో ఒకడుగా చెలామణీ అవుతున్న జావేద్ మియాందాద్‌ను కెప్టెన్‌గా నియమించింది. కెప్టెన్‌గా నియమించగానే మియాందాద్ పాకిస్తాన్ క్రికెట్‌బోర్డు అధికారులపై విరుచుకుపడ్డాడు. బోర్డు క్రికెట్‌లో రాజకీయాలు నడుపుతున్నదని మియాందాద్ తీవ్రంగా ఆరోపించాడు. తనను కనీసం సంప్రదించకుండా కెప్టెన్‌గా నియమించారని మియాందాద్ అన్నాడు. ఈ ప్రకటనలతో పాక్ క్రికెట్‌బోర్డు అధికారులు ఆశ్చర్యపోయారు. మియాందాద్ మరో అడుగు ముందుకు వేసి ఇమ్రాన్‌కు తనకు మధ్య ఎటువంటి వివాదం లేదని క్రికెట్ బోర్డు తమ మధ్య అపోహలు సృష్టించటానికి ప్రయత్నిస్తుందని కూడా ఆరోపించాడు. ఇమ్రాన్‌ని పాక్ జట్టుకు నాయకత్వం వహించవలసిందిగా కూడా మియాందాద్ కోరటం జరిగింది. అయితే చివరకు కెప్టెన్‌గా బాధ్యత నిర్వహించటానికి మియాందాద్ అంగీకరించాడు.

	ఆ. మ్యా.	పా. గె.	న్యూ. గె.	డ్రా.	కెప్టెన్లు పాకిస్తాన్	కెప్టెన్లు న్యూజిలాండ్
1955-56 (పాక్‌లోసిరీస్)	3	2	-	1	ఎ.హెచ్.కర్దార్	హెచ్.బి.కేవ్
1964-65 (న్యూజిలాండ్‌లోసిరీస్)	3	-	-	3	హనీఫ్‌మొహమ్మద్	జాన్.ఆర్.రీడ్
1964-65 (పాక్‌లోసిరీస్)	3	2	-	1	హనీఫ్‌మొహమ్మద్	జాన్.ఆర్.రీడ్
1969-70 (పాక్‌లోసిరీస్)	3	-	1	2	ఇంతికాబ్ ఆలమ్	గ్రహామ్‌డౌలింగ్
1972-73 (న్యూజిలాండ్‌లోసిరీస్)	3	1	-	2	ఇంతికాబ్ ఆలమ్	టీవెన్‌కాంగ్‌డాన్
1976-77 (పాక్‌లోసిరీస్)	3	2	-	1	ముస్తాక్‌మహమ్మద్	గ్రీన్‌టర్నర్ (1,2 టెస్ట్‌లకు) జాన్‌పార్కర్ (3వ టెస్ట్‌కు)
1978-79 (న్యూజిలాండ్‌లోసిరీస్)	3	1	-	2	ముస్తాక్‌మహమ్మద్	మార్క్‌బర్గిస్
1984-85 (పాకిస్తాన్‌లోసిరీస్)	3	2	-	1	జహీర్‌అబ్బాస్	జెర్మికోసి
1984-85 (న్యూజిలాండ్‌లోసిరీస్)	3	-	2	1	జావేద్‌మియాందాద్	జెఫ్‌హాంట్
1988-89 (న్యూజిలాండ్‌లోసిరీస్)	2	-	-	2	ఇమ్రాన్‌ఖాన్	జాన్‌రైట్
1990 (పాక్‌లోసిరీస్)	-	-	-	-	జావేద్‌మియాందాద్	మార్టిన్‌క్రో

గమనిక:
ఆ.మ్యా- ఆడిన మ్యాచ్‌లు- పా.గె. పాకిస్తాన్ గెలిచిన మ్యాచ్‌లు
న్యూ.గె- న్యూజిలాండ్ గెలిచిన మ్యాచ్‌లు

కొత్త వ్యూహం

క్రికెట్‌బోర్డుని తీవ్రంగా విమర్శించటంతో మియాందాద్ వ్యూహం ఫలించింది. వైస్ కెప్టెన్‌గా, ఎంతో అనుభవంతోపాటు కెప్టెన్‌గా కూడా కొంత అనుభవమున్న మియాందాద్ గతంలో పాకిస్తాన్ జట్టుకి అవర్తమ కెప్టెన్‌గానే నియమించబడ్డాడే కాని పూర్తికాలం కెప్టెన్‌గా వ్యవహరింపలేక పోయాడు. గతంలో ఇమ్రాన్ రిటైర్ విషయం ప్రకటించగానే మియాందాద్ కెప్టెన్సీ ఆశించాడు. అయితే ఇమ్రాన్ తిరిగి మనస్సు మార్చుకోవటంతో ఇమ్రాన్ కెప్టెన్ అయ్యాడు. తర్వాత మళ్లీ మియాందాద్‌కు కెప్టెన్ ఛాన్స్ చిక్కడం ఇదే. ఈసారి మియాందాద్ అతి జాగ్రత్తగా వ్యూహం ప్రకారం ప్రకటనలు గుప్పించి రానున్న కాలంలో ఇమ్రాన్‌కు సవాళ్లుగా తయారయ్యాడు. ఇమ్రాన్ మాట పాక్ క్రికెట్‌లో వేదవాక్కుగా చెలామణీ అయ్యింది. ఇమ్రాన్‌కు ఇష్టమైన ఆటగాడు జట్టులో ఆడటం జరిగేది. ఖాదిర్ అంతటి ప్రపంచస్థాయి స్పిన్నర్‌ని కూడా ఇమ్రాన్ ఓ మ్యాచ్‌లో తొలగించడం జరిగింది. పెస్టిండీస్ జట్టుని పెస్టిండీస్‌లో ఓడించి సిరీస్ సాధించటం తన అంతిమ లక్ష్యం అని ఇమ్రాన్ ప్రకటించడం జరిగింది.

న్యూజిలాండ్‌పై ఆడే సిరీస్‌లో తాను పాల్గొనని ప్రకటించాడే తప్ప క్రికెట్‌నుంచి వైదొలగుతున్నట్లు ఇమ్రాన్ చెప్పలేదు. అంతే తిరిగి ఇమ్రాన్ మియాందాద్ అన్నాడు.

పాకిస్తాన్- న్యూజిలాండ్‌ల మధ్య ఇంత వరకు జరిగిన మ్యాచ్‌లలో 1,665 పరుగులుసాధించి 92.50 యావరేజ్ సాధించాడు. మొత్తం 14 టెస్ట్ మ్యాచ్‌లలో న్యూజిలాండ్‌పై ఆడిన మియాందాద్ ఏడు సెంచరీలు, నాలుగు అర్ధ సెంచరీలు సాధించాడు.

1976-77 సంవత్సరాలలో న్యూజిలాండ్ జట్టు పాకిస్తాన్‌లో పర్యటించినప్పుడు మొత్తం 504 పరుగులు చేసి సిరీస్‌లో 126 పరుగుల యావరేజ్ సాధించాడు. 1989-90 సిరీస్‌లో 389 పరుగులు చేసి 1945 పరుగుల యావరేజ్ సాధించాడు.

ఇమ్రాన్‌ఖాన్

వ్యక్తిగతంగా మియాందాద్ దూకుడు స్వభావంగల వ్యక్తి. క్రికెట్ కెరీర్‌లో మియాందాద్ తన దూకుడు స్వభావంతో ప్రఖ్యాత ఫాస్ట్ బౌలర్ డెనిస్ విల్లీపై బ్యాట్ ఎత్తి యుద్ధానికి సిద్ధపడ్డాడు. మరోసారి తన సహచరుడు అబ్దుల్ ఖాదిర్‌పై కత్తితో పోట్లాటకు దిగడం జరిగింది. మియాందాద్‌కు ఇవి మాయని మచ్చలయినప్పటికీ అతని క్రికెట్ భవిష్యత్‌కు ఏమాత్రం ఆటంకం కలిగించకపోవటానికి అతనికున్న ప్రతిభా సంపత్తులే కారణం. వరల్డ్ టాప్ క్లాస్ బ్యాట్స్‌మెన్స్ గవాస్కర్, రిచర్డ్స్ వంటి వారు మియాందాద్ బ్యాటింగ్‌ని మెచ్చుకుంటారు. మియాందాద్ న్యూజిలాండ్‌పై సిరీస్ నెగ్గితే కెప్టెన్‌గా ఓ అడుగు ముందుకు వేసినట్లే. ఇంత కాలం దూకుడు స్వభావం కలిగి ఉండటంలో పూర్తికాలం కెప్టెన్ కాలేకపోయిన మియాందాద్, ఈసారి మార్టిన్‌క్రో, నాయకత్వంలోని న్యూజిలాండ్ జట్టుపై విజయం సాధించేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తాడనటంలో సందేహ లేదు. సలీం మాలిక్, రమీజ్ రాజా, ఇజాజ్ అహ్మద్, అబ్దుల్ ఖాదిర్, వసం అక్రం, వకార్ యూనస్ వంటి మేటి పాకిస్తాన్ స్టార్ క్రికెటర్ల తోడ్పాటు మియాందాద్ పొందగలడనే భావిస్తున్నారు.

-నూతలపాటి నూతన్

కార్మికనాయకులపై ఒ.పి.టి.ఎల్ యాజమాన్యం దౌర్జన్యం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 12: నల్గొండ జిల్లా నాల్కట్‌పల్లెలోని ఒ.పి.టి.ఎల్ కంపెనీ యాజమాన్యం కార్మికులపై చిత్రగట్టి ఇబ్బందులకు గురి చేస్తున్నదనీ, కార్మికులు యూనియన్ పెట్టుకున్నారన్న అక్కసుతో కంపెనీకి చెందిన కార్య నిర్వహణాధికారి శ్రీ ప్రకాశ్‌రావ్ యూనియన్ వైస్ ప్రెసిడెంట్ శ్రీ వి.శ్రీనివాసరావుపై దౌర్జన్యం చేశారనీ భారతీయ మజ్దూర్ సంఘ్ రాష్ట్రశాఖ అధ్యక్షుడు శ్రీ వి.సాంబశివరావు తెలిపారు. గురువారం నాడు జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జరిగిన దౌర్జన్యం గురించి పోలీసులకి ఫిర్యాదు చేసినా ఇంత వరకూ ఎలాంటి చర్య తీసుకోలేదనీ, ఇది గత ఆగస్టు నెల 21వ తేదీన జరిగిందని ఆయన తెలిపారు. ఇది చాలక 141 మంది కార్మికులను కూడా ఉద్యోగం నుండి తొలగించినట్లు శ్రీ ఎ.వి.సాంబశివరావు తెలిపారు.

67 కోట్ల ప్రాజెక్టయిన ఒ.పి.టి.ఎల్ కంపెనీలో కార్మికులకు మాత్రం నెలకు 450 రూపాయల జీతమే ఇస్తున్నారనీ, కార్మికులు ఉద్యోగాల్లో చేరి 240 రోజులు దాటినా ఉద్యోగాన్ని క్రమబద్ధం చేయకుండా కంపెనీ ఎం.డి శ్రీ కామినేని సూర్యనారాయణ కార్మికుల రక్తం పీండుతున్నారనీ శ్రీ ఎ.వి. సాంబశివరావు అన్నారు.

ఈ నిరంకుశ విధానాలకు నిరసనగా కార్మికులు ఆగస్టు 18వ తేదీన నిరాహారదీక్షలు చేశారనీ, అయినా లాభంలేకపోవడంతో ఈనెల 5వ తేదీన నార్కట్‌పల్లిలో రాస్తారోకో నిర్వహించారనీ బి.ఎం.ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్.వి.సుబ్బారావు తెలిపారు. అయితే ఈ సందర్భంగా యాజమాన్యంతో కుమ్మక్కయిన పోలీసులు 90 మంది కార్మికులను అరెస్టు చేసి తీవ్రంగా హింసించారని ఆయనే అన్నారు.

దీంతో నగరంలోని కంపెనీ ప్రధాన కార్యాలయం ముందు శాంతియుతంగా ఈనెల 9నాడు ధర్నా చేస్తున్న బి.ఎం.ఎస్ కార్యకర్తలపై అకారణంగా పోలీసులు విరుచుకుపడి రాష్ట్ర నాయకులతోసహా, 200 మంది బి.ఎం.ఎస్ కార్యకర్తలను అరెస్టు చేశారని వారు తెలిపారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి వెంటనే జోక్యం చేసుకొని అన్యాయాలకు ఒడిగడుతున్న కంపెనీ యాజమాన్యాన్ని శిక్షించాలని వారు కోరారు.

కర్నాటకలో రాష్ట్రపతిపాలన తొందరపాటుచర్య:అద్వానీ

ఉదయపూర్, అక్టోబర్ 12: కర్నాటకలో రాష్ట్రపతిపాలన విధించడం కేంద్రం తీసుకున్న తొందరపాటు చర్య అని భారతీయ జనతాపార్టీ అధ్యక్షుడు శ్రీ లాల్ కృష్ణ అద్వానీ గురువారం విమర్శించారు. అటువంటి నిర్ణయం తీసుకోవలసిన రాజ్యాంగ సంక్షోభ స్థితి ఏదీ అక్కడ నెలకొనలేదని విలేఖరులతో మాట్లాడుతూ ఆయన వ్యాఖ్యానించారు. కర్నాటకలో రాష్ట్రపతి పాలన తప్ప గత్యంతరంలేదంటూ కేంద్రం చెప్పిన విషయం నమ్మదగినదిగా లేదని శ్రీ అద్వానీ అన్నారు.

అది పార్టీ అంతరంగిక వ్యవహారమైనందున దానిని శాసనసభలోకి తీసుకొని పోయి ఉండవలసిందని ఆయన అభిప్రాయపడ్డారు. కేంద్రానికి నివేదిక సమర్పించేముందు శాసనసభలో అధికృత నిరూపించుకోడానికి గవర్నర్ ముఖ్యమంత్రికి ఒక అవకాశం ఇచ్చి ఉండవలసిందని ఆయన అన్నారు.

రాష్ట్రాలలో ఇటువంటి సంక్షోభాలు తలెత్తినప్పుడు గవర్నర్‌ల పాత్రలు, అధికారాలు గురించి తిరిగి పరిశీలించవలసిన అవసరం ఏర్పడిందని ఆయన చెప్పారు.

రాజ్యాంగపు 356వ అధికరణం శాసనసభలో రాజ్యాంగ సంక్షోభం ఏర్పడినప్పుడు ఎలా వ్యవహరించాలో చెబుతుంది తప్ప పార్టీలో సంక్షోభం ఏర్పడినప్పుడు కాదని ఆయన వ్యాఖ్యానించారు.

రిజర్వేషన్ వ్యతిరేక ఉద్యమంవల్ల దేశంలో నెలకొన్న పరిస్థితిపట్ల ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. దీనికి అక్టోబర్ 25 లోగా పరిష్కారం కనుగొనగలన్న ఆశాభావం ఆయన వ్యక్తం చేశారు.

నేషనల్ ఫ్రంట్ చేసిన కొన్ని తప్పులకు ప్రజలు దానిని క్షమించరని ఆయన అన్నారు. రామాలయ నిర్మాణం విషయంలో ప్రభుత్వం [illegible] వాటిలో ఒకటని ఆయన చెప్పారు.

ఇంటింటా జీవనజ్యోతిని వెలిగిస్తుంది కో-ఆప్‌టెక్స్

కో-ఆప్టెక్స్
తమిళనాడు హాండ్లూమ్స్
రాయితీ
20%-40%

ప్రత్తి, పట్టు, పోలిస్టర్ మరియు కలయిక వీరెలు, డ్రెస్సు వగైరాలు, షూటింగులు, షర్టింగులు, లుంగీలు, తువ్వాళ్ళు, ధోతీలు, ఫర్నిషింగులు, బెడ్‌షీట్లు.

- సంస్థల ద్వారా అప్పు వసతులను వాడుకొనండి.
- మీ దగ్గర కో-ఆప్‌టెక్స్ షోరూంకు వెళ్ళండి.
- ఆదివారాలు, సెలవురోజులందు కూడ తెరవియుంచబడును.

'నవరంగ్'
5-9-240, 241, 242, 243 మరియు 244-ఎ
అబిడ్స్ రోడ్, హైదరాబాద్

'కుష్‌బూ'
16, 17, న్యూ మార్కెట్, తిలక్‌రోడ్,
అబిడ్స్, హైదరాబాద్

'కోహినూర్'
7-2-1008, స్టేషన్‌రోడ్,
సికింద్రాబాద్

DIPR/2228/MS/90/ET

టి.వి.
శనివారం
13-10-90

ఉ.	7.00	ఉదయంప్రసారాలు
	9.00	పెలిస్కూలు
	2.00	మధ్యాహ్నప్రసారాలు
సా.	5.00	గీతాభజనలు
	5.30	హిందీచలనచిత్రం
	7.30	వార్తలు
	7.50	సినిమాతరువాయిభాగం

జాతీయకార్యక్రమాలు

8.30	సమాచార్
9.00	ఆఖరీదాన్-8వభాగం
9.30	దిన్యూస్
10.00	టిప్పుసుల్తాన్ ఖడ్గం
10.50	రెయిన్‌బసేరా, టెలిఫిలం

రేసుల ఎంపికలు

హైదరాబాద్, అక్టోబర్ 12: శనివారం (13.10.90)నాడు జరిగే హైదరాబాద్ రేసుల ఎంపికలు.

1వ రేసు :	1.ఎయిర్‌జెఛ్ 2.ఎబర్డీన్
2వ రేసు :	1.కోర్బకన్‌లా 2.సావికన్‌సార్ట్ 3.కంబియా
3వ రేసు :	1.తసేషా 2.సౌందర్యలక్ష్మి 3.క్లాసిక్‌కామెడి
4వ రేసు :	1.వాక్‌ఓవర్ 2.షరపంతి
5వ రేసు :	1.ప్రింప్సన్‌గ్లోరి 2.అభిలాష 3.అపాకి
6వ రేసు :	1.గోల్డ్‌వైర్ 2.చిత్రావతి 3.కేరళగరల్

డేస్‌బెస్ట్:ఎయిర్‌జెట్
డబుల్ : 2,3,4,5,6
ట్రిబుల్ : 4,5,6
ట్రిపుల్ : 3,5,6

ముఖ్యమంత్రికి గీతకార్మికులసంఘంవినతి

హైదరాబాద్, అక్టోబర్ 12: కల్లు దుకాణాలను సక్రమంగా నడుపుకొనే సహకారసంఘాలకు అప్పగించాలని గీత కార్మికుల నాయకులు కోరారు. కల్లు గీత కార్మికులను ఆదుకోవాలన్న సదుద్దేశ్యంతో రాష్ట్రంలోని కరీంనగర్, నిజామాబాద్, వరంగల్, ఏలూరు, మహబూబ్ నగర్, కర్నూలు, గుంతకల్లు, ఆదోని పట్టణాల కల్లు దుకాణాలను కల్లు గీత సహకార సంఘాలకు అప్పగించాలని నిర్ణయించడం సంతోషకరం. కాని అధికారులు సారా కాంట్రాక్టర్ల కుట్రవల్ల ఇందులో నిజామాబాద్, వరంగల్ పట్టణాలలో వేలం వేయడం విచారకరం. ఇందులో నిజామాబాద్ టౌన్‌ను సొసైటీకి అప్పగించివుంటే 30 శాతం ఎక్సైజ్ అభించేది. అలాంటిది కేవలం 3 శాతం ఎక్సైజ్ మీదనే అర్ధరాత్రి వేలం పాట పెట్టి కాంట్రాక్టర్ల పరం చేయడం అన్యాయం. సొసైటీకి అప్పగించాలని ముఖ్యమంత్రి అంతటి వ్యక్తి ఆదేశించినా దిక్కరించి వేలం వేయడంవల్ల ఎంతోమంది కార్మికులు తమ ఉపాధిని కోల్పోయారు.

విశాఖపట్నం జిల్లాలోని విశాఖపట్నం, అనకాపల్లి మొదలగు ప్రాంతాలలో సారాయి కాంట్రాక్టర్లు కల్లు దుకాణాలను విపరీతంగా పెంచి వేలంలో తీసుకున్నారు. కాని తమ సారా అమ్మకాలను పెంచుకోడానికిగాను మొత్తం కల్లు దుకాణాలను పూర్తిగా బంద్ పెట్టారు. ఫలితంగా వేలాదిమంది గీతకార్మికులు తమ ఉపాధిని కోల్పోయి నిరుద్యోగులయ్యారు. బ్రతుకుతెరువుకోసం వీరు ఇతర ప్రాంతాలకు పోయే దీనావస్థ ఏర్పడింది.

సారా కాంట్రాక్టర్లకు తమ లాభాలే ముఖ్యం కాబట్టి గీత కార్మికులను దెబ్బతీసారు. కాని గీత కార్మికుల శ్రేయస్సుకోసే ప్రభుత్వం ఈ విషయంలో చేస్తున్నదేమిటి? ఈ సారా కాంట్రాక్టర్లలో చెక్కుమంది కాంగ్రెస్ పార్టీ ఎం.పి.లు, ఎం.ఎల్.ఏ.లే కాక మంత్రులుకూడా ఉండడం విశేషం. ఇలాంటివారు ఇటు ప్రభుత్వంలో ఉంటూ పార్లమెంటులో, అసెంబ్లీలో కార్మికుల సంక్షేమం గురించి కబుర్లు చెబుతూ సారా సిండికేట్లు నడుపుతూ కోట్ల రూపాయల ఆదాయం గడిస్తూ కల్లు గీత కార్మికులను దిక్కులేని వారిని చేస్తున్నారు. ఇలాంటి నాయకులు పార్టీలో ఎవరో అందరికీ తెలుసు. వీరిపై పార్టీ వరంగా ఎలాంటి క్రమశిక్షణా చర్య తీసుకోకపోవడం విచారకరం.

కాబట్టి ప్రభుత్వం ఇప్పటికైనా మేల్కొని మొత్తం రాష్ట్రంలో కల్లు దుకాణాలు తీసుకొని నడుపకుండా బంద్ పెట్టినవారి లైసెన్సులన్నింటినీ వెంటనే రద్దు చేయాలని కోరుతున్నాము. అలా రద్దు చేయబడ్డ దుకాణాలను సక్రమంగా నడుపుకునే సహకార సంఘాలకు లేదా కాంట్రాక్టర్లనైనా అప్పగించి వేలాదిమంది గీత కార్మికులను ఆదుకోవాలని ప్రార్థిస్తున్నాము అని తెలిపారు. శ్రీ కె. హనుమాండ్లుగౌడ్ ఈ ప్రకటన విడుదల చేశారు.

మెక్సికో రచయిత పాజ్‌కు నోబెల్ బహుమతి

స్టాక్‌హోమ్, అక్టోబర్ 12 : మెక్సికోకు చెందిన ఒక్టావియా పాజ్ గురువారం సాహిత్యంలో నోబెల్ బహుమతి గెలుపొందారు.

పాజ్ తన దేశం, తన దేశ ప్రజల జీవితాలకు అద్దంపట్టే వ్యాసాలు, కవితలు రచించారు. ఆయన వయస్సు 76.

ఎంతో వైవిధ్యం గల ఆయన ఉద్వేగభరితమైన రచనలు కరుణామయ భావాలతో, మానవతా భావాలతో తొణికిసలాడతాయి.

ఆయనకు స్వీడిష్ అకాడమీ నలభై లక్షల క్రోనర్లు (7 లక్షల డాలర్లు) బహూకరించింది.

ఆసియాడ్‌లోపరాజయాన్ని పరిశీలించాలి

న్యూఢిల్లీ, అక్టోబరు 12: ఆసియాడ్‌లో భారత క్రీడాకారులు సరియైన సామర్థ్యం ప్రదర్శించలేకపోవటం పట్ల విచారణ జరపాల్సిన అవసరం వుందని ఆసియాడ్ పర్యటనకు భారత స్పోర్ట్స్ ఫీల్డ్ డి మిషన్‌గా వ్యవహరించిన మహమ్మద్ అస్లాంఖాన్ అభిప్రాయపడ్డారు. సెల్క్షన్ ట్రయిల్స్‌లో అద్భుతమైన ప్రతిభ కనపరచినవారు ఆసియాడ్‌లో విఫలమయ్యారనీ దీనికి గల కారణాలు పరిశీలించాలని ఆయన అన్నారు.

క్రీడాకారులు సెల్క్షన్ ట్రయిల్స్‌లో శిక్షణా కాలంలో ప్రదర్శించిన క్రీడా నైపుణ్యం బీజింగ్‌లో ప్రదర్శించి వుంటే మనకు ఆశించినట్లుగా పతకాలు లభించివుండేవని ఆయన అన్నారు.

క్రీడాకారుల ఎంపికలోనూ, శిక్షణా కాలంలోనూ తాను ఎటువంటి జోక్యం చేసుకోలేదని ఆయన అన్నారు. హాకీ, కబడ్డీ, యాచింగ్, పురుషుల 1500 మీటర్ల పరుగుపందెంలోను భారత్ స్వర్ణ పతకాలు సాధిస్తుందని తాను భావించానని అయితే కబడ్డీలో మాత్రమే మనకు స్వర్ణం దక్కిందని ఆయన అన్నారు.

భారత - బృందానికి ముఖ్య అధికారిగా నా బాధ్యత జట్లను, క్రీడాకారులను వర్యవేక్షించడమే. అంతేకాని పతకాలు ఎందుకు సాధించలేకపోయాం అన్న ప్రశ్న తనకు సంబంధించినది కాదని ఆయన అన్నారు.

ఉత్తరప్రదేశ్‌కు క్రీడా శాఖామంత్రి కూడా అయిన అస్లాంఖాన్ మాట్లాడుతూ సైక్లింగ్, రెజ్లింగ్ (గ్రీక్ రోమన్), గోల్ఫ్, మహిళల హాకీ, షెనిన్‌లో మనవారు నిరాశపరచారని అన్నారు. అథ్లెటిక్స్‌లో కూడా రాణించలేక పోయారని పి.టి.ఉష భారత్‌కు మరోసారి పతకాలు సంపాదించిపెట్టిందని ఆమెను ప్రశంసించారు. స్టీపుల్ చేజ్‌లో రజితం సాధించిన దీనారాయ్ మంచి ప్రతిభ ప్రదర్శించాడని ఆయన అన్నారు. ఆర్చరీ, పదికిలోమీటర్ల నడకపోటీలో పతకాలు రాకపోయినప్పటికీ మన వాళ్ళు మంచి ప్రతిభ ప్రదర్శించారని అన్నారు.

మన హాకీ జట్టు దురదృష్టంకొద్దీ ఫైనల్స్‌లో బాగా ఆడినప్పటికీ ఒక గోల్ తేడాతో స్వర్ణం కోల్పోయిందని ఆయన విచారం వ్యక్తంచేశారు. అయితే భారత హాకీ జట్టుకి ముందుముందు మంచి భవిష్యత్తు వుందని, మన జట్టు గట్టి జట్టు అని అన్నారు. బీజింగ్‌లో పరాజయం పొందినంతమాత్రాన హాకీ జట్టులో సభ్యులను మార్చవద్దని ఆయన కోరారు.

భారత జట్ల పరాజయాలకు ఎవరో ఒకరిపై నింద మోపటం సరికాదని ఆయన అన్నారు. అయితే క్రీడా నైపుణ్యం పెంపొందించుకోవటానికి క్రీడాకారులకి అధికారులు తోడ్పడవలసిందిగా ఆయన కోరారు. ఈ విషయంలో విదేశీ క్రీడా సాంకేతిక వ్యూహం పరిశీలించి మన యువ క్రీడాకారులకు అందిస్తే అంతర్జాతీయ స్థాయిలో భారత క్రీడాకారులకు ఎదురువుండదని ఆయన అభిప్రాయపడ్డారు.

అస్లాంఖాన్

13న దళిత సదస్సు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 12: డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సెంటినరీ సెలబ్రేషన్ కమిటీ, షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో నయుక్తంగా నగరంలో రెండు రోజులపాటు దళితసదస్సును నిర్వహిస్తున్నారు.

ఈ సదస్సును కేంద్ర కార్మిక, సంక్షేమశాఖ మంత్రి శ్రీ రాంవిలాస్‌పాస్వాన్ ఈనెల 13న ప్రారంభిస్తారని, సదస్సుకు రాష్ట్రవ్యాప్తంగా సుమారు రెండువేల మంది ప్రతినిధులు హాజరవుతారని షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు శ్రీ ఎ.బాలానందం అంబేద్కర్ శతజయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్ శ్రీ బి.యాదయ్య గురువారంనాడు నగరంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో తెలిపారు. ఈ దళిత సదస్సుకు రాష్ట్ర మంత్రులు శ్రీ జి.వి.శేషు, శ్రీ కె.వీంరావులు హాజరవుతారని వారు తెలిపారు.

ఈ సదస్సులో భూసంస్కరణలు సహకార ఉద్యమం, సాంఘిక సంక్షేమం, రిజర్వేషన్లు, విద్య, ఉద్యోగాలు, గ్రామీణ అభివృద్ధి తదితర అంశాలపై చర్చలు జరుగుతాయని వారు తెలిపారు.

ఎన్నికలరద్దులో చెన్నా జోక్యం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 12: వరంగల్‌లోని అజంజాహ